రామరావు, నాళ్ళచెరువు.

మదనవిజయము

బెజవాడ, 1908

Record no. 581

Rāmarāvu, Näḷḷaceruvu.

Madanavijayamu

Bejavāḍa, 1908

Record no. 581

Bibliographic Record Target

రామరావు, నాళ్ళచెరువు.

మదనవిజయము / ఇది నాళ్ళచెరువు రామరావు పంతులు గారిచే రచియింపఁబడినది.- బెజవాడ : వాణీ ముద్రాక్షరశాల, 1908.

2, (1), 2, vi, 114 p. ;21 cm.

Record no. 581

Rāmarāvu, Nāḷḷaceruvu.

Madanavijayamu / idi Nāḷḷaceruvu Rāmarāvu pantulu gāricē raciyimpam̐baḍinadi.- Bejavāḍa : Vāṇī Mudrākṣaraśāla, 1908.

2, (1), 2, vi, 114 p. ;21 cm.

Record no. 581

8049

Sangita Madanavijayam.

BY

NALLACHERUVU RAMAROW.

Press, Bezwada.

 1908. Price Re. 1.

సారస్వత నికేతనము, వేటపాలెము.

గ్రంథ సంఖ్య 8049 తె॥సా 212 రా.వా.-షు

వింగడ సంఖ్య 894.8121 రామ 090

ఇందుక్రింద కనబడిన యున్న తేదీలోపల నీ గ్రంథమును వాపసు చేయవలెను.

21-11-46

శ్రీ

...రము, వేటపాలెం.

...పుట కొరకైన దరఖాస్తు.

...pudi Brahmaiah.

Basavaiah Garu

వృత్తి Trade

తాలూకా Bapatla జిల్లా Chirala...

తాలూకా Bapatla జిల్లా Chirala...

...రు నిబంధనలు చదువుకున్నాను. యిప్పుడును
...గను గావింపబడు నిబంధనల మార్పులకును బద్ధు
...వాడను.

Brahmaiah

దరఖాస్తుదారుని సంతకము.

శ్రీ

మదన విజయము

ఇది

నాళ్ళచెరువు రామారావు పంతులుగారిచే

రచియింపఁబడి

బెజవాడ

వాణీ ముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడియె.

1908.

 వెల రు 1—0—0

పీఠిక.

ప్రస్తుతకాలమున నాటకములయందు గానమత్యావశ్యకమనియును నందును హాస్యరసయుక్తమైయుండిన సర్వజనాదరణంబుగ నుండుననువిషయము మీకెల్లరకును విశదమే. అట్టినవీన నాటకంబొకదాని వ్రాయనుద్యమించి «మదనవిజయంబను» నీనాటకమును 1903సం॥ రచియించి గుంటూరుపురంబున "శ్రీవిబుధరంజన శృంగారనాటక" సమాజికులవలన నభినయించునట్లొనర్చబడియె. 1904సం॥ రమునకీ సామాజికులీ నాటకమును కాకినాడపురంబున నభినయించగా నాటకాంతమున సంస్కృతాంధ్ర కవితాధురంధరులును శతావధాన నిపుణులును పాండవవిజయాశ్వమేధాద్యనేక గ్రంథకర్తలునునగు బ్రహ్మశ్రీ తిరుపతివెంకటకవులీ నాటకమునుగూర్చియు ప్రదర్శకుల సామర్థ్యమునుగూర్చి యిట్లనివెల్లడించియుండిరని వక్కాణించుటకెంతయు సంతసించుచున్నాడ.

తే. గీ. మదనవిజయంబుతో ♦ సమానమేది
రక్తిజూపింపనాటక ♦ రాజమొందు
నందుజిల్లరివేసంబు ♦ లధికమగుచు
వానియెడనేర్పుగల్గిన ♦ వారలుంట.

నాటకాభిమానులారా? నేవ్రాయబూని వ్రాశిన నాటకంబులకెల్ల నిదియేప్రధమము. భాషాపరిశ్రమయున్న నత్యల్పము. బుధజనులెల్లరును నాయుద్యమమ్ము కొనసాగునట్లు జేయుడీసహాయమ్ము నాదు తప్పులనెల్ల నొప్పులుగమన్నించి ఆదరింతురని ఘట్టిగనమ్మకమ్ము చేగు కనకరత్నార్యుని ప్రోత్సాహమ్ము, నాటకసామాజికులెల్లరి యభిమానమ్ము, గోరిరచించితీనాటకమ్ము, దాసు కేశవరాయుని చాతుర్యమ్ము, పదిదినంబులలోముద్రించి యిచ్చినవిశ్వాసమ్ము, ముద్రితంబులలోని లోపమ్ములేవియున్న మీకేగ్రాహ్యమ్ము, నలుసులేరుటే దుర్జనులనైజమ్ము, సుజనులకెల్లరకునుమోదమ్ము, నించునిదినిజమ్ము. ఈనాటకమునచ్చొత్తించు

టలో నాకుచేతోడుగా సహాయముచేయుచువచ్చిన నాసోదరి జూలూరితులశమ్మయెడ నే నెంతయు కృతజ్ఞత జూపనావశ్యకము. ఎంతశ్రద్ధగ స్వయముగా ప్రూఫులుదిద్దినను నచ్చటచ్చట ముద్రితంబునతదప్పులుండక మానవయ్యె వాటినెల్లక్షమింతురుగాక.

గుంటూరు.
28-6-08

బుధ విధేయుడు,
నాళ్లచెరువు రామారావు.

ఈనాటకమునందువచ్చుపాత్రలు.

1 మహేంద్రుడు—రాజు.
2 వసంతుడు—మంత్రి.
3 మదనవిజయుడు—కథానాయకుడు. మహేంద్రసుతుడు.
4 సుమతి—వసంతసుతుడు మదనవిజయుని ప్రాణమిత్రుడు.
5 బాలురు—మదనవిజయు చెలికాండ్రు.
6 విద్వజ్జనరంజకుడు—రాజపురోహితుడు.
7 నందికేశ్వరశాస్త్రి—రాజపురోహితునిఅల్లుడు కథానాయకిభర్త.
8 అవధానులు—పురోహితునివిద్యార్థి.
9 జోస్యులు— డిటో
10 నంబితిరువెంగళాచారి—ఫిర్యాదిమూడవసాక్షి.
11 జమాలమ్మద్—పోలీసుజవాను ఫిర్యాది 2 వసాక్షి.
12 వెంకటేశ్వరశాస్త్రి—ఫిర్యాది 4వ సాక్షి.
13 విశ్వనాథఅయ్యర్ బియె-బియ్యల్—జడ్జి.
14 చక్రపాణిరావు—బెంచిక్లర్కు.
15 జయంతరావు—ఫిర్యాదితరఫుప్లీడరు.
16 విజయరావు—ముద్దాయితరఫుప్లీడరు.
17 పరీద్ఖా—కోర్టుడఫేదారు.
18 2న్యాయసహాయులు—అస్సెసర్లు.
19 2పోలీసుఆర్డర్లి—
20 భద్రుడు—చాకలి.

స్త్రీలు

21 హేమవతి—మదనవిజయునితల్లి.
22 కనకవల్లి—కథానాయకి బ్రాహ్మణస్త్రీ రాజపురోహితునికూతురు.
23 లచ్చుమక్క—చాకలిభద్రునిభార్య

యింకను సేవకులు మొదలైనపాత్రలు సందర్భానుసారముగవచ్చును

కథాసంగ్రహము

ఈనాటకమునందలి కథానాయకుడు మదనవిజయుడు మహేంద్రునిసుతుడు సుమతి వసంతుడనుమంత్రికుమారుడు నీతని ప్రియస్నేహితుడు విద్వాఙ్రంజకశాస్త్రి రాజపురోహితుడు నందికేశ్వరశాస్త్రి పురోహితుని యిల్లింటికపు అల్లుడు విద్యాశూన్యుడు వికారాకారుడు కథానాయకి కనకవల్లి పురోహితుని కూతురు సురూపి నీమెకు భర్తయందసూయయు రాకుమారునిపై మోహంబును నగ్గలమగుట తన మనోభీష్టంబు రాకొమరుని కెఱింగించి నాతనిచేనిరాకరించబడిన సమయమున నేమియు దోచక పరితపించుచుండ నచ్చటికి నీటకరుదెంచిన నంబితో తాను రాకొమరునిచే పరిభవింపబడినట్లు వచించుచుండుతరి నచ్చటికిపోలీసు జవానరుదెంచి యుదంతంబంతయుదెలిసికొని బలపరుచుట. కనకవల్లి తనతండ్రికెరిగించి రాకుమరుని తనమానభంగమునకై శిక్షింపవేడుట. రాజపురోహితులు రాజునకెఱింగించుట. రాజుపురోహితునోదార్చి పుచ్చుట. మంత్రివసంతుడు రాజునూరడించుచుండుతరి పోలీసువారు రాకుమరునిర్బంధమునునుంచ రాజనుజ్ఞవేడవచ్చుట. హేమావతి మదనవిజయునితల్లి తనసుతురక్షింప రాజునువేడి నిరాకరింపబడి విలపించుట పోలీసులురాకొమరుని చెరసాలకు గొనిచనుట. బాలుర్చేనుమతి యీవార్తనువిని మదనవిజయుకడకు విలపించుచునేగి నాతనిగనినూరడించుట రాజకుమారుండున్యాయసభను విచారింపబడుట తుదకుసిక్షితుండగుట. శిక్షితుండైనసుతునిగని హేమావతి విలపించుట. సుమతియునాతనినూరడించుట నిర్దోషినిసిక్షింపచేసికనకవల్లి విలపించుట. విద్వాఙ్రంజకులు తనపుత్రిచారిత్రమునువిని పరితపించుచుతుదకుతనమాతునోదార్చుట. నాతనివెన్నంటియుండి చెరనుండివిముక్తుం జేసి వారుభయులును నరణ్యంబులంబడి మారువేషంబుల కాలంబుపుచ్చుచు భీమనగరంబుజేరి సుమతిచాకలివేషంబున భద్రునియింట లచ్చక్కయను చాకితంగూడి స్త్రీవేషంబున రాజాంతఃపురంబుజొచ్చుట యింతరాకొ

మరుడు హైకోర్టునందు నిర్దోషియయ్యె వార్తను చారులవలనవిని తమపురికరుదెంచి జననీజనకుల మన్ననలంగాంచి పట్టాభిషిక్తులగుట.

వరూధినీ బారిబడక ప్రవరాఖ్యుడును. చిత్రాంగిబారిబడక సారంగధరునట్లు మదనవిజయుడును గురుపుత్రియగు కనకవల్లిబారికి బడక కడునిడుమలఁబొందియు దీరగుణుండని ప్రసిద్ధిగాంచిన సచ్చారిత్రుండు నీతనిచారిత్రమ్మునీతిదాయకము.

శ్రీరస్తు.

మదనవిజయము

నాంది.

సూత్ర—

కీర్తన - శంకరాభరణము - తిశ్రగతి - ఏకతాళము.

సససాసమామ్మ-మామ్మగపాప-గపాప-మపదనిసరి - రిసనిధాప
పరమేశశ్రీశ - పాపవినాశ - లక్ష్మీశ-అఅఅఅఅ-సుప్రకాశ
పమగామ - పగరీస - ధధపామ- మగామ - పామగమగరీస
జగధీశ - భవనాశ-దయనేలు-మమ్మీశ - దానవకులనాశ
దధపాప - మగామ-పామగరీసస -మపమపా-మామగామపాపా
త్రైలోక్య-పాలాన-దారితదుర్జన-దీనవనా - ప్రాపునీవెకావా
సాసనీసదనిపా - పపపపాప -మపదనిసరి -రిసనిధాప - పమగరీస
బ్రోవవేగరఅవా-పరమపావ-నఅఅఅఅ-భవవిదూర-భక్త
[మందార.

సూత్ర—

శా॥ శ్రీరమ్యంబగు గోపకాంతలమదిం ♦ జెల్వారుచున్నట్టి స
త్సారాచారునుదారుసాధుజనహృ ♦ త్సంచారుధీరోత్తముఁ
కారుణ్యాకరుమేరుధీరుఘనసం ♦ కాశుఁ మహోద్భాసునిం
పారఁ గొల్చెదనాయభీప్సితములీ ♦ యఁ భక్తిసంశాంతముఁ

ఉ. ముద్దులుగుల్కు రుక్మిణితో ♦ ముచ్చటలాడుచు వేయిరూపులై
ముద్దియలిండ్లలో మెలగు ♦ మోహనరూపునిగాంచివారు నా
యొద్దనెయుండె నాథుడని ♦ యుత్సుకతం జరియించుచుండిరో
యద్దనుజారిమీకొసగు ♦ నక్షయ సౌఖ్యచిరాయురున్నతుల్

(నాద్యంతమున)

సూత్ర—ఆహా! వేదవేదాంగపారగులును సకలశాస్త్రసంపన్నులును నీతికోవిదులునుంగలిగి ఫలపుష్ప యుతంబగు కల్పభూజంబుమాడ్కి నలరారుచుండు నీసభాసదులమనంబుల రంజిల్లజేయ సమకట్టియున్న నాయుద్యమంబు గొనసాగుటెట్లోయని యోచించుచున్నవాడ. అయిన నాసహచారిణియగు నటిని రావించెద. సఖీ! నీయలంకారము పూర్తియయిన నొకసారిటురమ్ము.

కీర్తన - జంఝూటి - ఆదితాళము.

దససారిగ - ధపపమగా - గమపధపమగరిరిస
ఇటురాగదె - బోఓఓఓటీ - నటిఇఇఇఇఇఇఇ
మమగా పసస - సరినిసదనిపా - ససరీ - సీస దని-పద-మధపమగారిస
ఇదెయీసభ్యులు-ముదముతోనీకై-ఎదురు-జూచెఎ-దరు-మదవతి
[వేగమె ॥ఇ॥

నటి— (ప్రవేశించి)

కీర్తన - జంఝూటి - ఆదితాళము.

ధససారిగ - ధపపమగా - గమపధపమగరిగిస
ఇదెవచ్చితి - నఅఅఆర్యా - వఆర్యఅఅఅఅఅ
మమగాపసస-సరినిసదనిపా-ససరీ - సీస - దని-పద -మధపమగారిస
అలరగనీమది-గలకోరిక వే-దెఎలు.పుము-నఅ-త్రోఓ.సలలితగతినే.

సూత్ర-దససారిగ - ధపపమగా - గమపధపమగరిరిస
వినవేయోఓ - సుదతిఇ-ఈ - సతిఇఇఇఇఇఇఇ
మమగాపసస - సరినిసదనిపా - ససరీ-సీస-దని-పద-మధపమగారిస
సకలశాఅస్త్రఅ-సంపన్నులువీరల-సరస-రీతి-రం-జిల-జేయు టెఎటోఓఓ.

నటి—ధససారిగ - ధపపమగా - గమపధపమగరిరిస
యోఓచింపగ - నేఏఏఏలా - మెఏలఅఅఅఅఅఅ
మమగాపసస - సరినిసదనిపా - ససరీ - సీస-దని- పద - మధపమగారిస
నీరక్షీరముల - నెఱిగల్పిననవి- యోఏరు-పర-చుఉ-రఅ - యంచలు
[వీరలు.

సూత్ర-నేటిదినంబున నెద్దియేని నవీననాటక ప్రదర్శనంబున నీసభ్యులమనంబులం రంజిల్లజేయ నెంచి నిన్నిటరావించితిని.

నటి— ఆర్యా! అందునకై యింత యాలోచనయేల? గుణగ్రహణ పారీణులగు నీసభాసదుల రంజిల్లజేయ సమకట్టియున్న మీయుద్యమమున కేకొఱంతయు గలుగనేరదు.

సూత్ర-సఖీ! నేనిప్పు డేనాటకప్రయోగంబున నీసభ్యులనానందింప జేయవలయునోయని నాలోచించుచుంటి.

చ. ఇదివరకెన్నడున్ సుకవు ♦ లెంచి రచింపని క్రొత్తనాటకం
బిదియొకటిందుకీర్తనలు ♦ వృత్తములున్ రస యుక్తియుక్తమా
సదమలనీతిసామితెలు ♦ చక్కనిహాస్యమనూనచిత్రముల్
మొదలగునద్భుతంబులకు ♦ మూలమునౌనిది వింతయేకదా?

నటి—నాథా! మీరిపుడువచించిన నూతననాటకప్రయోగంబునకై యేల నాలశించెదరు? కాలహరణమున కిసుమంతయైన నెడమియ్యక

యద్దాని నిచట ప్రయోగింప వేగిరపడుచుండు నీమహాసభను రంజింపజేయ నెంచిననాటకం బెద్దియో నానతియ్య వేడుచున్న దాన.

సూత్ర- తే.గీ. కాంతమరచితినిదిగొన ♦ తక్కువులుదీసి
మదనవిజయంబటందురు ♦ మహినిచాల
నీతియశమును ధర్మంబు ♦ ప్రీతియలర
వెల్లడించెడిసత్కథ ♦ వినుముదీని.

మదనవిజయంబను నీనవీననాటకంబున వీరి నానందింపజేయ నెంచియున్న వాడ.

నటి—నాథా! యద్దాని రచియించినవా రెవరు?

సూత్ర-మ. ధరగార్గేయసగోత్రుఁడద్ధిజనసం ♦ తానంబుగుంటూర్పురీ
వరవాస్తవ్యుడునాళ్ళచెర్వుకులస ♦ త్పాథోధిరాకాసుధా
కరుడైయొప్పెడుశ్రీనివాసునకు వే ♦ డ్కన్ జానకీబాయికిన్
వరసూనుండగు రామరాయకవిస ♦ త్ప్రాజ్ఞుండుగా దేసతీ.

నాటకరచనలయం దీకవి కిదియే ప్రథమమగుటఁ బెక్కు లోపంబులు కలిగియుండిన నుండవచ్చును.

చ. క్రమమగుసుందరాకృతిని ♦ గల్గినకంటకమాగులాబి పు
ష్పముతనసౌరభాధికవ ♦ శంబునబూజ్యతగాంచుచాడ్పునన్
ప్రమదమొనర్చుతన్ విబుధ ♦ వర్యులకియ్యదిగాంచనల్పదో
షములొకకొన్నిగల్గినను ♦ సారరసాన్వితరక్తిపెంపునన్

సఖీ! ఆమూలాగ్రము కంటకయుతమైయున్నను గులాబిపుష్ప సౌరభమును గాంచినంతనె నెట్లు కంటకములబాటింపరో యట్లే

రసికులగు సుజనులు లోపంబులకై కొనంతగా వెదుకబూనరు. కావున గాలహరణంబున కిదివరకే సభ్యులు వేగిరించుచుంట ని గానచాతుర్యంబు మెఱయ నించుక నీవసంత ఋతువునుగూర్చి పాడుము.

నటి—నాథా! తమ యాజ్ఞానువర్తిన్నినై యట్లేయొనర్చెదను.

కీర్తన - జంఝూటి - రూపకతాళము.

పపప - మగరిస - నిసననిధప - ధధసరిరి - పామగా
అలరె - వసంత - కలలమెంతో - నలలితగతి - చోద్యమై
గమపదనీధపపమగా-గమపాపమగరిసన - రిరిరి - పామగరిస
అఖిలవనాంతికసీమల-లతాంతమొటొటోద-మిళిత-మైఇఇఇ
పపపమగరిస - నిసననిదప - దధసరిరి - పామగా
సరసశుకపిక - నలఅలఅద - సంభరితసంకు - లంబునై
గమపదనీధపపమగా - గమపాపమగరిసన - రిరిరి - పామగరిస
విరహిజనమానసవినూత్న-వెపదనాయుతంంంం-బుడుడు-నైఇఇఇ
పపపమగరిస - నిసననిదప - ధదసస - రిరి - పామగా
ఫుల్లకంజజఅత - సురఅలఅస - మెల్లగ్రో-ఓఓలి -బృంగముల్
గమపదనీధపపమగా - గమపాపమగరిసన - రిరిరి - పామగరిస
మత్తిల్లిసేయుఝుంకార- మెల్లశాలఅలఅఅఅ - వ్యఅల- నీయమైఇఇ.

సూత్ర-మనోహారిణీ! నీమృదుమధుర గానంబున నీసభ్యుల పరమానందసాగరంబునం దేలియాడజేసితివి. అల్లదె ఆవంకజూడుము.

ప్ర స్తా వ న.

సూత్ర—

చ. ధనువులుసాయకంబులును ♦ దాల్చికరంబుల వీరులెవ్వరో

మనదెసవచ్చుచుండిరదె ♦ మానినిగాంచుము బాలప్రాయమం
దనువుగ రామలక్ష్మణులు ♦ నాటలకై తమసంగడీండ్రతో
జనియెడుపోల్కినుండెనని ♦ శంకజనించెడు నాదుబుద్ధికిన్.

సూత్ర-వీరపురుషోచితచిహ్నములుగల్గి చే విల్లునంబులంబూని మనదెస నదెనరుదెంచుచున్న వారలు గాన మనమిచటనిలువగూడదు, పోవుదమురమ్ము,

నటి---చిత్తము. (నటి సూత్రధారులు నిష్క్రమింతురు)

మదనవిజయము

ప్రథమాంకము.

ప్రదేశము:—పురవీధి.

(మదనవిజయుడు- సుమతి- మరికొందరు బాలురు విల్లులు చేబూని ప్రవేశించుచున్నారు)

మద—

జంఝూటి- త్రిశ్రగతి- ఏకతాళము.

పాపపాద - సాస్సనిధప - మామ - పనిధపా
రండురండు - బాలులఅర - దండి - ఆటలకూ
దాదపాప - మామగరిగ - పామగారిసా
లెండులెండు-పోదముబల్ - మెండుగనటకూ.
పాపపాద - సాసనిధప - మామపనిధపా
కోరికలర - నీరముదెచ్చియ-వారిజఅక్షులనూ
దాదపాప - మామగరిగ - పామగారిసా
చేరియాడుద-మింక వెపవెప- సారువరకునూ

ప్రియసచివులార! మనమనుదినమును ప్రాతఃకాలముననే విలువిద్య నభ్యసించుటకై చంద్రపుష్కరణీ తీరంబునకుంబోయి

యచ్చటికి జలమునకే తెంచు స్త్రీజనంబులఁ గన్నులపండువుగఁ గాంచుచు వినోదంబుగ నాడుచుందుముఁగదా? నేడిదేల మీరింతతడవాలసించితిరి. చాలప్రొద్దాయె, మనమింకఁ బోయి యాడుకొనుదమురండు. అదె, పౌరకాంతలును జలకలశంబులం బూని వచ్చుచున్నారు.

జంఝూటి- తిశ్రగతి- ఏకతాళము.

పాపపాద - సాసనిదప - మామపనిధపా
అదిగోవచ్చె-యువిదెయొకతె- యల్లదెగనుమా.
దాపపాప-మామగరిగ-పామగాగిసా
ఇదోఘటంబు-రంధ్రమెపతు-నెనిదొగనుమా.

సుమతి—(మదనునిచేయిబట్టుకొని వారింపజూచుచు)

పాపపాద - సాసనిధప - మామనిధపా
వలదువలదు-శరములేయ-వనితఘటముపై
దాదపాప - మామగరిగ - పామగారిసా
తలపగవల - దయ్యయిట్లు - తలిరుబోణిపై

ప్రియసఖా! ఇంతటిసాహసమేలజేసెదవు? అయ్యింతి ఘటంబేల రంధ్రంబొనర్పజూచెదు. ప్రమాదవశంబున గురిదప్పి నయ్యింతికిఁదాకినఁ బ్రమాదంబువాటిల్లు. నింకనట్టి సాహసంబొనర్పకుము.

మద—సుమతీ! నే వినోదార్థము యీమదవతి జలకలశంబు రంధ్రంబొనర్పబూన నన్నేలవారించెదవు? నీచేనైన. ఏది చూతమేనొనర్చిన రంధ్రమును మంటియుంటచే మూయప్రయత్నింపుము?

సుమ—అటులయినఁజూతుము.

కీర్తన- జంఝూటి- తిశ్రగతి- ఏకతాళము.

పాపపాద - సాసనిధప - మామపనిధపా
ఇదిగొగనుము - నాతిఘటము - యిదెశరంబునా
దాదపాప - మామగరిగ - పామగారిసా
ముదముమీర - మూసెదనిటు - ముచ్చటలరగా.

మద—(సుమతివీపుజరచుచు)

శభాష్! సుమతీ! నినుమెచ్చవచ్చును. ఇట్లుగదాయుండవలయు.

సుమ—రాజేంద్రా! నేడిదేలనన్ను క్రొత్తవానివలె శ్లాఘింపబూనెదు? ఇంకచాలును.

బాలురు—బలే! శభాష్! సుమతీ! నీవిలువిద్యానైపుణ్యత జగద్విదితమైయుంట నిన్ను వేరుగగొనియాడుట మాత్రమగునే?

సుమ—ఆహా! రాజేంద్రా! నేడిదేలనో నాకు మిక్కుటమగు యాకలి బాధించుచున్నయది. ఇంతటమనయాటచాలించి గృహంబులకేగుదము. రమ్ము. నేటి కీయాటచాలును. నేనిటతుణ్ణమైన నిలువజాల.

మద—అయ్యో! సుమతీ! మనమిచ్చటికేతెంచి మనసార నాడుదమని కడుకుతూహలంబున నున్న నాకుత్సాహభంగమొనర్ప బ్రయత్నించెదవుగాక యింతలోనె నీకింత యాకలి యన్న నెట్లునమ్మవచ్చును? నీవేమన్నను నేనింతట యాటచాలించ మనసురాకున్నయది- అంతటిమిక్కుటమగు యాకలి నిన్ను బాధించుచుండిన నీవు గృహంబునకేగి యాకలి దీర్చుకొనిరమ్ము- అంతదనుక నేనిచటనే యాడుచుండెదను.

సుమ—రాజేంద్రా! అటులగాదు మనమిరువురమునుబోయివత్తమురమ్ము.

మద—సుమతీ! నీవెపుడును నిట్టివిపరీతములే బల్కుచుందువు నాకంతగ

యాకలియును లేదు.

సుమ—రాజేంద్రా! నాప్రార్థన వినవేడుచున్నాడ. నీవిచట నొంటరిగ నుంట జనదు.

మద—సుమతీ! ఏలయీలీల విపరీతములాడెదు? నీవేగిసత్వరంబునరమ్ము పొమ్ము.

సుమ—రాజేంద్రా! నేవచ్చువరకును నీవిలు నెత్తకుండునట్లు నాకుబాస జేసినంగాని నిన్నొంటరిగ నిటవిడచిపో మనసు రాకున్నయది. నామాటవినవలయును.

మద—సుమతీ! నీవుకోరినట్లు మరలనీవువచ్చువరకును నేవిలు నెత్తకుండునట్లిదే బాసజేసెద. నీవతిత్వరితంబునరమ్ము. (చేతిలో చెయివేయుచున్నాడు)

సుమ—(నిష్క్రమించును)

(ప్రవేశము—కనకవల్లి జలకలశంబుం జంకనిడుకొని నలువంకలం గలయంజూచుచు)

కన—(స్వగతము) హృదయమా! నీకీయాతురమేల? ఇంచుకశాంతింపుము. అల్లదె సరోవరతీరంబున తనప్రియసచివు నెడబాసి రాకొమరుండొంటరిగ విహరించుచుండెనని నేనంపిన నటునివలన విని యాతనింగనుంగొనం బుట్టినాసతో నీరుంగొని తెచ్చు నెపంబున నేనిలువెడలివచ్చితిని. ఇచ్చటనెంత వెదకినను యారాకొమరునిజాడ మచ్చునకైనంగానంబడదయ్యె. ఔరా! నాదురదృష్టమున కెంతని చింతిల్లుదు. బాల్యముననుండియు నామనోహరాకారు రూపలావణ్యాతిశయంబుల కలరి యలరి యట్టివానిమన్నాథునిగా బడయనేరని యీనా దౌర్భాగ్యమును నెంతని దూరుదు. అక్కటా! ఇట్టివిచారమునకు మూలము నాకతిబాల్యమున వలపనెట్టిదో యెఱుంగనితరి నాజనకుండు నాకొన

ర్చిన వివాహమున నేగద యిట్టియడరు వాటిల్లె. లోకంబున నెందరువనితామణులు అనుకూలదాంపత్యంబున సుందరాకారులగు వారి వారి భర్తలంగూడి సుఖించుచుండుటలేదు. అట్టినోములనేనోచనైతి. ఆహా! హతవిధీ! కాకిముక్కునకు దొండపండ మర్చితివిగాని కుందనంబున రత్నమునుం గూర్చు నేర్పెఱుంగ వైతివి. హాదైవమా! నాకెట్టిభర్తనుగూర్చితివి.

ఉ॥ విద్దెయునున్న శాంత మొక ♦ పీసము లేదిక సౌకుమార్యమో
కద్దనరాదు చాతురిని ♦ గన్గొనలేదు సువస్త్రగ్రాహ్యమో
తద్దయుఁబూజ్యమాతనికి ♦ ధర్మముఁజూడ హుళక్కి యిట్టియా
ముద్దునుగట్టినామెడకు ♦ మూర్ఖుడుతండ్రిని దూరగావలెన్

ఇట్టివికారరూపునికి పేరునకుమాత్రము సతినైతినిగాని నా హృదయమెప్పుడును యారాకొమరునిసౌకుమార్యాతిశయంబుల వర్ణించుచుండును. ఆమారసుందరాకారుని పొందునాకు లభించుటెట్లు? ఇంకనాప్రాణంబులునిలుచుటెట్లు? నామనోభీష్టంబు సమకూరుటెట్లు? ఈవిరాళిసైచుటెట్లు? ఆతడిందునకియ్యకొనుటెట్లు? ఏలనియ్యకొనకుండును? ఎటులైన నీతాపమును భరింపజాల. నాయభిమతంబెరిగించిన గదా యటుపైని నాతనియభిమతంబుగనుంగొనుట. ఇట్టిరీతి యువ్విళ్ళూరుచుండిన నేమిప్రయోజనము యాతండైన నేలయంగీకరింపకుండును. "పురుషుడాజ్యఘటంబు పొలతిదావవహ్ని" యనునార్యోక్తిననుసరించి సుందరవతులగు మందయానలంగనిన మాత్రమున డెందంబుల జలింపకుండు వారును నుందురా? (తలయెత్తిచూచి) ఆహా ఆడబోయినతీర్థ మెదురైనట్టులాయుద్యానవనంబున మందారతరుమూలంబున నేకతంబున విశ్రమించియున్న యాతండే నామనోహరుం

డు. ఆహా నేడెట్టిసుదినము! ఆతనిసమీపించెద (సమీపించి) మదనా! సొగసులసదనా! మందహాసవదనా! నేడిదేల నిట్లొంటిమైనున్న వాడవు? నిముసంబైన నిన్నెడబాసి యుండనోపని నీ సచివుండగు సుమతి నిన్ని త్తరి విడనాడి యెచటకేగె?

మద—అమ్మా! నామంత్రి సుమతి మిక్కుటంబగు నాకలికోర్వజాలక నిలుజేర నతనినతిత్వరితంబుగ రా బనిచితిని.

కన—క్షుణమైన నాకలికోర్వజాలనివారిని జూడనొల్లని యట్టిపుణ్యాత్ముడవు నాకుంగల యాకలిని దీర్చుసమర్థత గలిగియుంట నాప్రార్థన నంగీకరించి నన్నాదరించ వేడుచున్న దాన.

మద—సోదరీ! నీముఖంబున వెలువడిన మాటమాత్రంబున నేకార్యంబైన నవశ్యము నెరవేర్ప నీసేవకుండుండ నీవిటు ప్రార్థింపజెల్లునా? అదియెద్దియో సెలవొసంగిన యెట్టియసాధ్యంబైన దానిం జేకూర్ప ప్రయత్నించువాడ. ఇందుకై యీదీనునింతగా వేడవలయునా? మీయాజ్ఞకు వ్యతిరేకముగలదా?

కన—(తనలో) ఆహా! యీరాకొమరుండును నావలెనే పరితపించుచున్నట్లున్నయది. కాకున్న నాహృదయోద్దేశం బెట్లు గనుంగొననగు? నీతనిసంభాషణంబులవలన నీతని యీప్సితంబు తెల్లంబగుచున్నయది. ఇంక వెరపేల? తగుసమయముదొరకె

(ప్రకాశముగా) రాకొమారా?

సీ॥ కంతుజయంతుల ♦ కాంతిమించినయట్టి
కాంతుడ నిన్గన ♦ గంటినేడు
యొంటిమైయీగుంట ♦ యొడ్డునసుమతిని
జంటబాసిననిన్ను ♦ గంటినేడు
బాలప్రాయంబున ♦ బాఠశాలనువిద్య

నభ్యసించెడువేళ ♦ నందుగంటి
నాడాదినీరూప ♦ మేడజూతమటన్న
జాడయించుకయైన ♦ జూడబడదు

తేగీ॥ పూర్వభవమున జేసిన ♦ పుణ్యమునను
గాంచగల్గితినాదగు ♦ కామితంబు
నుంతవినుచల్లకై వచ్చి ♦ ముంతదాచు
చందమేలనుగోరితి ♦ సుందరాంగ.

(తనలో) ఆహా! కాకతాళీయన్యాయంబుగ మేమిరువురమిచట సమావేశమగుటయే నా మనోరథంబు నెరవేరుటకు శుభంబు సూచించుచున్నయది.

కీర్తన- భైరవి- త్రిశ్రగతి- ఏకతాళము.

ప. రిరిపాప - మగమ - మా గరిసనిధా - నీరిపమగరీ
ఇకనేమి - సెపతు - మా రుడుబలరీ - కేనుతలళరా

అ ప. గగమామ- పాప - నీనిదధప-మామప- మపమగరీ
రతిరాజ - తేజ - భూపవంద్య-రారబ్రో-వఅరఅఅ
రిరిపాప - మగమ- మా గరిసనిదా - నీరిపమగరీ
వలలపు - నిలుప - జాలనిఇఇకా - వారిజాక్షుబ్రోవరా
గగమామ -పావ - నీనిదధప -మామప -మపమగరి
పలుమారు -వేడ -జాలమెవల -బాలత అ-ళజాలరా
మారసమ -రూపనిన్నె -కోరియున్న దానరా
వేరుసేయ -మేరగాదు -వేగనాదరింపరా.

మదనా! చిఱుతప్రాయమునుండియు నీపై మోహాతిరేకంబున నిన్నే మదినెంచి నా మనోనాయకునిగా భావించి యనిశంబును నీ ము

ఖారవింద సందర్శనంబునకై పరితపించుచుండు. నాయదృష్టవశంబున నిన్ననుగొనగంటి. నేమనగంటి.

సీ. భూపతివరపుత్ర ♦ పూతచరిత్రనిన్
బొందకుండిననెట్టి ♦ భోగమేల
చిఱుతప్రాయమునుండి ♦ జేర్చినిన్ మదిలోన
ననువగు వేళల ♦ నరయుచుంటి
భాగ్యసౌభాగ్య ♦ వశమున నేడిట
నోంటిఁజరింపగాఁ ♦ గంటినేర
అదిగాకనీమది ♦ నరయంగనెట్టిదో —
సదమలచరితయౌ ♦ జాడమెఱుఁగ

తే. గీ. రార కరుణింపరావేర ♦ రాజతిలక ?
మార ! సుకుమార ! ♦ మరుబారికోరువంగ
లేర గంభీర తగునేర ♦ నారినేల
వేర ! యిదిమేర సరసకు ♦ జేరరార!

మద—(తనలో) ఆహా తప్పివచ్చెగద. శివశివా యెట్టి కర్ణకఠోరములు వినవలసివచ్చెను. సోదరభావమూని ఆదరమున సంభాషింప నెంచిననెపంబున కెంతటి దుర్భాషలాడఁజొచ్చెను. అయిన నీమెను మరలింపఁ బ్రయత్నించెదంగాక. (ప్రకాశముగా)

ఆ. వె. చెల్లి వౌదువంచు ♦ నుల్లముననునమ్మి
జేరిపలికినట్టి ♦ నేరమునకు
నెట్టి బెట్టిదంపు ♦ చెట్టఁదలంచితి
చాలుచాలునమ్మ ♦ బాలపొమ్మ.

సోదరీ! ఎట్టి విపరీతంబులు బల్కుచుంటివి. నన్నెట్టి పాపకూపమున బడద్రోయ నెంచితివి. వావివరుసల గణింపక కులశీలంబులనైన నెంచక నిట్టి పెడత్రోవలద్రొక్కఁ జనునె. చింతా లతల కాలవాలంబగు నీకామంబు నేలగణించెదు ? నను వేరుగా జూడకుము. పరకాంతల మాతృసమానముగ నెంచు నాయెడ నీకిట్టి భేదబుద్ధి వొడముట నా పురాకృత దుష్కృతంబుననేగదా !

ఉ. తల్లిరో ! సీతనూభవుని ♦ దర్పక కేళి బెనంగుమంచనం
జెల్లునె? యీవిధంబునవ ♦ చింపగ నోరెటులాడెనమ్మ యో
పల్లవపాణి ఘోరయము ♦ బాధలఁబాల్పడి గుందనేల భా
సిల్లసరోరుహాక్షుని జ ♦ తుర్భుజు గొల్వు మడంగు పాపముల్.

మద—నిన్న మొన్నటిదాన వెన్నిమాటలు నేర్చితివి. ఇది యేటిభ్రాంతి. మనసంభాషణంబు లొరులు విన్నచో ప్రమాదంబు వాటిల్లును, గాన నన్ను క్షమింపుము. పరస్త్రీసంగమంబు మిక్కిలి పాపమని యెఱింగియు నట్టిదుష్కార్యమునకు నన్నీకొనమందువే ?

కీర్తన- తోడిరాగం- రూపకతాళము.

ప. సససా - రిరిగగమా - గా - రిగరిసా-
లలనా - మణితగునా - యీ - విధఅమూ.
దదమామ - నీన్నిసాస - నినిని - గా - గరిసా - సనిదాపా
ఏలబాల - గోలసేయ - కుఉళ - బూ - ద్ధిఇఇ - తోడనిట్లు
పపపపాప - దనిస నీధప - గగగా - మదా - మా, గరిసా
పాలునెవిసో- దరునిగోఒర -ఫలమూ- కలదే - పాప మగును
అ ప. దదమామ - నీన్నిసాస - నినిని గా - గరిసా పనిదాపా
భానురాంగి -ఏలయీాట్లు - గలసి జే - యఅల నెంచితీవు
పపపపాప - దనిస నీధప - గగగా - మదా - మా, గరిసా

కళానుజేయ- నట్టిపనికి - దొసము- గునూ - బూన కింకా
దదమామ - నీన్ని సాస - నినిని - గా - గరిసా - సనిదాపా
చాలుచాలు- కాంతవినుము- చలాలు- నీం - కలల - నీదుసంంం
పపపపాప - దనిసనీధప - గగగా - మదా - మా, గరిసా
ప్రార్థనంబు-విపులపలప- వర్ధనం - బల - టం చెరుంగు

కం. లలనా నీపెడమాటలు
కలచెను నాహృదయమంతొ ♦ కఠినములగుచున్
దలపగ సూదులకై వడి
జలజలమనె దేహమెల్ల ♦ జలజసుగంధీ.

కన— రాకొమారా! నాకు మనోహరుండవగుట నిన్ను వేరుగా జూతునని నెన్నటికిని దలంపకుము. లేని వావివరుసల నేల దెచ్చిపెట్టెదవు? నీకరుణాకటాక్షవీక్షణల బ్రసరింపజేసినంగాని మనజాల. వావివరుసలు శరీరమాత్రమునకేగాని ఆత్మకులేవని నీ వెరుంగవా? మనంబును హరించినవాడే మనోహరుండగుగాని పేరునకు పెనిమిటియైన యాతండు మనోనాథు డేలయగును? కాన నావిన్నపం బాలించి భవదీయ పూర్ణిమావదన సందర్శనం బొసంగి యీ మదనానలం బుడుపుము.

ఉ. చిత్తజరూపనావలపు ♦ జెప్పగ నగ్గలమై జనించుటన్
దత్తరమెక్కుడయ్యె నిక ♦ దాళగజాలను నాదుడెందమున్
జిత్తజుసాయకానలము ♦ చేతదహింపగ జొచ్చెగాన న
న్నిత్తరి యేలుకొ మ్మధర ♦ మిమ్ముదయామయ రమ్ముబ్రోవగన్॥

కీర్తన- జంఝూటి- రూపకతాళము-

పామగరీసస - నీసాసనిధప - దధసారిరి-పపమగా
సారసలక్షల - నారినెపపచ - మెసరగలాదు-రాగయో

మగమపాద - పదపదనీ - దపపమగా -''గరిసనిదప - దసా- రిరి
[పమగా
చలరుసూంద- రలలలల- గలనిఇన్నూ-కోఓరియుఉన్న- దలాలల
పిన్ననాటనుండి - నిన్నెన్నియెన్ని - నామదిన్ [సలరా
నిన్నుగాంచు - వేళగాచి - యున్నదాన బ్రోవరా
ఈవిధమున - వావులెంచె దెలమారుడొక్కెడన్
పూవుటమ్ములేయుచుండ - భూపసైపతరమెయో.

మద— కాంతామణి! నీకీ దుశ్చరితంబు జెల్లునే? నేనెన్ని తెన్నుల విన్నవించినను వినజాలవైతివి. లోకంబున పరస్త్రీసంగమంబున కంటె ఘోరకలుష మొండుగలదా? అందును గురుపుత్రుని బొందగోరు మహాపాతకు నెందయిన గనివినియుంటిమా? నన్నేల యీపాపకూపమున బడద్రోయ జూచెదు? గురుపుత్రివై యుండినందున కింతవర కోర్చియుంటినిగాని మరియొకరిట్లాడి బ్రదికిపోగలరే? ఏల యీలీల బిచ్చిభ్రాంతి జెందెదవు? నీవిద్యానైపుణ్యత కెంతయు సంతసించితి. ఇట్టికోరిక నీయట్టి బ్రాహ్మణస్త్రీల కుచితమగునే?

సీ. తరుణిరో నీవింత ♦ తలపవైతివిమది
వెలయాలివలెనిట్లు ♦ వెకిలవగుచు
పరులు జూచెదరంచు ♦ భయమించుకయులేక
యొరుల యింగితమింత ♦ యెరుగలేక
కులసతివై యుండి ♦ చెలరేగియీరీతి
కులమువాసియునైన ♦ దలపకీవు
కులశీలములుగల్గి ♦ యిలను బ్రఖ్యాతుడౌ
జనకునియశమింత ♦ గనకనీవు

తే. గీ. పోలునేయట్టిపోకల ♦ బోకుమమ్మ
భ్రాతృభావంబు నాయెడ ♦ బాయకమ్మ
పగులరీతిని నన్గన ♦ బాడియమ్మ
కఠినమూనుట తగదమ్మ ♦ కదలిపొమ్మ.

సోదరీ! సద్వంశసంజాతవును విద్యావినయసంపన్నురాలవునైన నీవు లోకంబున నవివేకులయిన మాబోంట్లకు హితబోధ సేయజాలిన యోగ్యతగలిగి నీవే యిట్టి దురూహాలు వెల్లడించుచుండ నే నేమన జాలువాడ.

కీర్తన- బేహాగ్- ఏకతాళము.

ప. మపపామగారిసా - గమపాద - నీనీ - దపపమగా
ఇకవినగజాలా - ఇటుజేయ -జన్నె- భలఅలఆ
అ. ప. మపపమగామపాసాన-దనినీదసానిధపా-మగమపాదనీధపమగా
ధరణినెందైననూడు-గురుపుత్రిసోదరీ-గలసీఈనకూడుళఅలూ
గమపామగారిసా ॥
గలరానివింటిమే ॥ ఇక॥
మపపమగామపాసాస - దనినీదసానిధపా - మగమపాదనీధపమగా
అక్కరొవినూమునేపప - ప్రొమొక్కెదనీకుడునే- పెక్కెలదీఇఈక్కఉ
దమపామగారిసా ॥ [ఉకూ
నిక్కమూరఆకుమూ॥ఇక॥

(అని నమస్కరించును)

కన— (చేతులు విదల్చి) మదనా! సిరిగామోకాలొడ్డిన చందంబున నాకైవచ్చి నినుగోరుచుండ గురుపుత్రీగమనంబు దోషంబని ధర్మోపన్యాసంబు లుగ్గడించెద వేల? ఆహా! యేమి నీయవివేకత ? గురుపత్నీగమనం బొనరించిన తారామనోహరుం డీరీతుల

నెఱుగఁడుగాబోలు ? ఇట్టిపను లొనర్పనివారెవరు ?

సీ. గురుసతీగమనంబు ♦ గోరినకమలారి
కేకొరంతలుగల్గె ♦ రాకుమార
కులకాంతగోరిన ♦ యలశచీపతికేమి
వెలివేసిరే సురల్ ♦ గులములోన
బృందనాథునిరూపు ♦ బొందిభోగించిన
గోపబాలునకేమి ♦ కొరతవచ్చె
తినకూతుగలసిన ♦ తామరసోద్భవు
పెద్దసేయరె తొల్లి ♦ విబుధవరులు

తే. గీ. వారికంటెను ఘనుడవే ♦ కోరినేనె
జేరి నిన్గూడ వేడిన ♦ క్రూరమతిని
దూరదూరంబునకు జన ♦ మేరగాదు
రార తాళర తమిదీర్ప ♦ వేరమార.

మదనా! యొరులకు నీతుల నుపదేశించునపుడు తామే మహాఘనులమని ధర్మంబు లుపదేశించు పెద్దలని మనమూహించు వారెల్లరును నిట్టిపనులు దూష్యములన్న నేల యాచరించుచుందురు ?

తే. గీ. అందరును పెద్దలేవారి ♦ యవసరములు
దీరినంత నెనీవును ♦ వారివలెనె
భోగములనొందినాతోడ ♦ నాగమోక్త
సరణివర్తింతువికరార ♦ సురుచిరాంగ.

చెప్పునంతగా నడుచువారలుండరని నీకును తెలిసిన విషయమే.

మద— సీ. మునిశాపమునవజ్రి ♦ తనువెల్లజెడెనన
పరసతిగోరిన ♦ ఫలముగాదె ?
జలజారిలోనల్పు ♦ గలుగుటగనుగొన్న

గురుసతిబొందిన ♦ గురుతుగాదె ?
సీతామహాసాధ్వి ♦ జేకొన్న కతమున
దశకంఠువంశమీ ♦ ధరణిగలదె ?
తనకూతుగమకింప ♦ గనుగొని సురలజు
దేహంబువిడుమని ♦ దెల్ప లేదె

తే. గీ. వారితోసాటినాకేల ♦ నీరజాక్షి
ఘనులువారలు మనుజులొ ♦ మనకుతగునె ?
సుదతిమనగురుడొకడయ్యె ♦ సోదరి విను
గానసిగ్గరివచియింప ♦ బూనకమ్మ.

సోదరీ! ఈపాపపునుడులు నాచెవుల వినజాల. నాపై కరుణించి తొలగి చనుము.

కన— క. సోదరియని పిలువకునను
వాదంబులుమానినాని ♦ వానమ్మునకుఁ
బోదము వెయ్యేటికినిక
మోదమ్మునమదను కేళి ♦ మొనయగసదయా.

(నవ్వుచు సమీపించి) ప్రియా! పిలువపిలువ బిగువు లెక్కుడగునట్లు నేబ్రతిమాలినకొలంది నీకు సదాచార నైపుణ్యత మిక్కుటమగుచున్నదే?

సీ. నిద్దంపుటద్దంపు ♦ ముద్దులచెక్కిళ్ళు
ముద్దిడనైననే ♦ మొనయరాదె ?
సింగారమైననీ ♦ బంగారుదేహంబు
ఆశదీరంగనే ♦ నంటదగదె.?
పొందగుచందురు ♦ సందముందెగడునీ
సుందరవదనంబు ♦ జూడరాదె?

అసమానసుధజిల్కు ♦ నట్టిపల్కులనాతో
మాటాడరత్నాల ♦ మూటజెడునె?

తే. గీ. అహహా! యీవింతనీతల ♦ నవతరించె
గోరియొకచెలిపైబడ ♦ దూరమునకు
జనెడువారలుగలరెయీ ♦ జగతి ? వృద్ధ
నైష్టికునిచేతివిడెమని ♦ నమ్మవచ్చు.

మనోహరాకారా! మోహావేశ భరంబున మైమరచి మరుబారికి లోనైయున్న నన్నీరీతి చిన్నబుచ్చ బాడియగునే? లోకంబున పురుషులైనన్నండును పరస్త్రీలబొందుటలేదో? స్త్రీలు పురుషుల వలచుట లేదో ? వారి యింగితంబెరింగి కోర్కెలెల్ల తీర్చుట లేదో ? ఈ వింతలు నాతలనేబుట్టెనా ? ఏల యీలీల పంతగించెదవు ?

ఆనందభైరవి - ఏకతాళము

ప. గమపాప - పమగా - గమపా - మగగరిసా
పంతమేప - లఅరా - యింతీ - నేపఏలరా

అ. ప. గగగాగసగమా - గమపాపపాప - నిపపామగగమా
పంతవేడిననూ - సుంతమైనవంత- దీర్చవైతివయ్యో

మద—గమపాపపమగా - గమపా - పమగరిసా
తరుణియిట్టిమోహా- భరము - ఏలెనిఇకూ
ససససగాగ - గగమా - నిపపామ - గగమా
పరులువిన్న - నగరే - పరువుగా - దునుమూ

కనక—పామగా - మాగరీ - గారిసా - రీగరిసా
మాఅరా - కాఅరా - నన్నేపలా - వేరలఅ

మద—పామగా - మాగరీ - గారిసా - రీగరిసా

చాలులూ- యీపెఆ - పంబీ - ద్రోహం

కనక—గమపాపప - పమగా - గమగమపామామ - గమపమగరిసా

భువిపాలక - యిఇఈ - ముడ్ఖంబెలాఆ - యీపాటికినం

రిమగరిసాసా

న్నెలగరఆడా

మద—గగగా - సగమా - మపనీ - సనిప - నిపమ - గగమా

యువిదా - యీవిధి - జనునే - తలప - వలదె - తరుణీ

నిపమగరిస

కలచెనుమది

తరుణీ! నేనెంతబోధించినను వినకున్నావు. ఈ దుశ్చరితము నీయట్టి కులకాంతల కుచితమగునే? నీ తెరవున బొమ్ము.

కన-ఉ॥ ఏలరయింతపంతమిక ♦ నేలర కౌగిలి యీరహాయిగా
బాలర తాళలేరయిక ♦ భావభవార్పితబాణపంక్తికిన్
దూలెమదంగపాళినను ♦ ద్రోయగజూతువెమోహవారిధిం
జాలునునిష్ఠురోక్తులిక ♦ జారుమహోజ్వలరూపయింతటన్.

మద—హరిహరీ యువతీమణి! సోదరివని నేనెంతవరకోర్చియున్నను నంతకంతకు నీపాకము ముదరజొచ్చెను. నీవిట్టి కలుషహృదయవౌట యించుకైన నెరుంగనైతిని. ఇంక చాలుఁబొమ్ము.

కన—ఆహా! యేమినీటక్కు? ఇంతనిర్దయాత్ముడవైననువిరహాంబుధిం ద్రోచి యిట్లారడిజేయ జూచుచుంటివా? ననుదయజూచి యేలకున్న మనజాల.

ఖరహరప్రియ - ఏకతాళము.

గారిగామాగారిసనసా - గామపనిధపమగారీ
మోనాంగారాదాదయ - ఆహాయిదేమిరాఆఆ

పాపాసాసా - రిరిగారిసనసా - నీధపాప - గమనిధపమగారీ
కాయజుశర - హతికీనలఅ - కాయమెంతో- దుఉలెఏఏరఆఆ
కోరియున్న నారీమణిని - వేరుశాయన్యాయమా
కోరరానిఅతికారిన్య - గోరిబేలనైతినిరా

హా! పాపపువిధి నేమందును? అతిసుకుమారాకారుండవగు నీకిట్టి కఠినహృదయమెట్లుకలిగె? నీయాశ్లేషసుఖంబుగోరియున్న నాకాశాభంగము గల్గించ నెంచుచుంటివా? నీయాన నిను మానజాల. నీవేమన్నను నిక్కము దాపజాల. (అని కౌగలించబోవును)

మద—(విడిపించుకుని)

చం॥ వినగనవైపరీత్యమును ♦ వింతయుదుష్కృతమానుసోదరుల్
గనుగొనిగోరుకామినులు ♦ కల్గుదురే ధరగాలుద్రోలికిన్
జనగ యముండునిర్దయత ♦ సల్పెడిబాధల నెంచకీవు నన్
గనివెరపించెదేల మరు ♦ కాండములంచువృథాప్రలాపముల్?

కన—(తనలో) ఔరా! నేనీ యందని మ్రానిపండ్ల కేలయాశవహించితిని. వీనినింతట విడిచినచో నామనోభీష్ట మీడేర్చుకొనలేకుండుటేకాక నాహృదయోద్దేశమును వెల్లడిజేసి వెకలినైతినిగదా! ఇంక సామంబున వీనిమనంబు ద్రిప్పజాల. అయిన వెరపించి చూచెద. (ప్రచురముగా) రాకుమారా! చక్కగా యోచింపుము. నాహృదయరహస్యమెరింగి వెల్లడియైనపిదప నన్నిట్టు రట్టుచేయ నెంచితివా? కామిని చలపట్టి సాధింపగల్గినచో లోకంబున నసాధ్యమెద్ది? నిన్నేమిచేయించెదనో చూడుము. ఇప్పటినుండి విడిచి నగదా.

కీర్తన కేదార రూపక తాళము.

సససాపమగా - రీ - రిగసా - సనిపా - పమగా-పమగరిసని
నినుబోనిఇఇఇ_ వ - సురతి - మలర - కలరా-ననుగవయక
మద—పా - మపమపపమగరిగా -గాగమగమగరిసనిసాసా - సనిపమగరి
ప - లేపపపపపపపప -ననుమదిగోరిరగమే లేప_అనుచితమని
రిగమగరిగసా - సనిప - నిపమ. పమగ - రిసని
మదిదలచగనలదే_ లెఒమ్ము - పొఒమ్మునొబల్ల - సుఉమ్ము
కనక—పా - మపమపపమగరిగా - గాగమగమగరిసనిసాసా -
రా _ రఅఅఅఅఅఅఅ - గాఢాలింగనమియరాఆ-
మపపామగారిరిగసా
ననుమోవియాననియరా
సనిపమగరిరిగసా - సానిపామ - పమగరిసని
వందనమిదెగైకోరా - సుందరాంగ - శుకతురంగ ॥రా॥
మద—సానిపామగా - మాగరీరిగారిసనస - పాపసాస - గారిసనిప
మానినీమణీ - మానుమింకనీదుమమత - చానగాన_నీజగాఅన
పామగారి - మగరిసాస
మానుగోర - మానితంబె
కనక—పామగారి - రీగసాస - పామగారి - రీగసాస
సుందరాంగ - నీదుయంద - చందమూలు - నాదుడెంద-
పాపరీరి - సనిపసాస - సానిపామ - పమగరీస
ముందునిల్చి - గుందుచుంటి - పొందగోరి - వైచియుంటి॥ని॥

మద—(తనలో) హరిహరీ! యెన్ని తెన్నుల బ్రతిమాలినను వినజాలదయ్యె. నేడెట్టి దుర్దినము! (ప్రకాశముగా) తల్లీ! యిట్టికల్లరిపాటు జెల్లునే? నామనశ్శుద్ధి నెరుంగుటకై యీలీల సంభాషింపదొడం

గినను త్రికరణశుద్ధిగా వచించెద వినుము.

చం॥ హరిహరినిష్ఠురోక్తులిటు ♦ లాడగబాడియె పాపమింత యే
మెరుగనిపిన్న వానిపయి ♦ నిట్టుల నేరముమోపన్యాయమే
సరసిజనేత్రిదుర్జనత ♦ సాగదుపొమ్మిక వేయి నేరము
ల్చిరమున మోపినన్ వినను ♦ లేమరో! ప్రాణముబోయినన్ సరే.

మానినీ! నీవిట్టి కలుషహృదయవై నీదుష్కార్యమునకే నీకొనని నేరమునకు నాపై నెట్టినిందలమోపినను వాటినెల్ల సంతసమున భరింతుగాక నీదుష్కార్యమునకేనొల్ల. నాప్రాణములనైన నరకుగొననిది యే నిశ్చయము నీవిక నడియాసలుమాని వచ్చినత్రోవ బొమ్ము. (అనిముందుకుబోబోవ)

కనక--(అడ్డమువచ్చి) ఔరా! నిక్కమా? ననువిడనాడి బోజూచుచుంటివా? యిది నీయంత్యమునకు ప్రారంభము జక్కగా నాలోచించుకొనుము.

కన-సీ॥ కాంతుడా! నాతోడ ♦ బంతగించితి వేని
కోడెత్రాచులగూడి ♦ యాడినట్లు
కామినిచలమూని ♦ బాములనిడనున్న
గాకున్నె సాధ్యమే ♦ కరణినైన?
నారహస్యముబాగ ♦ నారసినీవున్
బోద్రోయనీకిది ♦ బుద్ధియగునె?
సామదానంబుల ♦ వేమరు బ్రార్థింప
వినవైతినీకిది ♦ ఘనముగాదు
తే॥ గీ॥ మానుమింకను ♦ నీదగుమౌర్ఖ్యమెల్ల
జనదుచానల ♦ నీరీతిగనలజేయ

గరళమును గ్రోలినట్లగు ♦ గానసీకు
దెలియబల్కితినికనైన ♦ దెలిసికొమ్ము.

మదనా! లోకములో బురుషులు వివిధోపాయంబుల స్త్రీల వశ పరుచుకొనువారి నెందరినో గనియుంటినిగాని నీవలె వలచినస్త్రీని వలదని నిరాకరించినవారి నెందునుగానను. రాకుమారా! నాపలుకు లాలింపుము. కాకున్న కడతేరజాలవుసుమీ? పురుషులుబొంకిన దడికెగట్టినట్లును స్త్రీలుబొంకిన గోడగట్టినట్లును నుండునను లోకోక్తివినవే? ఇంకనేల నన్నారడిజేయ నెంచెదు? నాసాహసం బింకను గసజాలక నన్నిట్లు గినియజేయుట నీకీడునకే జుమీ!

మద—సోదరీ! ధర్మాధర్మంబు లరయక నీవెంతకల్లలాడినను నద్దాని లోకంబెల్ల నమ్మజేయుదువే? ఇట్టియబుసుపోక మాటలచే నన్ను చెదిరింపజూడకుము. ధర్మమేజయమను నార్యోక్తి రిత్తయౌనే? ఇప్పుడీ మన్మథాగ్నికి దాళలేని నీవాలోకంబున నీవాడు నసత్యదోషంబునకు కాలభటులు నిన్ను గ్రూరంబుగ శిక్షించుతరి నబ్బాధల కెట్లుతాళుకొందువు? ధర్మదేవతలెల్ల దగ్ధమైరె? భూమ్యాకాశంబులు సూర్యచంద్రాదులు మనవాదంబులువినుచుండరె? నీవంతగా నాపైనలిగి నాకంతంబు దరిగించ నెంచినను

సీ॥ ధర్మదేవతలార! ♦ తరుణిసాహసమూని
తప్పులనాపైని ♦ యొప్పబలికి
తండ్రితోదగదెల్పి ♦ తరిగించునటతల
సత్యంబునరయుడో ♦ సదయులార!
చిఱుతప్రాయమునుండి ♦ యెఱిగినగురువరుం
డరయడే ♦ నామది ♦ నార్యులార!

యీపాపమునకిప్పు ♦ డీకొనకుంటచే
గాసిబెట్టునటన ♦ న్నీశులార!

తే॥ గీ॥ వినుడియీవార్తలెల్లను ♦ వివరముగను
యొంటికలకంఠినాజంట ♦ నంటవచ్చి
కడకుయీరీతిగల్పించె ♦ కాలగతిని
దప్పనేరికితరమౌను ♦ ధరణిలోన?

సోదరీ! ధాతవ్రాత దప్పింప నేరితరము? మనమిరువురమే నిచటయుండువారము గావున నీవెట్లాడినను జెల్లుననియా యీరీతి ననుబెదిరించుట? ఎంతవెఱ్ఱిదానవు? నీదుశ్చరితంబు నేవెలిబెట్టుదునని నెన్నటికిని దలంపకుము. ఇదినీ కనుచితంబంటిగాని వేరుగాదు. నేసోదరుండనగుట నీకు స్వాతంత్ర్యంబున హితోపదేశంబుజేయ నాకు జనువుగలదు. ఇదివరకేమంటివో యంతట బోవనిమ్ము. నీకు యింతటి యజ్ఞాన మెట్లుగలిగె? నీవింత తెలియజాలవా?

సీ॥ సోదరీమణిమన ♦ వాదంబుపెరవారు
వినలేదటనినీవు ♦ మనమునందు
తలపగరాదమ్మ ♦ తిలకించుచున్నారు
నెమ్మినాపలుకులు ♦ నమ్ముమమ్మ
ధర్మమేజయమగు ♦ ధరణినెవ్వారికి
ననెడిమర్మంబిక ♦ నరయుమమ్మ
కొంకకనీవెంత ♦ బొంకులాడినగాని
పంకజాక్షిరొనేను ♦ జంకనమ్మ

తే॥ గీ॥ పవనుడనలంబుదిశలెల్ల ♦ బరగసాక్షి
ధరణిగగనంబునక్షత్ర ♦ తతియుసాక్షి

అబ్ధులేడును రవి శశు ♦ లరయసాక్షి
నీదుమదిసాక్షి నేసాక్షి ♦ నీరజాక్షి.

కన.--అక్కటా! నేనెంతమోసపోతిని? ఎట్టికఠినహృదయునికి నామనోమర్మంబు వెల్లడించితిని? వీనికి నెంతచులకనైతిని? నేనెంత వేడినను వినడయ్యె. నాప్రయత్నంబంతయువ్యర్థంబయ్యె. దైవోపహతంబగు నావలపు నన్నెంతకుదెచ్చె? ఎందుబోవుదు? ఇంకేమిసేతు?

కీర్తన - తోడి - రూపకతాళము.

ప. నసారిరి - గామాగా - రిరిసనిసా - గరిరిసనని ॥అనుపల్లవి.
కట్టామన - సెవలల - కరుగదొాబ - అకటకలల॥
మమదాధప - దనిసా - సనిధప - మమదాపామగా -
కాముబఅరి - ద్రోసీసి - యిట్లుడుఉ - కాంతుజేపవగు -
గరిసనిసా॥
నేమిసేపతు॥

దదమామ - నీనిసాస - నినిగారిసనిధపా - పపపాపద -
చ॥ ఇంతితాన - యంతతాన - పంతమునపురుషుగోర - పంతగించి -
దనిసాసనినిధపా - మమదామాగా - గరిరిసనని
కంతూజేపవగ - చింతచేనిటుడ - గుందవలసె
భూపమాళికోపమూన - తాపమెంతొగ్గలైనాకు - యోపజాలనేనింక
కూపమేనాకింకతెరవు.

రాకొమారా! నీకేలకరుణగలుగదు? జాత్యంధునకు వెన్నెలగొరగానియట్లు నావినయంబంతయు నీకడ వ్యర్థంబాయె. నీకై

యతిభారముగ జీవములభరియించి నీయాశ్లేషసుఖముగోరి వచ్చిన నన్నీరీతి గుందజేసిన పాపఫలము నిన్నెంత యిడుముఁలపాల్సేయనున్నదో జూతువులే. నాకుగాని నీమేనునుండినసేమి? మండినసేమి? నేనేమి చెప్పిన నాజనకుండు విశ్వసింపఁడు? నీశిరంబు ద్రుంచుతరిగాని నాపలుకులు జ్ఞప్తికిరావు. నీకు కాలము సమీపించియె యిట్టిమూర్ఖమున కన్నులు గానరాకున్నయవి.

మద—సోదరీ! నాప్రాప్తియెటులున్నదో యెవరెరుగుదురు? ఎన్ని బాధలబడినను నోర్తుగాక. ఇట్టి దుష్కార్యమున కేనీకొనజాల.

తే॥ గీ॥ బాధలెన్నైనశిరముపై ♦ బడగనిమ్ము
కఠినదండనయైనను ♦ గలుగనిమ్ము
యొరులసతులనుతల్లులం ♦ చరయువాడ
నాతిబొమ్మికనీకిది ♦ నీతికాదు.

తల్లీ! యింతదనుక అధికపాపప్రదంబైన నీకలుషోక్తులు వినుచుంటచే నాయొడలెల్ల వడంకజొచ్చె. ఇంక నేనిట నిముసంబైన నుండబాడిగాదు బోయివచ్చెద. నాపై నలుగకుము. నీకిది యనుచితమంటిగాని, వేరొండు గాదు. ఆపైన నీచిత్తము. (నిష్క్రమించబోవ)

కన- (మదనునిమెడనున్న పతకమును బలాత్కారముగలాక్కొని)

మద - (పతకమును విడిచి చనును)

కన - ఆహా! ఎంతసాహసివిరా? ఎంతతెంపుజేసితివిరా? ఈ పాడువిధి నన్నెంత రవ్వపాలుజేసెను? ఇంకెట్లు నీమేన ప్రాణములునిల్పగలను? వజ్రకాఠిన్యమునుబూనిన యీ రాపట్టిని నేనేలకోరిచేల్లనైతిని? నాయట్టి నిర్భాగ్యురాలి కట్టిమోహనాకారుడబ్బునే? ఇంతటనైన వాని చింతమానుదమన్న యీనుంద గాంగు నిరూపంబు కన్నులకు కట్టినట్టు నాహృదయంబును ద్రవ్యాలు

చేయుచున్నది.

ఉ॥ అక్కటా! రాకుమారుడిటు ♦ లారడిజేసివియోగవారిధిం
జక్కగ ద్రోచి లేశమును ♦ జాలిదలంపడుమనధాగ్ని కే
నెక్కడనైతుకూటమిక ♦ నెక్కడవానితోమందభాగ్యనై
చొక్కుచునుండగావలసె ♦ జూతునెచక్క నిరూపమెందునన్ ?

అక్కటా! ఆ సుకుమారాకారు మారసమతేజు నింకెట్లుజూతు? నింకేది తెరువు?

కీర్తన - ముఖారి - ఏకతాళము.

ప. రిరిమామ - పానీ - దదపా- మమపాద - గామగరీసా
ఏమిసేయు - దాఅ- నఅఆ - ఏందుజోచ్చు - దాఅనఅఅ

అ॥ రిరిమామమ-రిమపా - రిమా - మమదాప - మాగరిస
గతిగాఅన- కిఇఈ - విధీ - దపియించు - దాఅఅన

చ॥ నామదికింపగు-నాసుకుమారు-డిటుమారుబారికి యీరీతిద్రోయ॥ప॥
ఎంతమోసమాయెను- ఎంతదోసమాయెను-యింత జేయువెరుగనైతి
ఎంతబేలనైతి॥

కన ఇంకనిట్టి యవమానమును భరించి ప్రాణంబులు నిలుపుటకంటె మరణమే మేలని తోచుచున్నది. ఛీ! నాకెంతటిదుర్బుద్ధిపుట్టెను? నన్నిట్లు పరిభవించిన యాదురాత్ముని తగిన మాయోపాయంబులచే యుసురులు తీయించక విడుతునా? ఇంక వాని సీకన్నులజూతునా?

నంబి- (ప్రవేశము బిందెతో) రామానుజ రామానుజ. (కనకవల్లిని జూచి) అమ్మా! కనకవల్లి! ఇది యేమివిపరీతము? నీవిట్లు ఖిన్నవై యొంటరిగనుండ గతంబేమి? నీముఖకాంతి దరిగి యుండనేల? నిన్నుజూడ నెద్దియో దీర్ఘవిచారమున మునింగి

యున్నట్లగుపడుచున్నదానవు. కారణమెద్దియో నేనెరుంగవచ్చునా?

కనక —(విచారముతో) అయ్యో నే నేమని వచింతును? మన రాజకుమారుండు నేను పుష్కరిణికి జలంబునకై జనుచుండ నన్ను బిలచి మదనోద్రేకంబున కన్నుమిన్ను గానక కానిదుర్భాషలాడి నన్నెట్లు పరిభవించెనో చూడుము. నాయట్టి యాడతోడునబుట్టనట్టి యీనాటి రాచకుఱ్ఱని నడత లెట్టివోచూడుము.

నంబి— అయ్యో పాప మెంతపరాభవంబయ్యె. నీవిట్లు చింతించుచుండిన ఫలమేమి? పలువురు వచ్చుచు బోవుచుండు రాజమార్గమున నే యిట్టిదుష్కార్య మాచరించిన యాతండెట్టి బెట్టిదంపు చేతల జేయజాలడు? అమ్మా చింతిల్లకుము.

కనిస్టేబిల్ —(ప్రవేశము) (తనలో) అరెతోబా యియ్యాల నాకి ఏంషెనేశరం తగ్గింది. ఏక్న్యాసెబి నాడైరీకి డాఖల్ కాలేదు. అన్న్యాలం చెయ్యాల అని నాకిలేదు. మల్లిఏంచెయ్యాల? రోజ్కిమాంజహార్ లకి అయిదున్యాసెనులు అయినా డాఖల్ చేపిచ్చాల అంటని మాకి రూల్వుండది. నాకి యేడురూపాయిల్ దర్మాదొరక్తావుండది. మల్లి నాకిభిపదిమంది బిల్లల్. మల్లి నాబుడ్డినాని, మల్లి నాజతాని, మా అన్నలేదు సయ్యద్ యిస్మాయిల్ పతాలంలో కొల్వుశేసి సచ్చారు. ఆయనభారా పిల్లలుభి నా సంరచ్ఛనలోవుండారు. నాదర్మా నాకి ఏంసాత్తది? న్యాసెనులు దొరక్తావుంటే రోజ్కి చారానె, ఆఠానె, ఏక్ఏక్రోజు రూపాయి రెండు మల్లి నసీబ్ ఖులాయించినరోజు పైనపైసా దొరక్తావుంటే మాపిల్లల్ మేం గొప్ప కుటుంభం గడుస్తావుండది. యియ్యాలాలె రోజుబి షెనేశరంతల్గితే మేం మాపిల్లల్ కెయి

సా బత్కాల యీకర్వకాలంలో? యియ్యాల ప్రొద్దున్నే లేశి మేం యెవరిమొఖం చూశాం? ఏక్ పైసాబి మాకి దొర్కలేదు. (యిటునటుజూచి) అట్లా చెప్పండి యియ్యాల యీనకి మేం ప్రొద్దున్నే శూశాంగాంగ మాకి పనేశరంతల్గింది. నంబియీయన యెదురుఅవటం మాకి పైసాదొర్కటం? (తనలో) యీనకిపట్టి సతాయించి రోజ్ గుజరానాకి కమాయించోకవాల (ప్రకాశముగా)

అరె అరె నంబి తిరువెంగళంఆసార్లు యిక్కడ న్యూసెన్సు చేసి మాకిసూసి దవుడాయిస్తావుండ్లావుబే? మేం సూడలేదు అనికున్నావు? పేరుచెప్పు. లేదా శేసంకిరా

నంబి—రామానుజ రామానుజ యిదియేమిప్రారబ్ధము? న్యూశెన్సు యేమి చేయుటయేమి? రామానుజ. చివరకు నాభరతమె పట్టనెంచితివా? కోవెలలో పులిహోరతో కాలముగడుపు నేను దొరికితివా? నావలన నీకేమి లాభించును? నన్నుపట్టి పీడించిన లాభమేమి? డబ్బాదస్కమా? వలయునంటివేని యీదినమున కోవెలలోఆళ్వారితిరునక్షత్రము. రాత్రికి కోవెలలోకివచ్చితివా పెరుమాళ్ళరగింపై స్వాములకు పందేరము అయినపిమ్మట నీవడిలో పెద్ద అధ్యాపకుల పడితరమంత పెద్ద పులిహోర ముద్ద చాటుగా నీవడిలో వేస్తాను. ఆకాస్త నోటిలోవేసికొని కోనేటిలో నీళ్లుత్రాగితివా నీకడుపు చల్లబడును. నన్నేల బాధించెదవు? ఇదిగో యీయమ్మగారిని రాచకుమారుడట యేమేమో కానిపనులు చేసెనట.

పోలీ— ఆమె ఎవరు అయా? యెవరు ఏంచేశారు అంట?

నంబి— రాచకుమారుడట. ఆమెను బలాత్కారముగ పైబడి కానిపను

లేమో యొనర్చెనట. పాపపుణ్యము లాదైవమునకే యెరుక. (తనలో) ఈమెమాత్రము సామాన్యురాలా? ఈమె పెనిమిటి నందికేశ్వరుడు. శుద్ధ- ఓబయ్య.

పోలీ—(కనకవల్లినిచూచి) అరే తోబా తోబా ఏం అన్నాలం జరిగిచ్చాడు అమ్మ. మీకిభయం ఏం? రండి అమ్మచెప్పండి.

కనక—(ఏడ్చుచు) నే నేమనివచింతును? చెప్ప సిగ్గగుచున్నది.

పోలీ—శిగ్గుపడ్తే అయితదిఅమ్మా? మీకువచ్చినభయం లేదు. చెప్పండి అమ్మా

కనక— నే ప్రాతఃకాలమున నేలేచి చంద్రపుష్కరిణికి నీటికై వచ్చుచుండ మార్గంబున నను నడ్డగించి తనను రతులందేల్చుమని నేవలదన్నకొలది యీ పచ్చలపతకమును నాపై బడవైచి నను మానభంగ మొనర్చెనియె

పోలి—ఆరేతోబా. ఎంతఅన్యాయలంజరిగిచ్చాడు అమ్మ? రాజ కుమారుడుఅయితె మాకి ఏం ఎక్వ? ఆయనకి మీరిపోర్టుమీద తచ్చనంపట్కోని రిమెండులో యేపిచ్చమమ్మా? యీబీట్ లోనె వుండానుగా అమ్మ నేను? రాజకుమారుడుగారు నాకిచూసి ధవుడాయిచ్చటం యిదిఖోసం? అమ్మగారు రండి. యిది ముఖద్దమాపూరా అయితదిలెండి. నేనంతా చూస్తానేవుండాములెండి. రిపోర్టు రాపిచ్చండి. అమ్మగారు రండి అరే తిరెంగళంఆసార్లు?

నంబి— అయ్యో నేనేమియు నెరుగను. నన్నేల బాధించెదవు? నన్ను సాక్ష్యమునకై బిలుచుచుంటివా యేమి? నేను యేమియు చూచియెరుగను.

పోలీ— నీవుసూడలేదు? సాచ్ఛ్యం నీకియెయ్యక మల్లియెవరికియెయ్యాల? నాల్గు ఖాపులుయిస్తే నీవు నీదాదాగారుకూడా చెప్తారు. కూసో. యెక్కడ యెల్తావు. అమ్మగారు మీపేరు ఏం?

కనక— కనకవల్లి

పోలీ— తండ్రిపేరు ఏం?

కనక— విద్వజ్ఞరంజకశాస్త్రి

పోలీ— మీరు యేకులం?

కనక— బ్రాహ్మణులము

పోలీ— అమ్మగారు మీపెనిమిటిపేరు ఏం?

కనక— (వూరుకొనును)

నంబి— పెనిమిటిపేరుచెప్పునా? చెప్పకూడదు. తప్పు.

పోలీ— అరెతోబా! నీకితెలిసివుంటె చెప్పరాదువొయి?

నంబి— ఈమె పెనిమిటిపేరు నందికేశ్వరుడు అనివాడుక శుద్ధ - (అని నోరు మూసికొనును)

పోలీ— యెన్నిఘంటలప్పుడుఅమ్మా?

కనక— నాల్గుఘడియలప్రొద్దెక్కి

పోలీ— ముద్దాయిపేరు ఏం?

కనక— మదనవిజయుడు

పోలీ— అమ్మగ్గారు! సాచ్ఛ్యంవుండారు లేదు? మేము బనాయిచ్చోకవాలె? దీనిమీద దస్తకత్ చేపిచ్చండి. లేదు నిషానిపెట్టాల ?

కనక— (దస్కతుచేసును) ఆరాకొమరుండు నాకొనరించిన పరాభవమునకుమైమరచియుంటయనేకు లీమార్గమున బోవుచున్నను

వారిని నేజూచుచుండియు గుర్తింపజాలనైతిని. ఒకవేళజూచియున్నను రాకొమరునిపై సాక్ష్యమివ్వ వెరతురుగదా?

పోలీ— మీకివచ్చిన భయంలేదులెండి. మేం కావలసినంతమందికి సాచ్ఛ్యం బనాయించమమ్మా? యీఆపత్కంకి మేం సాచ్ఛ్యంగా తీస్కొని మల్లి మీకి వాఫసుయిస్తాంగాని మీరు మీయింటికి యెల్లండి.

నంబి— ఆహా! ఈభటుడింక వున్నవి లేనివి కల్పించి ఆరాకుమారుని కడుబాధలనొందించుగాబోలు? ఏపాపమెరుగని నన్ను సాక్ష్యముజెప్ప పీడించి బలాత్కారముగ నాసమ్మతి గొనిచనియె. వలదన్న మానడాయె. నేనేమిసేతును? బ్రతికియుండినవారిని భక్షింప యీభువివెలసిన యమభటులుగదా యీపోలీసులు. వీరిబారిబడి తప్పిపోనెవరితరము? అయ్యో యీపెనురాగ యేమి కల్పనజేసెనో నిజానిజములాదైవమునకెఱుక. రాకొమరుండెట్టియిడుములబడనున్నాడోగద?

పోలీ— అరే తిరెంగళంఆసార్లు మీకి రెండోసాచ్ఛ్యంగాయేశాం నాకి మొదటిసాచ్ఛ్యం నీకి కోరట్ ద్వారా సమన్ వస్తది. సూడు మల్లి, మాకి ఎట్లాచెప్పాల అనిచెప్తేఆపరాకరం చెప్పాల. సూడుమల్లి లేకపోతే నీప్రానం మాచేతిలో వుండది. యింక నీపని మీద యెల్లురా నీవు.

నంబి— ఇంతటికీదినమునకు మృత్యువువాతనుండి దప్పించుకొనుచందమాయె. ఇంక పైతిప్పలకు పెరుమాళ్ళేగలడు. రామానుజ (అని నిష్క్రమించును)

పోలీ— అమ్మగారు మీరు యింటికియెల్లండి. యింకమీద పనిఅంతా మాచేతులోవుండది. లెండి ఎల్లండిఅమ్మ.

కనక— (నిష్క్రమించును)

పోలీ— (తనలో) వారెవా బలేకేసు యియ్యాల నాకి దొరికింది. యీ కేసు శషన్ కోరట్‌కి సాచ్ఛ్యం బనాయించి కమిట్ చేపిచ్చి ముద్దాయికి శిచ్ఛయేపిస్తే నాకిభి యేక్ గ్రేడు ప్రమోషన్ బడాయిస్తది తచ్చనంయెల్లి రిపోరట్ శేషన్‌లో డాఖలుచేసి ముద్దయికి వారంటు తీసుకొనియెల్లి రిమోండు యిప్పిచ్చాల. అప్పుడు వుండది మాపని. మాఅధరోష్టంకుళ్ళింది యియ్యాల వారెవా.

ముఖారి- ఏకతాళము.

ససాసాస - రిరిమామా - పప - నిసీధాపమా - నిధపా
భలామాకి-దొరికిందీఈ- ఏక్ - బలామైన రేప్ - కెపసూ
దాదపాపమా - మగా - సరీ - సాసిదా - రిపామగారిగసా
రిపోర్టుచెయ్యాల- మల్లీ - నాకీ - ఏక్ గ్రేడ్- ప్రమోషన్ అవ్వాలా
చలాయించి - మాహుకుము - బల్ - బనాయించిసాచ్ఛ్యమ్ము
చల్ చలాయించి- భల్ జులుము- యికపోలీశక్తిజూపగలము
నేరము జేసుటయొకరూ - మాకరమునబడుటింకొకరు
శిచ్ఛకిపాత్రుండింకొకరు - మా యిచ్చకములనమ్మడొకండూ
వున్నవి లేనివి రెండు - మేము బనాయించుటలుమెండు
కన్నపుదొంగలెందుండు - మా అన్నమెవారితోనుండు
పోలీసువారని మా పేరు - వేరె కాలభటులు భువిలేరు
చాలకర్మము - మాచేబడెనో - చాలునాతనిమనుగడ - కడతేరు.

ప్రథమాంకము- ద్వితీయరంగము.

విద్వత్ రంజకశాస్త్రిగృహము:—నందికేశ్వరుడు. 1. 2. శిష్యులు.

విద్వత్—వరేశిష్యా అవధానులు? నిన్నటిదినము నీవువల్లించుచున్న రుద్రాభిషేకమంత్రము పాఠమైనదా?

అవ—గురువర్యా? ఇంకనుపాఠమైయుండలేదు. వల్లించుచున్నాను.

విద్వత్—వరే? జోస్యులూ! నీఆశీర్వచనపు పనస సాంగముగా వల్లించితివా?

జోస్యులు—గురువర్యా నేటిదినమున మాయింట తిథిప్రయోజనమున నేభోక్తగానుండి భుక్తాయాసమున పఠించినవాడనుగాను నన్ను క్షమించవలె.

విద్వత్— ఈకుమాపణలకేమివచ్చె. మనకు భుక్తాయాసమనుదిన మును నుండునదియే. వరే! నాయన! నందికేశ్వరుడ? ఏదీనీ మంత్రపుష్పంవల్లించినావా?

నంది—[నత్తి] మా-మా-మా- రా-గా-రా-ల్యా-ల్యా.

విద్వ—[నెత్తికొట్టుకుని]నాపూర్వజన్మ సుకృతఫలమున నాకిట్టి జామాతలభించె. నిన్నన గోపమేమి? నాగర్భవాసమునబుట్టినఆవేలెడునలుసు పస్తుపుకుంకుమ చక్కగానుండినచాలును. అయ్యో నీవుఘనాపాఠివైనన్నుద్ధరింతువని నెంచితినా? కల్ల సాక్షాత్ నందికేశ్వర అవతారము- (అనిబుజ్జగించును).

నంది—(అపరిమితానందమున నవ్వుచు గంతులువేయును).

కీర్తన- కనకపల్లి- కీరవాణి-ఏకతాళము.

ప॥ గారిసనీగా, మగరీ - రిరిగాను - గా, రిసా
హా నాఅదుజానఆకా-ఏమిదెల్పు-దానను

అ॥ గాగామ - గమపా - గమా. గమపామ - గారిసా
నామాన - భంగా - మయ్యె - ఎట్లుసైసు - దానను

చ1॥మన రాజకొమరుడు - మదనవిజయుడు - మదమునననుబట్టి
సదమదమిటుజేసె.

2 కాంతారమ్మనినను - చెంతకుదాజేర్చి - కాంతూని కేళికి - కలయ
గనెంచెనో

3 యిలబ్రాణములు - నే - నిలుపజాలజనకా - కలకాలమికనను
దలపకుండుమిక

హా జనకా! నే నేమనివిన్నవింతును. అయ్యో. అవాచ్యమే ఎంచరాని దుష్కృతమే. నేనేమని దెల్పుదును ?

విద్వత్—(కుమార్తెను కౌగిలించి) హా-హా- తనయా- యేమి? యేమి? (ఏడ్చును)

నంది—(వెకిలఏడ్పుతో) నా నా నాకొంప- ముణి ముణిగినది (ఏడ్చును)

కనక—తండ్రీ యేమిదెల్పుదును?

ఉ॥ ఏమనిదెల్పుదుర్జనక ♦ యేటికినీటికి నేనుబోవగా
నామదనుండుమార్గమున ♦ నచ్చటికేజనుదెంచిపల్కెనో
కామినికౌగిలిమ్మనుచు ♦ గ్రక్కునబైగనుకింపసిగ్గుచే
నేమియొనర్పదోచకను ♦ యీగతివచ్చితినాదరింపవే.

జనకా! ప్రాతఃకాలమున నేలేచి నిత్యవిధిగా గృహకృత్యములెల్లదీర్చి చంద్రపుష్కరణికి నీటికైబోవుచుండుమార్గంబున మనరాకుమారుడు ననుగని డాయవచ్చి మధురాలాపంబుల నూరడించుచు కుశలప్రశ్నంబులడుగజొచ్చి నాపైనెంతో ప్రేమగలవానివలె ననుజేరదీసి మదనోద్రేకంబున గన్నుగానక వావివరుసల, కులశీలములనైన నెంచక దనను రతులందేల్పుమని నన్నెన్నియోతెన్నుల బ్రతిమాలిన సమ్మతింపక నాతనినెటులైన తప్పించుకుని వెడలివత్తుమని నేనెంత ప్రయత్నించినను దారికడ్డమువచ్చి పలువురు వచ్చుచుబోవుచుండు రాజమార్గమున నామానభంగమొనర్చి నన్నేరీతి జేసెనోగనుము. నే వలదన్న కొలది తనపచ్చలపతకమును నామెడనవైచి నొక్కముద్దిమ్మని నను కౌగలించి నన్నెట్లుపరిభవించె? జనకా నీయట్టివాని గర్భవాసమున బుట్టి పరపురుషులనెల్ల నిజసోదరులకంటె నెక్కుడుగ భావించుచుండు నాకిప్పట్టున యీరాపట్టిమూలమున నిట్టి యారడిగలుగనాయె నింకెట్లు ప్రాణములు నిలుచును? తండ్రీనీకైనను నీపరాభవంబు జెప్పియుండను. చిన్ననాట గ్రోలెసీయొద్ద విద్యాబుద్ధులనేర్చి నేటికిట్టి బెట్టిదంబగు దుష్కార్యమొనర్చిన యీరాపట్టి నన్నొంటిదానింజేసి నాపైబడి యెట్లునఖక్షతములొనర్చె. ఇంతపరాభవమునుబొంది జీవించుటకంటె మరణమేమేలు. రాకుమారుండని యుపేక్షజేసి వానినిశిక్షింపకున్న నా ప్రాణములు నీచేతులార పుచ్చుకున్నవాడవగుదువు.

విద్వత్—హాహా! యెట్టివిపరీతంబులువిననాయె? హర హరా! హాశంకరా! ఇంకెట్లుభరింతును? ఇంకేవిధిజేతును? హా! కుమారుండవని యెంచి సకలవిద్యల నేర్పిన నీతిమార్గాను వర్తనుండవగుదువని యెంచి యున్న నాకెట్టి యిక్కట్టుదెచ్చిపెట్టితివిరా? హా!మదనా! నీకేలయిట్టిదుర్బుద్ధిపుడమె?

నంది—(ఏడ్చుచు) నా నా కొంప ముముం చినాడు నీనీవు నీళ్ళు నినిప్పు లు యెందుకు తెతే బోయినానావు? నా నాతో జెప్పి ఏపందుకు పోపో రాకాదు? (భార్యనుకొట్టబోను).

విద్వా—నాయనా! నిదానించు నన్నుచూడు పసిదానికి దానికేమి తెలుసును? నీటికియీరోజుక్రొత్తగావెళ్ళుచుండెనా? ఈరోజువుద యమునలేచిన ఘడియయట్టిది. దానినన్న ఫలమేమి?

నంది—దాని దాని ననఫలము లే లేదు. నిన్న నఫలము లేదు నానాసంసారం భం భంగమయ్యేరోజువచ్చికూర్చున్నది. కావలక్ష్మి పపని యె యేమో అయింది. నెనె దె దేశాంతరం పో పో పోతా. కా కాశీ యాత్ర పో పో పోతా నామాటలంటే బో బొత్తుగా ల లక్ష్యంలేదు నే నేను తె తెమ్మంటే నానాల్గు కా కావళ్ళు నీ ని ముఖంలో తె తెచ్చి తగలెయ్యక పో పోయినాను? తాతా ను ఏందుకు పో పోవలె? నె నేనుండగా నీనీనీకు కాకావలసిం దే లేలే.

కనక—నాధా నాపరాధవంబున నేనుండ నన్నేలయిట్టి ఆగ్రహభాష ణంబుల మరింతదుఃఖముదెచ్చి పెట్టెదరు? అయ్యో ననువిడనాడి బోజూచుచుంటిరా? మీవియోగమున కెట్లుసైతును? నీవేనన్నిట్లు చిన్నచూపుచూచిన నాకింకేటిబ్రతుకు? ఇంకమనజాల(ఏడ్చును)

నంది—(ఏడ్చును) (భార్యను కౌగలించుకుని) వూ వూరుకో పి పిచ్చి దానా నే నె నెక్కడికి పో పోతా సినిన్ను విడిచి? యెమెమో మా టవరసకు అలన్నా కా కాని, వావాణ్ని కంఠంతతరిగించనూ? యియింకా వూ వూరుకుంటానా? ఛా ఛార్జీవార్యించి దా దా దాఖలు చే చేయించి వా వాణ్ని నా నాశనం చే చే

యించనూ? అ అమ్మా! నె నెంతవాణ్ని నీ నీకొచ్చిన భయ ము లెలేదు లే.

విద్వా—నాయనా మీరుభయులు చల్లగా యుండుటయే మాకుపది వేలు. కాకున్న బ్రతుకేమి?

కనక—తండ్రీ! మీరీవిషయమున వుపేక్షజేసి యారాకొమరుని శిక్షింప కున్న నేటితో నాయాశవదులుము. నీవిప్పుడ సత్వరంబునజని రాజునకంతయు నివేదించి నాప్రాణంబులు గాపాడుము.

విద్వా—తల్లీశంకింపకుము. అయ్యో రాకుమారా! సకలతత్వనీతికోవి దుండైన మహేంద్రుని కంతటవానికడుపు జెడబుట్టితివిగదరా! ఇంకేమిసేతును నేనెమనిరాజుతో విన్నవింతును? విన్నవించకు న్న నాగారాబుపుత్రి నారత్నాలరాసి నాబంగరుబొమ్మ ప్రాణ ములు నిలువు నటులలేదు. ఇంకనేమైనను జరిగినయుదంతం బంతయు రాజునకెరింగితు. వానిశిక్షింపకున్న తీరదు. బోదుగాక.

మత్తకోకిల॥ అమ్మనిన్నిటుగాసిజేసిన ♦ యట్టియాగుణహీనునిన్

నిమ్మకాయ తెరంగుజీల్చెద ♦ నీవుశోకము నొందకే

రమ్మురమ్మిక నేనెటోర్చెద ♦ రాజపుత్రుడు ద్రోహియై

వమ్మొనర్చె నెనాదుకీర్తిని ♦ వానిద్రుంపక యుందునే?

విద్వా—ఇదె సత్వరంబున రాజసభకేగువాడ. వరే జోస్యులూ అవధా నులూ నాయనా నందికేశ్వరుడ రాజసభకు పోదమురండు.

ప్రథమాంకము- తృతీయరంగము.

రాజభవనము:— మహేంద్రుడు-మంత్రివసంతుడు పరిజనము.

రాజు--

కీర్తన - శహానరాగము - రూపకతాళము.

ప॥ రీరీగమపా - పమగా - మగరీ - గరిసనిసా
మంత్రివరా - సూడనూ - రాజ్య - తంత్రములనూ
అ॥ పపమామా - దదనిసాస - సారి - నీస దానిపాప
స్వాంతమునన్ - వినదలంతు - ఎంతో - ప్రేమ గాంచనెంతు
సాసరీరి - నీస - దనిప - రిగమపా - మాగ - రీగరిసా
ప్రాంతదేశ - పాల - కులను - శాంతమలర - బ్రోచు - ఔపల్లఅ॥
యువరాజ్యభరమూనుచు - తవసూనుడు - సుమతితోడ
గవలవలెన్ - బాలింపగ - నవకోమల - గుణనిధులను ॥మంత్రీ॥

మంత్రివర్యా! వసంత! నేనుచిరకాలము సంతానరహితుండనై తుదకు పరమేశ్వరానుగ్రహంబునబడసిననాసూనుండు యువరాజ్యాభిషిక్తుండగుటకుతగియుండుట నాతనిపట్టాభిషిక్తుంజేసి నీసుతుండగు సుమతి మంత్రిత్వంబున వారిరువురును ప్రజాపాలనంబు జేయుచుండ కన్నులారజూచి సంతసింపవేడుక బొడముచున్నయది. ఇందునకీవేమందువు?

వసం--రాజేంద్రా! భవదాజ్ఞకు వ్యతిరేకముండునా? అద్దియేనాకునుబరమసమ్మతము.

సేవ--రాజేంద్రా! ద్వారంబున కులగురువులు ప్రభుదర్శనార్థమై కాచియున్నవారలు.

మహేం--నిరాటంకముగ వారినిలోనికిరానిమ్ము.

విద్వా--

కీర్తన- బేహాగ్- ఏకతాళము.

ప॥ సపగగ - సపగగ - పామగరీరిరి - పామగరీగరి - పమగరిసా
భూపతి - నాదగు - తాపంబేగతి - దీర్చిబ్రోచెదో- నన్నింకా
అ॥ సాససానిదా - సానిదపాపప - దాపపమాగరి - పమగరిసా
యోపజాలరీ - భూప్రజఖిలారిక-యోటోర్చినల- వినుమింకా
చ1॥నాకుమాగిత-నయగుణశాలీ- నాతిజలంబులకోరకు- వేకువజననీవే
డ్కు-కుమారుడు- వెతలిడెనటనాసుతకూ
2 పణతిచెరంగుచు-జట్టుకలాగుచుభామారమ్మనుచు- కడుమోహంబున
కౌగిటజేర్చి-కాముకేళికటుదెల్పెన్
3 ధరణీపతులేతరుణులనీగతితాపమునొందింపగను- నరులెవ్వరికన్న్యా
యంబునకైనరయజూతురీధరను॥

మహేం—గురువర్యా ఈపీఠంబునలంకరింపుడు? గురువర్యానమస్కరించువాడ.

విద్వా—రాజేంద్రా! ఆచంద్రార్కంవంశాభివృద్ధిరస్తు. రాజా పుట్టినదాది నీయుండనివసించి యేవిపత్తులనెరుగక సుఖంబుగజీవించుచున్న నాయట్టివానికి నీకుమారుని మూలమున మానభంగము వాటిల్లె. నేనేమని వచింతును? నీతనయునేరీతి శిక్షింతువో నన్నేరీతిరక్షింతువో?

సుగంధి॥ రాజవర్యనాకొమార్తె ♦ రవ్వజేసెనీసుతుం
డీజగంబునన్ గలారె ♦ యిట్టిదుష్టులెచ్చటన్
భూజనంబుగాంచిరిత్త ♦ బోయిరయ్యవీడునా
తేజమెల్లమాపెచింత ♦ దీర్చిబ్రోవుమిత్తరిన్॥

రాజేంద్రా! ఈపరాభవము నేనెట్లు సైతు? అక్కటా! నాసంతాపమునకు మేర లేకున్న యది.

మ॥ అకటా రాజ! భవత్కుమారుడురుమో ♦ హావేశ వశ్యంబునన్
వికటాలాపము లాడినవ్వుచు వెసన్ ♦ విభ్రాంతిమత్పుత్రిపై
ప్రకటాభీలగతిం జరింపబడగా ♦ బ్రజ్ఞాతిరేకంబునన్
చక్కితైణాంగనభాతిపర్విడెగదా ♦ శాసింప వే పామరున్?

నంది- రా రా రాజా - నానా - ఆ ఆ (ఏడ్చును)

విద్వాన్-నాయనా! ఊరుకో. ప్రభువాస్థానమున నిట్లు రోదనము సేయ జనునా? సర్వమునకు వారేగలరు. వారియాశ్రితులము. ప్రభుచిత్తము. మనప్రాప్తము. తగు విధంబున కుమారుని విమర్శించి శిక్షింతురు.

కీర్తన - భైరవి - ఆదితాళము.

మహేంద్రుడు--

ప॥ ధరిసానీధపా - ధదరీససా - ధరిసనిధప
గురువార్యచింత - గుందనేలనో - ఓఓఓఓఓఓ

అ॥ ససమామమగరీ - సగిసనీదాదాప - ధరిసనిధప
సురుచీర శీఇలా - సుగుణాలావాల - ఓఓఓఓఓఓ
సుతుడనివాని-జూడనోపుదే-నతిరయంబునను-ఆహా వానిద్రుంతు
యీపరాభవంబిక - యోపజాలుదే - యోపజాలనయ్యో-సుగుణాక
[రాయింక॥

గురువర్యా! మీరు చింతిల్లబనిలేదు యీక్షణంబునకుమారుని రావించి విచారించి తగు విధంబున శిక్షించువాడ. ఇట్టిదుష్కా

ర్యమొనర్చినవాడు పుత్రుండగునా? శత్రుండుగాక. మీమనంబున నను మానంబు వీడుడు.

విద్వాన్-రాజేంద్ర! మీరీవిషయమున పుత్రుండని యుపేక్షచేసిన మాకు బ్రతుక తెరువులేదు. మమ్మెట్లు రక్షించెదవో? ఇంక బోయి వచ్చెద.

మహే—గురువర్యా! మీచింత బాసి మీగృహంబున కేగుడు. వాని రావించి శిక్షించెద.

విద్వాన్-చిత్తము. ఇంక బోయివచ్చెద. అఖండరాజ్యలక్ష్మీప్రసాదశిద్ధిరస్తు. వేయేండ్లకు నీవు చల్లగా వర్ధిల్లి యుండవలె. నాయనా! నందికేశ్వరుడ! రాజాజ్ఞఅయినదిబోదమురమ్ము (నిష్క్రమింతురు)

మహే-శివశివా! యెట్టివిపరీతములు వినవలసివచ్చె? మంత్రివరా! ఇందునకేమి సేతును?

సీ॥ ఏమిసేతువసంత ♦ నాముద్దుపుత్రుని
దనువుననీగైన ♦ దగలనీక
ప్రేమించితుదకిట్టి ♦ బెట్టిదమైన యీ
కాలపాశంబున ♦ గట్టవలసె
గురుడిట్లుకోరగాని ♦ సరణిజరించునే
యనఘునికలుషంబు ♦ లాడజనునె
బాలుడీరీతిగ ♦ భామనారడిబుచ్చ
తరమెటుసైపంగ ♦ తరుణియకట

తే॥ గీ॥ ఏది తెరువింక నికమీద ♦ నేమిసేతు?
నిటు సుపుత్రుండు నటుగురుం ♦ డిర్వురొకటె
తలపదప్పెందుగలదొయా ♦ దైవమెఱుంగు;
నర్హులే శిక్షవిధియింప ♦ నార్యవరులు.

మంత్రివరా! ఈ విషయమున నేనేమి జేయుటకును దోచకున్న యది. పరస్త్రీల కన్నెత్తియైన చూడనోపని నాచిన్ని సూనుం డిట్టిదుష్కార్య మాచరించియుండునా? కాకున్న గురుసివాక్యంబు సత్యములందునా?

కీర్తన - కురంజి - రూపకతాళము.

ప॥ సనగాగా - పమగరిరిస సనపామగగరిరిస - మగగరిరిస
సన్నుతాంగ - సచివచంద్ర - సైపజాలనేవపవవ - మనసగలేదు
అ॥ గమపాసా గారిసస - సానిని - పాపప - మాగరిసస
కన్నకుమారుండనీనే - మన్నన - జూపుట - మానితంబె

వసంత---
రాజచంద్ర । రాకుమఅలరు । రవ్వసేయుదెపవవవ। సుగుణసాంద్ర
పూజనీయు । డనగమిగుల । తెవవజ । రీఇల్లు । నిజమరయుడు

మహేం--
కాలగతి । కాదనంగ । గలరెకర్తలు । కడుబల్కెడు
ఆలలనామణి । సుందరి । నాలీలనుగాసి జేయ.

వసంత--
రాజరాజ । రాణ్మహేంద్ర । రాజుదేవిని । చిత్రాంగిని
భూజనంబు । బల్కవినమె । పూజనీయ । భూపచంద్ర.

రాజచంద్రా ! నిజానిజంబు లరయుడు. చెనటులకు స్త్రీలవర్తనంబులు దెలియ నెవరితరము? వినుడు.

సీ॥ తనుగోరి గమకింప ♦ గనునొప్పకొనకున్న
పురుషులపైనింద ♦ బొరలజేయు

తననేరమన్యులు ♦ గనిరనుశంకచే
పెరవారిపైతప్పు ♦ బెట్టజూచు
వావివర్తనమాని ♦ వర్తింపదొరకొను
భావికార్యంబుల ♦ బరగగనరు
జనులందుగలరటం ♦ చనుమానమునులేక
వనితకొంకకశిగ్గు ♦ వదలితిరుగు

తే॥ గీ॥ నమ్మునామాటనిజమిదే ♦ నరవరేణ్యా!
మున్ను చిత్రాంగిసుతునిపై ♦ మోహమొదవ
తప్పుబన్నదె సారంగ ♦ ధరునినాజ్ఞ
చేసిచింతిల్లడేతుడు ♦ క్షితివిభుండు?

రాజేంద్ర! స్త్రీలవాక్యంబులు పాటింపరాదని చిత్రాంగి చారిత్రమే తార్కాణము. తరుణవయస్కురాలగు గురుపుత్రియే రాకొరునిపై మోహంబున తనయీప్సితంబు నెరవేరని నేరమున కిట్టివిపరీతములుబన్ని యుండునేమో? బాల్యమునుండియు బరస్త్రీలకన్నెత్తియైన జూడనోపని నీచిన్నిసూనుం డిట్టియకృత్యంబు నెరపెనన విశ్వసనీయంబనుటకును సందేహంబు బొడముచున్నయది. అయిన నాతనిరావించి విచారించినంగాని నిర్ధారణచేయవలయును గాకుంట విన్నవించుచున్నవాడ.

శేవ- రాజేంద్ర! ద్వారంబున ప్రభుదర్శనార్థమై రాజభటులు కాచి యున్నారు.

మహే-వీర లెవ్వరై యుందురు? అయిన వారిని రానిమ్ము.

పోలీ- (సల్యూట్ చేసి) మహరాజ్ (వారంటు చేతికిచ్చును)

మహే-(పుచ్చుకుని) మంత్రీవరా! దీనిం జదువుము.

వసంత-(పృచ్ఛకుని) నేరస్తుని నిర్బంధమున నుంచుటకై నివ్వబడిన యాజ్ఞాపత్రిక. తనుకుమారుని నిర్బంధముననుంచి నాతండొనరించిన నేరమును విచారించుటకై తమయుత్తర్వును వేడి నాతనిఁబట్టుకొని తేబడినవారంటు.

మహే-హా పరమేశ్వర! ఈవార్త యెంతశీఘ్రముగ లోకమునవ్యాపించె.

వసంత-మించినిదానికి చింతిల్లిన నేమిఫలము? రాజేంద్ర! ఊరడిల్లుడు.

పోలీ- మహారాజ్! సాచ్చ్యం బాగావుండది అంటే వారికి వచ్చిన భయంలేదు అండి. యీనేరం నిలుస్తదిఅండి. మంచిపీడరికి కుదిర్చి వాదన చేపిస్తే యెసుమంటివి యెగిరిపోదండి? నిలుస్తదిఅండి?

మహే-దైవవిధి నెట్లుగానున్నదో? హా పరమేశ్వరా!మంత్రీవరా! నేనిచట నిల్వజాల. (అని నిష్క్రమించును.)

పోలీ- మీకుమారుడుగారికి వచ్చినభయం లేదులెండి. మాకికాస్త తమరు యిచారిస్తావుంటే మేం మరిచిపోతామండి? అంతా అందులోవుండది. ఖయిదీకి మేమేగాఅండిసూస్కుంటావుండేది? మీరు మాకి సూస్తావుంటే అంతా చక్కగా అయితది లేకపోతే మొదట్కివస్తది.

వసం- (నిష్క్రమించును)

పోలీ- (నిష్క్రమించును)

(7)

మదనవిజయము.

ద్వితీయాంకము

ప్రథమరంగము.

(మదనవిజయుడు పుష్కరిణీతీర యుద్యానవనమున తన సహచరులతో)

మద—నేఁడిదేల నామంత్రి సుమతి యింకనురాక తడయుచున్నవాడు కారణమేమో?

(ప్రవేశము, పోలీసుజవాను మదనుని చేతికి సంకెలలు వేయును)

మద—(హాశ్చర్యమున విచారముతో) ఇదియేమివింత భటులార! నన్నేల యీరీతి భయపెట్టజూచెదరు? నే నేమొనర్చియుంటిని.

పోలీ—మీరు- ఏంచేసింది మీకితెల్వాదు? అమ్మగారికి బల్‌వంతముగా పట్కున్నారు అని మీమింద పిరాద్‌అయింది. అదిఖోసం మీకిపట్కోని వచ్చేతానికి సర్కార్‌వుత్తర్వు అయివుండది. మీరు 376 శెక్షన్‌ప్రకారం నేరస్తులు అయివుండారుగాంగ, రండి శేషన్‌కి.

మద— హా! హా! గురుపుత్రి! నన్నెంతకుదెచ్చితివి. ఏపాపమెరుగని నన్నింత రవ్వపాలుజేయ నీమనసెట్లువచ్చె? ఇంతకు పూనిన

దానవింకెంత చేయజాలవు? భటులారా! నేను సర్వసిద్ధముగా నున్నాను. బాలులార! మీరింతట సుమతికడ కతిత్వరితంబున జని నాయీదురవస్థ నాతనికిం దెలిపి యతిశీఘ్రంబున గొని రండు. పొండు.

బాలురు—(చిత్తము) ఆహా! గురుపుత్రి! యెంతటికఠినురాలవే? ఎంతటి కలుషహృదయవె? మహారాజుసుతునిపై నెట్టియాపద దెచ్చి పెట్టితివి? (నిష్క్రమింతురు)

పోలీ— మహారాజ్ గారు యికనడ్వండి.

మద— సీ. ప్రలసితసౌధాంత ♦ రంబులవిహరించు
నేనేలవచ్చితి ♦ నీయెడకును?
వచ్చితిబోమిత్ర ♦ వారంబు జేరక
నేకతంబిచ్చోట ♦ నేలయుంటి?
యుంటిబో గురుపుత్రి ♦ యొంటిమైననుగాంచి
మదనార్తి దేహంబు ♦ మరువనేల?
మరచెబోననుగాంచి ♦ మాటిమాటికిందాను
కామింపగానేల ♦ గలిగెనకట?
తే. గీ. ఆహహా! చోద్యంబు కలికాల ♦ మంగనలకు
సాహసంబొప్పు ననవిందు ♦ షడ్గుణంబు
అదియె నాకిప్పు డనుభూత ♦ మయ్యెనకట
ఎంతకార్యముజూపట్టె ♦ నేమిసేతు?

పోలీ— మీరు యేమిచెప్పండే యింత వస్తది అండీ. ముందు ముఖద్ద మా అంతావుండదిగా తెల్వదు? మాద్ది మామొఖంమీదకొట్టి నట్టు చేతులోయేసి మీతిప్పల్ మీరుపడండి. మేంవద్దు అనం అది తక్వాలయితే ఏంపరోజనం? మాకి మీరు బాగాచూస్తా

వుంటే మీకి మేం బచాయించుకుంటావస్తాం. లేకపోతే మీ పాట్లువుండది మాచేతిలో. (నిష్క్రమింతురు)

ద్వితీయరంగము.

సుమతిగృహము.

సుమ— నాప్రియమిత్రుని పుష్కరణీతీరంబున విడచి నే నతిశీఘ్రంబుగ వచ్చెదనని నింతదనుక దడయుచుంటిని. ఆహా యేమిది నా వామనేత్ర మేటికి ట్లదరుచున్నది. యింతలో నేమికీడు రానున్నదోగద?

బాలురు— (ప్రవేశము) కీర్తన- బేహాగ్- ఏకతాళము.
గారిగారి - పామగరీ - రీ - పామగరీ - గమగరిసా
సారసాక్ష-యోసుమతీ- యీ-తీరువింటె- విమలమతీ
పాసగారిసస - నీదనీదపా - ధధపప - మమమమపామగరీ
మారుబోలుమన - రాకుమారుడు- ధరబడె - వృడుక్షుముభాలతీ-ఈ
ససగగ - గగరిగ - పామగరీరీ - పామగరీరీరిగసా
ఒంటరి - గఅనటు- గుంటగట్టునా - ఆటలఆడుచుండంగా
పాసగారిసస - నీదనీదపా - దదపప - మమమమ - పామగరీ
వెంటనంటిభట- వర్గముచెర జే- ర్పుటకై ఇ- గొంంచు - జనంంగా
కటకటయేవిధిజూతుము - మనప్రియుకట్టాబాయగనాయె
నటకేగుదమికనాతనికీవిధి - చటులతరంబుగనాయె.
సుమతీ- త్వరపడుము.

సుమ— ఏమది బాలులార? ఏమి విపరీతములు బల్కుచున్నారు. భటులేమి రాసుతు నేకతంబున చెరజేర్పగొని చనుచున్నారు?

బాలు—గురుపుత్రి కనకవల్లి ని బలాత్కారముగ గవయ ప్రయత్నించిన నేరమునకై రాజభటులు చెఱశాలకుం గొంపోవుచుండ నిన్నతి త్వరితంబుగ గొనిరమ్మని మమ్ముబంచె.

సుమ—ఇపుడు రాకొమరుం డెచటనున్నాడు?

బాలు—రాజభటులచేజిక్కి రాజవీధి నిదెబోవుచున్నాడు.

సుమ—ఆహా! యేమి యీకాలవైపరీత్యము? ఎట్టి కర్ణకఠోరములగు వార్త విననాయె? ఇంక నేనిట క్షణమయిన నాలసింపజన దు. నాప్రియమిత్రునిగని నిజవార్తలరయువరకు నా చిత్తంబు కడు తత్తరించుచున్నయది. హా దైవమా! నాప్రాణమిత్రుని కెట్టి యాపద గల్పన జేసితివి?

సీ. పరమోపకారియై ♦ ప్రజలఁ బ్రోచునుగాని
కఠినభావము దాల్చి ♦ కసరబోడు
పరకాంతలనుమాత ♦ భంగిగన్గొనుగాని
కలనైన నన్యథా ♦ దలచబోడు
మృదువాక్యముల చేత ♦ హెచ్చరించునెగాని
పరుసంపుమాటలు ♦ బల్కబోడు
బీదసాదలగన్న ♦ ప్రేమజూపునెగాని
యెగ్గొనర్పగనాత్మ ♦ నెంచబోడు
తే. గీ. అఖిలజీవులదనవలె ♦ నరయుగాని
వ్యర్థముగ జీవహింసకు ♦ బాలుపడడు
అట్టి మారాజచంద్రున ♦ కెట్టిగతిని
గూర్చితివిదైవమా మది ♦ నోర్చలేక?

అట్టి మారాజసుతుం డిట్టి కలుషంబొనర్చెనన నెట్లునమ్మవచ్చు? అయిన నతనిం జేరువరకు కర్తవ్యంబూహింపజాల. (నిష్క్రమించును

తృతీయరంగము.

[మహేంద్రు నంతఃపురము- భార్య హేమావతి సహితుడై యుండును]

మహేం—వనితా? ఎంత చింతించిన నేమిఫలము? నేనెన్నియో తెన్నుల విచారించితిని. మించిన దానికి చింతిల్ల నేమిసార్థకము? తన సోదరికన్న నేమిటందక్కువగాని నాయువతీమణిని కన్నుగాన కట్లు గాసిల జేసిన నాతడు పుత్రుడగునే మఱిశత్రుండుగాక?

హేమ— కీర్తన- బేహాగ్- ఏకతాళము.

సా నిధపా - మమ ధా పా - మాగరీ - గమగమరిసా
నా ధఅఅ - ఇది యే టీ - వి ం ం ం - తఅఅఅఅఆ
మదాద -సగారిసా-నిదపాద - నీదపా -మామామ-దాధపా
ఏమీాయ-నెరూగనీ-సుపుహూని-పైనిటు -లీ మాయ- బన్నె నె
మాగారి - గమగమ గరిసా
బలుమాయ - దిఇఇఇట్టఅఆ

నాచిన్నిసూనునిపై నిట్టినిందెలమోపిన నే నెట్లు భరింపజాలుదును. యిదియంతయు నిక్కవంబని నమ్మితిరా? నాకు పుత్రభిక్ష యొసంగుడు. నాథా!

చ. చిరుతతనంబునుండి యర ♦ చేతుల జేర్చిన నిమ్మపండుగా
నరసియొకప్పుడైన విడ ♦ నాడుటకోర్వక ప్రేమబెంచి మీ
గురుడువచించినట్టి ప్రతి ♦ కూలపుపల్కులు నమ్మియానునః
కరమువధింపగా జనునె ♦ కన్న కుమారుడటంచు నెంచవే?

ప్రాణేశ్వరా! మీారైన మీాప్రియసూనుని సుగుణాలవాలుని నిట్టి లేనినిందలచే కడుబాధలిడుచుండ యెట్లు సహింపజాలుదురు. యెన్నియో తపంబులొనర్చి యెన్నియో దానధర్మంబు లాచరించి అపరిమితా

ర్ణనై యుప్పుకంటివలె గన్న నాకులభూషణుండిట్టి బాములబడుచుండ చూచి కన్నకడుపెట్లు సహించును? నాకులదీపమును నానోముఫలమును రావింపుమా! వాని క్షమింపుమా!

మహేం— ప్రాణసఖి ప్రారబ్ధకర్మ మనుభవింపక దీరునే? వానినోసటనారీతి వ్రాసియుండగనే నిట్టియిక్కట్టు సంప్రాప్తమయ్యె. నేనీవిషయంబుల నెరుగనిభంగి యుగ్గడించనేల? అయిన నేనిందు జేయగలదేమికలదు. కాగలయర్థంబులు న్యాయాధిపతులే ధర్మాధర్మంబు లరసి పాలింపగలరు. ఇకనాచింత మనసునకు దేకుము (నిష్క్రమించును)

హేమ—

తే. గీ॥ కుబుసమూడ్చినయహివలె ♦ కుపితుడగుచు
యీనిబెబ్బులిరొదసేయ ♦ బూనుపగది
కుపితమతిచేమహారాజు ♦ కొడుకునందు
యదయతనుబూనిధర్మంబు ♦ నరయరైరి.

ప్రాణనాథుండు నేనెంత వేడినను నాపలుకులాలించరైరి. ఇంక నాకు దిక్కెవ్వరు హా! కుమారా! సదయవిచారా!

హేమ—

ఉ॥ చక్కనివాడముద్దొలుకు ♦ చందమువాడనుబుద్ధిజూడనా
చక్కెరమేడరత్నఖని ♦ సద్గుణభూష కులప్రదీప ని
న్నెక్కడగాంతు నీవిధికి ♦ నెవ్వరిదూరుదురాకుమార ని
న్నక్కటికంబునన్గనుదయా ♦ స్వితులెవ్వరులేరెపుత్రకా?

హా! నాకుమారునిపాలిటి కకాలమృత్యువై యీగురుపుత్రి ఎట్టు దాపరించె పదినెలలుమోసి కనిపెంచి పెద్దవానింజేసి నీయద్దునుద్దు

జూచి సంతసించుచున్న నానింతసంబెల్లబోనడచి నన్నెట్టిచింతా సాగరంబునముంచితివే? నానుతునిపైనెట్టినిందలు మోపితివే! ఛీ! పాపీ! దుర్మతీ ఇట్టియసత్యంబులాడ నీనోరెట్లాడెను?

ఉ॥ తప్పులబన్ని నానుతుని ♦ దల్లడమందగజేసి తండ్రితో
జెప్పగనోరెటాడెనిది ♦ జెల్లునెగోముఖపుండరీకము
ట్లిప్పగిదిన్ ప్రపంచమున ♦ నెందరిప్రాణముదీయనెంతో నీ
జెప్పగరాదెమారియని ♦ చెల్వగుయవ్వనపూరుపాళికిన్.

శా॥ ఓసీ పాపముగట్టుకొంటివిగదే ♦ యోదుర్మతీదుష్టచారిత్రి నీ
యాసల్ నీటమునింగిపోనుకులటా ♦ యంకస్థితవ్యాళివై
గాసింబెట్టివధింపజూచితివెవర్ ♦ గానంగరాకుండనే
వాసిన్వన్నెనుగాల్చిసిగ్గుజెడగన్ ♦ వర్తింతురేపాపినీ?

హా! తనయ నెనెట్లుభరింతును? ఇంకనాసుతునాకు జూపువారెవ్వరు? తనయానీసుందర ముఖారవిందంబు జూడనైన నోచనైతినా? హా! కాలమహిమ! తనయా! కాలభటులమాడ్కి క్రూరభటులజేజిక్కి వెతల జెందు నాతనయునకడకు నను గొనిచను దయామతులెవ్వరును గల్గరా? హా! తనయా (నిష్క్రమించును.)

చతుర్థరంగము.

[రాజవీధి- మదనవిజయుడు- భటులిరుగడల పరివేష్టించియుందురు]

మద— కీర్తన- ఆనందభైరవి- ఏకతాళము.

ప. సనగామపామగా - గమా - గగమాపమగా॥రిసా
ఘనబాధకే ఏ ఏ - నికా - మనజాలలదై॥వమా

అ. సనగాగ - గమపా - గమా - గమపామగారిసా
మనమూన- తలఅ - పమూ - మానగజేయుమా

మాపాని - గారీసా - నీదామగామపా - మామా॰గ గమపా-
క్రూరాము- గాఅగా - నీరీతిభటులే - నేరామెరుంంంం
గమా- గమపామగాగ - గరిసా॥
గనీ - తరినన్ను బాధ - లిడడా॥ ఘన
తెలియగజాలనా-తలవిధివ్రాసెనో-కలికాలకృత్యమొ-లలనాగావించెనో

ఆహా! గురుపుత్రీ! నీయట్టి కఠినహృదయురా లెందైనంగలదా? నిరపరాధుల శిక్షింపజేసిన నీకేమిపుణ్యమువచ్చె. నిన్నే లయనవలయు. సుమతీ నీపలుకులాలించి నీవెంటవచ్చియుండిన నాకీ దురవస్థ గాకుండి యుండుగద. మిత్రమా! నీకేల యాకలిబాధించె? నన్నేలవీడిపోయితివి? ఇంతకును నాతలవ్రాత దప్పింప నేరితరము? లోకమున స్త్రీ లెంతకైన సాహసులనుట నాకిప్పు డనుభవంబునకొచ్చె. ఇట్టి ఘోరకలుషంబులాడిన నీకేమిలాభించనుండె? హాతండ్రీ! హాజననీ! క్షణమైన నన్నెడబాయుట కోర్వజాలని మీరేరీతి ననుబాసియుండనోపుదురు. ఇట్టి కొరగాని సుతుని గనినమూలమున మీకెట్టియిక్కట్టు సంప్రాప్తమయ్యె.

సీ. కటకట! నేనెంత ♦ గారియ పెట్టితో
భూసురోత్తములను ♦ పూర్వమందు
సాధులకెంతటి ♦ బాధగల్పించితో
సాధ్వీమణులనింద ♦ సల్పినానో
దేవార్చనలుమాన్పి ♦ గోవులహింసించి
భూసురమాన్యముల్ ♦ బుచ్చికొనితొ
తలిదండ్రియానతి ♦ దలగితినో లేక
దప్పిచరించితో ♦ ధర్మసరణి
తే. గీ. అడవిస్వేచ్ఛగవిహరించు ♦ నట్టికీర
శారికాదులజేర్చితో ♦ కారలందు

గాకయుండిన బురములు ♦ గాంచుసౌఖ్య
ముడిపిదైవంబు ఖైదులో ♦ నుంచగలడే?

హాతల్లీ! నా యీదురవస్థనుజూచి నీ వెట్లోర్చుకొందువు? ఈ భటుల యార్భాటంబులకు నాగుండె లవయుచున్నవే? వీరికి కరుణయన గనరాదాయె.

తే. గీ. వీరికడుపున దయయొక ♦ వీసమైన
కాగడల్ వేసి వెతకిన ♦ గానరాదు
శిలయొ లోహమొవీరల ♦ చిత్తమరయ
శత్రులైననునను గాంచి ♦ జాలిపడరె?

పంచమరంగము.

సుమతి— బేహాగ్- ఏకతాళము.

ప. సారీరి - పాధపా-పాదాద - నీధపా - మామామ - దామపా-
నాపాలి దైవమా-నామిత్రరత్నమా - నాపూర్ణ - చంద్రమా
మాగారి - గమగమ గరిసా॥
నాభాగ - ధపపప యమఅ॥
అ. గపాద - రీసస - నీదాపదనీధప - మామామ దామపా -
ఏకాంత - మునసీ - వెచటకేగితివొ - నాకామి తార్థమా -
మాగారి-గమగమ గరిస
నన్ గావ-రాఅఅ త్వరటట

కన్నతండ్రికైన - కరుణలేదాయెనా- యెన్నరానిబాధ- లేర్పడజేసెనా
ఏపాపిస్త్రీ సెని- యేపాపమొంచెను- పాపడనీకిట్టి- పాట్లురాజెల్లునే॥

ఆహా! ఎంతపాటుగల్గెను? నాప్రియమిత్రుని నొంటరిగవిడిచివచ్చిన క్షణకాలమున నెట్టి యుత్పాతముగల్గె? భళిర! యేమియీసాహ

సము? ఏమి యీవిశ్వాసము? చిన్ననాటగోలె పరాంగనల తనతల్లులకంటె నెక్కుడుగ భావించుచు కన్నెత్తియైన చూడ వెరచునట్టి మా కొమరునిపై నెట్టియమోఘమైన నిందమోపె? గురువరుం డెట్లువిశ్వసించె? స్వజనాభిమానమేరికైన తీరరానిదగుట నమ్మియుండబోలు. బాల్యమునుండి కన్నకుమారునికన్న మిన్నగ ప్రేమించుచున్న మాగురుండును దనపుత్రికయందలి మోహాతిశయంబున రాసుతుని సుగుణాతిశయంబులెల్ల గవ్వకుం గొరరానట్లుంచెగాబోలు? ఔరా కాలమహిమ! నేనొకక్షణకాల మాకలి కోర్వజాలకుండుటయు తటస్థించినందున కింతయాపదగలిగె. అయిన రాకుమారుని సమీపించి నదయుదుగాక.

(నిష్క్రమించును.)

మద—(ప్రవేశము భటు లిరుగడల వేచియుండ)

కీర్తన - నాదనామక్రియ - మిశ్రగతి - చాపుతాళము.

ప॥ సససా - రిగమా - పధపా - పమగా -మమగాగగరీ। గగరీరినిసా
కరుణా - కరనా - మొరగై-కొనరా-తరుణంబిదేసీ। శరణంటినిరా
అపరా-ధినినే - గానిక కృపనీ -విపుడీగతిగా - సిలజేయకునే
పగవా- డనురా-వగనొందగయో-ఖగవాహనన్ ।గనసమయమురా
వసుధా।వరనా।వశమేయఘమున్। యసమానసుధా । స్పదమాన్ను
[కొనన్

సుమతి--(ప్రవేశించును) (మదనుని కౌగలించుకొని)

కీర్తన । భైరవి । మిశ్రగతి । చాపుతాళము.

ప॥ పా గా మా । మగరీ - సరిగా । రిసనీదాపా । దనిసా
హా పా రా । మెఎశా । డిటుప్రా।అఅఆ ఆఆ । సెవగా
అ॥ గమపాప । నీధాపా
ఆయ్యోనిందెల । బడగా॥ హా॥

ససమామ । నీధాపా । మమపాధప । మాగరిస
ముదమూన । మాతోటి।మురియాడుచు । నాడెపటి
ససగాగ । గమపా । గమా । గాధాపామగా । గరిసా
వదనార । విం౦౦ । దమూ । వాడెనెయీ-ఈ । గఅతీ ॥హా॥
కనకపుమేడల।నయముదిరుగునీ।వినుపసంకెళ్ళతో।వీధులదిరుగగ॥

హా! ప్రియమిత్రమ! ఇదియేమి క్షణకాలమైన నిన్ను బాయక కంటిరెప్పవలె గాపాడుచున్న నాకేలదుర్బుద్ధిబుట్టె నిన్నేలవిడనాడి పోయితిని? నీకేలయిట్టియాపదగల్గె?

మద—సుమతీ! యేమిదెల్పుదును? నీవునన్నట్లువిడచినతోడనేగురుపుత్రి కనకవల్లిపుష్కరిణికి జలముకైవచ్చి నాపైనెంతోకనికరముగలదానివలె సంభాషింప దొడగి నాపైమోహంబున తన్నురతులం దేల్పుమన శివశివాయని తొలగివచ్చినందున కామెనాపైనలిగి నన్నింతకు దెచ్చినది. ఇంతకుమించి నేనేమియునెరుగ. ఇందుకాసూర్యచంద్రాదులేసాక్షి.

సుమ--ప్రాణమిత్రమ! నీవుచింతిల్లవలదు. లోకమున చెనటులగు స్త్రీలెంతకైన సాహసులు. చలపట్టి సాధింపగల్గిన నెట్టిబెట్టిదంపుపనులనైన జేయగలరు. ధర్మాధర్మంబులు ముందుగాదెలియుట దుర్లభంబుగాన ధర్మమే జయమను నార్యోక్తిని నమ్మి ధైర్యంబు వహింపుము.

మద--ప్రియమిత్రమా! నాప్రాణంబునకై నేనంతగా చింతిల్లనుగాని నా జననీ జనకులిట్టి కొరగానిసుతుని గనినందున కెంతయు వంతగుందుచుందురని వగచుచున్నాడ.

పోలీ--ఓహోహో! యేమండోయి పూరామాటలు అయిందే దోవలో

అంతా. యింకయెల్లండి ష్టేషన్ కాడ వచ్చాం మాపై సర్దార్లు చూస్తేమాకిమాట వస్తది. వెల్లండి.

సుమ--నిజమునిలకడమీద తెలియవచ్చును ధైర్యమువహింపుము.

పోలీ--యింకా ఏంతెలుస్తది ష్టేషన్ లోకి ఎల్తావుంటే? యింకపదండి అయ్యగారు.

సుమ--(నిష్క్రమించును)

పోలీ--(మదనుని జెయిల్ ఖానాలోనుంచి తలుపులు వేతురు)

మదనవిజయము.

తృతీయాంకము.

న్యాయసభ.

[జడ్జీ- అస్సెసర్లు - బెంచిక్లర్కు - జయంతరావు బి. యే., బి. యల్., విజయరావు బి. యే., బి. యల్., నందికేశ్వరశాస్త్రి, సాక్షులు జడ్జీ- ప్రవేశం. కోర్టులేచి కూర్చుందురు.]

బెంచిక్లర్కు--(చార్జిహాంశములు చదువును)

నేటికి సుమారు వారముదినములక్రిందట అనగా శ్రావణబహుళ అష్టమీ మంగళవారము వుదయము 9 ఘంటలవేళ ఫిర్యాది భార్యఅయిన కనకవల్లి చంద్రపుష్కరణికి నీటికిబోవుచుండగా ఆగుంటగట్టునకు ఆడుకొను నెపమున నదివరకే వచ్చియున్న నీవుకనకవల్లిని వెనుకటి బాల్యపుస్నేహమునను చనువునను నామెను బలవంతముగా అడ్డగించి పైబడ ప్రయత్నించి నీమెడనున్న పచ్చలపతకము వలదన్నకొలది పైవైచి, ఆమె యెన్నివిధముల బ్రతిమాలినను వినక భంగపరచ ప్రయత్నించినటుల నీమీద పిర్యాదు రాబడినది. నీవట్లు నేరమును చేసియుంటివా?

మద--(బోనులో పోలీసుల మధ్యవుండి) రామ రామ నేనిట్టినేరమును జేసియుండలేదు.

బెంచి- (యిద్దరు అసెసర్లను పిలుచును) 1. భూపతిరావుగారు-పూనమల్లి
2. గురులింగంగారు-చీంబోతుల

(ఇద్దరువచ్చి అసెసర్లస్థానమున కూర్చుందురు)

జయం- ఈరాచకుమారుడు గురుపుత్రియైన కనకవల్లియను ఫిర్యాది భార్యను బలవంతమున చెరచ ప్రయత్నించినట్లు నేరము మోపబడినది. ఇట్లు ప్రయత్నించుచుండగా చూచిన సాక్ష్యమిపుడు విచారింపబడును. అందు మొదటిసాక్షి వైజయంతుల నందికేశ్వరశాస్త్రి (అసెసర్లకు వినుపించును)

ఆర్డర్లి-అరే నందిశాస్త్రిలుఁ-నందిశాస్త్రిలు - అరే నందిశాస్త్రిలు.

నంది—హా హ హాజర్ - హాహాజర్ - హాహాజర్ (వచ్చి జయంతుని ప్రక్కన వణకుచునిల్చి) నానానాకు గొగొగొప్ప అఅఅన్యాయం జజజరిగింది. మహామహాప్రభో ఏఏలినవారు పాపాలించవలె. (ఏడ్చును)

జడ్జి—నిశ్శబ్దము.

నంది—(నోరుమూసుకుని - గడగడ వణకుచుండును)

బెంచి-మీతండ్రి పేరు?

నంది-మా మా మాతండ్రి పేపేరు మామాధవ దీదీక్షితులలంలంచారు

బెంచి.కులం

నంది—బ్రాబ్రా హ్మాలం

బెంచి-కాపురం

నంది—మ మ మహా దేదేవపురం

బెంచి-వయస్సు

నంది—పపపగులు చుక్కలు పొపొడిచిన నన్నప్పటికి పపపది యేయేండ్లు వావాణ్నిట. మామా అఅమ్మ మామా నానాయన అఅను

కొంగా జ్ఞాపకం. యియిప్పటికి యెయెన్నో లెలెఖ్ఖ రారారాదు.

బెంచి-నీవన్ను ఎంత స్పష్టముగా చెప్పు.

నంది—(గడగడ వడకుచు ఏడ్చుచు) మమహా రారాజా నానాకు తెతెలియదు. మామా నాయన రారావలసినదే నెనేనెన్నడూ కచీచీరులలోకి రారాలేదు మహారారాజా.

జయం-నీకు వయస్సు సుమారు 25 వుండునా? సరిగా ఆలోచించి చెప్పు భయమేల?

నం—చిచిచిన్నవాణ్ని మహాహరారాజా నిన్నమొన్నటివాణ్ని అఅన్ని యేళ్ళు లేలేవు మహారారాజా అఅఅరవై యియుంచచవి.

జయం-ఏమి? చక్కగా ఆలోచించిచెప్పు అంత తొందరయేమి?

నంది—చేచేతియేళ్ళు కాకాలివేళ్ళు అఅన్నీ కకలిసి నన్ని యేండ్లు వువున్నవి మహారారాజా.

జయం-యిరువైయేండ్లా?

నం - అఅఅఅదే అన్నే అన్నే.

బెంచి- (ఇరువదిఅని వ్రాసుకొనును) యేమిజీవనము?

నంది—బ్రాబ్రాబ్రాహ్మణార్థాలు షోషోడశాలు సంసంభావనలు.

(సభికులందరు నవ్వుదురు)

జడ్జి—జయంతరావుగారు మీవాది విశేష ప్రజ్ఞావంతుడుగా గానబడుచున్నాడు. (చిరునవ్వు నభినయించును)

జయం.మహాప్రభో యిదివర కెన్నండును న్యాయసభలలోనికి వచ్చియుండని హేతువునను అమాయకపు ప్రవృత్తిగలవాడగుటను ఇట్లు భయపడు చున్నవాడు. చిన్ననాటనుండి యతిగారాబంబున బెరిగి నేటికిట్టి సభామధ్యంబున తనభార్య కీనిందితుడొనరించిన

మానభంగమును వెల్లడించ లజ్జించుచు నిట్లు శంకించుచున్న వాడు.

బెంచి—ప్రమాణము చెయ్యి. దేవునిఎదుట

నంది—దేవునియెదుట.

బెంచి—అంతా నిజము చెప్పుతాను. అబద్ధం చెప్పను.

నంది—అఅంతా నినిజం చెచెప్పుతాను. అఅబద్ధము చెచెప్పను.

జయం-కనకవల్లి నీకేమవును? ఆమె నీతో యేమి చెప్పినది?

నంది—నానా భాభార్యా నీనీట్కై చంచంద్ర పుపుష్కరణికి వెవెళ్ళుతుంటే యీయీ దుదుర్మార్గుడు దాదారి కకడ్డము వవచ్చి కాకాని మాటలాలాడి యెయేమి చెచెప్పుదును పైపైబడవచ్చి ఎంత బ్రబ్రతిమాలినా వినక మానభంగ మొమొనర్ప ప్రయత్నించి వవలదన్న కొలది తన హహారమును దాదానిపై బడ వైవైచి మాయింయింటి దాదాన్ని నానాహింస పెపెట్టుచుండేసమయానికి దాదాని కేకేకలువిని దాదాని పాపాలిటి దేదేవుడు వావాలె యీ పొపోలీసుజవావాను నుమరే తితిరువెంగళా చాచార్లు నుమరే మావావాళ్ళ వివిస్సమ్మ వెంక టేటేశ్వర్లు వావాళ్ళ తతల్లికడుపు చచల్లంగా వవర్ధిల్ల, వావాళ్ళు రారారాగానె యీయీ దుదుర్మార్గుడు పపరుగెత్తి పొపోయినాడు ఆహహారము క్రింది కోకోర్టులో దాదాఖలు చేచేశా పొపోలీసువారు నాదగ్గిరనుంచి పుపుచ్చుకున్నారు. (ముద్దాయివంక చూచి) చూచూస్తున్నా న్నాడు గుగుడ్లు పెట్టుకొని శిశిగ్గులేలేక. వీవీణ్ని యెయేమి చెచేసినా పపాపం లేలేదు. దుదుర్మార్గుడు నానా కొంకొంప ముంముంచాడు ముముచ్చు.(గుడ్లువురుమును)

విజయ-ఈనేరమెక్కడ యెప్పుడుజరిగినట్లు నీభార్య నీతో చెప్పినది?

నంది—పుపుష్కరణిదగ్గిర రోరోడ్డుప్రక్కన తోతోటసమీపమున పుపుదయం తొతొమ్మిది గంటలలప్పుడు పపట్టపగలు వీవీడికిభభయం ఎట్లా లేలేకపోయిందో? వావాడి మమదం వావాడు తింటున్నాడు. వీవీడిగుడ్లు తితియ్య పొపొగురు యింయింకా అఅణగలా.

విజ—ఆత్రోవను జనులు నడుచుచున్నట్లు చెప్పినదా?

నం—చెచెప్పింది యీయీనలుగురున్న యింకా కొకొంతమందివుపుండిరట. మానభంగమున నిస్పృహచేత తక్కన వావారిని గుగుర్తించజాలనని చెచెప్పిననది. యింకానయం అఅది కాబట్టి వీవీడి చేచేతులోనుంచి తతప్పించుకొని రారాకలిగింది. నానాకు మమళ్ళీ కళ్ళకు అగుపడినది వీడు చేచేసినపనికి భాభావిలోనో. చెరోకానో పపడవలెననుకొని మళ్ళా నెనేను జ్ఞాపకంవచ్చి గిరుక్కునతిరిగి వవచ్చింది అఆతీరుగా పుపుష్కరణిలో పపడితే నానాగతి యెయేమికావలసినది? (ఆ అని ఏడ్చును.)

జయం-పోలీసుజవాన్ నె 265 రు జమాలమ్మదు.

ఆర్డర్లి—అరెజమాలమ్మద్ అరెజమాలమ్మద్ అరేజమాలమ్మద్.

పోలీసు-హాజర్ హాజర్ హాజర్. (సల్యూట్ చేసి నిలుచును)

బెంచి—తండ్రిపేరు?

పోలీసు-సయ్యాద్ జాఫరమ్మదు

బెంచి—కులం

పోలీసు-సయ్యాద్ ముసల్మాన్

బెంచి—వయస్సు.

పోలీసు-అనుకోటం నాకి 45 సంవచ్ఛరములు.

బెంచి—అసలు కాపురం?

పోలీసు-అసలుమాది కాపురం బెల్లంకొండ.

జెంచి—వృత్తి?

పోలీసు-పోలీసు సర్కార్ నవుకరీ.

జెంచి—ప్రమాణముచెయ్యి. దేవునియెదుట అంతా నిజముచెప్పుతాను?

పోలీసు-దేవునిఎదుట నాసత్తెపరమాణంగా అంతా నిజము చెప్తానూ?

బెంచి—అబద్ధం చెప్పను.

పోలీసు-అబద్ధం చెప్పనూ?

జయం-నీకు యీనెల 11 వ తారీఖు వుదయం 9 ఘంటలవేళ నీ వేబీటుల్లోయుంటివి?

పోలీసు-భామ్మణ అగ్గరారం పుష్కరణీకాడ నాబీట్.

జయం-అచ్చట నీ వేమిచూచితివి?

పోలీసు-మహారాజ్ నాదిబీట్ నె 4 రు బామ్మణ అగ్గరారం పుష్కరణీకాడనుంచి నడిబజార్ దాకావుండది పైబీట్ చూస్కుంటా పుస్కరణీకాడికి వచ్చేటాలకి కనకవల్లి అమ్మగారు అంట ఆమెగారికి యీముద్దాయి పట్కోని అక్కడ గుబురుగా చెట్లువుండది అక్కడికి లాక్కోని యెల్లాల అనివుండాడు యీముద్దాయి ఆమెగారి చెయిపట్కోని లాగెతానికి దగ్గరవచ్చి సతాయిస్తావుండంగా చూస్కుంటావుండాను.

జయం-తర్వాత యేమిజరిగినది?

పోలీసు-యేమివుండది? అమ్మగారు అరుస్తావుండారు నేను యెల్లేతాలకి ఒకనంబిఆయన ఒక బోడియమ్మగారు యింకోఅయన అక్కడనే వుండారు బోడియమ్మగారు. పోలీసుసాయిబూ అన్యాలం జరుగుతావుండది యెల్లి యిడిపిచ్చు సాయిబు అని నాకిచెప్పారు నేను యెల్లెతాల్కి నాకి గుర్ చెప్పి పైనపడేతానికి వచ్చి రాయి

తీస్కోని మాపైన యేసేతాల్కి దానికి బచాయిచ్చుకునేయాలకి ధవుడాయిచ్చారు.

జయం-కనకవల్లి అప్పుడు నీచేతికి యేమియిచ్చినది? ఈనేర మార్జున నీడైరీలో కలదా?

పోలీసు-అమ్మగారు నాచేతికి పత్కంకి యిచ్చారు. యీనేరం మాడైరీలో తచ్చనం రాస్కోని ఠేసర్కాడ దాఖలు చేపిచ్చాం.

జయం-ఆడైరీ యేది?

పోలీసు-(డయిరీనిచ్చును)

విజయ-నీవు ప్రథమములో యీముద్దాయి యేమిచేయుచుండగా చూచినావు?

పోలీసు-యేమిచూశాంఅంటే అంతా చూస్కున్నాం చెప్తావుండానుగా అండి. ఆయనమీద మాకి అబద్ధం చెప్పెతానికి మాకి యేంపట్టింది? మేము ఆమె చెయిపట్టి లాగ్తావుండగాచూశాము ఆపైన ఘరిచ్చుకోవాదుఅండి లేకపోతే యీపత్కం మాచేతులోకి యెట్లావస్తదిఅండి? దీని కేంచెప్తారు? అప్పుడే యెల్లి యిన్స్పెక్టర్ గారికి దాఖల్ చేశాం.

విజయ-ఇదివరకు లోగడ యెన్నడైన యీముద్దాయిని చూచియున్నావా?

పోలీసు-ఆయన శికార్కి యెల్తావుంటేదూరంగావుండిచూస్తానేవుంటాం

విజయ-నీవు యీనేరమును వెల్లడిచేయకుండునని నూరురూపాయిలు బహుమతిగా అడిగియుండలేదా?

పోలీసు-అరెతోబా తోబా మేం సాచ్చంగావుండాముఅని మామీద బనాయిచ్చి చెప్తావుండారుగాని మెం ముద్దాయికి సూడలేదు.

విజయ-(డైరీని బెంచిక్లర్కువద్దనుంచి అడిగిపుచ్చుకొనును)

బెంచి—(యిచ్చును)

విజయ-(డైరీని పరిశీలించిచూచి) నీడైరీలో కనకవల్లి పచ్చలపతకమును నీచేతికిచ్చినట్టుగాని నీకుచూపించినట్టుగాని వ్రాసినావా?

పోలీసు-(తనలో) అరెఅల్లా గిరఫ్దారిలో వచ్చాం కొంపమున్గిందిశా నాయన? నాకిభలే ప్రశ్నతల్గిచ్చాడు నాకు సద్వువచ్చియుంటే యీపాటికి యిన్స్పెక్టరు అయివుండును నాతెల్వికి? మానసీబ్ లో మాకి రాతలేదుగాంగ యీజవాబ్లోనే పడి కొట్కుంటా వుండామ్ సైద్ యిస్మాల్ చేత డైరీ రాపిచ్చాం అరెతోబా వాడు రాపిచ్చాడులేదు మాకి తెల్వదు. యిప్పుడుయేంచెప్పాల?

జయం-సదుత్తర మీయవేల?

పోలీసు-అంతా అందులోనే రాపిచ్చి వుండదిగాఅండి.

విజయ-ఈడయిరీయందు పచ్చలపతకమును కనకవల్లి తనచేతి కిచ్చి నట్లు వ్రాసియుండలేదని న్యాయాధిపతులకు విన్నవించుచు న్నాను. (న్యాయాధిపతులకు డయిరీచూపును)

నీవు యిదివరకు అబద్ధముకేసు కల్పించినందుకు మూడుమాస ములు సస్పెండు కాలేదా?

పోలీసు-(ఆలోచించి) యిప్పుడు యెక్కడసస్పెంటుఅయిందినాకి? అయి నది, లేదు. అదిమామీదబనాయిచ్చి మాకి షేక్ శిలార్ నె232 రుకిభిసరిపడక నామీద కేసుబనాయిస్తే తర్వాత పిల్లలకడ్పు సల్వాన బచాయించుకున్నాముగా అండి.

జయం-తిరువెంగళాచారిని పిలు.

పోలీసు-(శల్యూట్ చేసి బోనుదిరుగును) (తనలో) మామీంద భారం వదిలిచ్చుకున్నాము పీడరు నాకి సతాయిచ్చాల అని సూశాడు గాని మెం ఏసుమంటిబీంజ్?

ఆర్డర్లి-ఆరేతిరువెంగళం ఆసార్లు అరే తిరువెంగళం ఆసార్లు.

తిరువెం-హాజరు హాజరు హాజరు. రామానుజ రామానుజ.

బెంచి—తండ్రిపేరు - యింటిపేరు?

తిరువెం-రామానుజాచార్లు - వుళక్కి.

బెంచి—కులం?

తిరువెం-వైఖానసులము.

బెంచి—వయస్సు?

తిరువెం-యాబై.

బెంచి—నివాసము?

తిరువెం-మహాదేవపురం.

బెంచి—ప్రమాణముచెయ్యి, దేవునియెదుట అంతా నిజంచెపుతాను. అబద్ధంచెప్పను.

తిరువెం- దేవునియెదుట అంతా నిజంచెప్పుతాను అబద్ధం చెప్పను. రామానుజ రామానుజ.

జయం—ఈనందికేశ్వరశాస్త్రి భార్యను యిదివరకు వారందినములక్రిందట యెక్కడయేవిధముగా చూచినావు? నీకుతెలిసినదంతయు జెప్పుము.

తిరువెం—రామానుజ. వారందినములక్రిందట నేను చంద్రపుష్కరిణికి బిందెదీర్థముకై ఆనాడుకోవిలలో ఆళ్వారి తిరునక్షత్రముగుట అయిదారు ఘడియలప్రొద్దెక్కి వుదయముసత్వరగా వుళికాపుచె య్యవలయునని పుష్కరిణికివెళ్ళుచున్నాను. అక్కడపూలతోట దగ్గర యీనందికేశ్వర్ల భార్య కనకవల్లి అనేఆమెను చెయ్యిపట్టు కుని బలవంతముగా రానన్న కొలది యీచిన్నవాడు లాక్కొని పోవుచుండగా చూచినాను. బిందెచేతులోవున్నది. ఆమె అ య్యో అయ్యో అని అరుస్తున్నది. నాకెందుకని వెళ్ళుచు

న్నాను యింతలోయీజనాన్ సాహేబు మరికొందరు వచ్చినారు.

జయం—నీవెంతశిస్తు సర్కారుకు చెల్లింతువు.

తిరువెం—నేనాఅండి వందరూపాయలు చెల్లిస్తాను.

విజయ—నీవుమహేంద్రనగర చెన్నకేశ్వరస్వామి దేవాలయములో స్వామినగలు అప్పణాచారి దొంగిలించిన నేరములో నీవుపోలీసు వారితరఫున సాక్ష్యముగా వచ్చినావుకాదూ?

తిరువెం--వచ్చినాను లేదు లేదు నేనుకాదు.

విజయ--నీవు నిందితుని అపుడుమాట్లాడించినావా?

తిరువెం-- నేనుమాట్లాడించలేదు కనకమ్మమట్టుకు అరిచింది ఈయనచేసినపని ఆరోజు బహుఅన్యాయమే రాజకొడుకని యెవరూ అనలేకపోయినారు చాలాదుండగపు పనిచేసినాడు

విజయ--నీవు తెలతస్కరుడవుకావా?

తిరువెం--రామానుజ యిందుకునేనేమి శెలవియ్యగలను?

జయం--చెన్నకేశ్వరస్వామి దేవాలయములో నీపేరుగల తిరువెంగళాచారి యింకొకడున్నాడుగద?

తిరువెం--ఆ ఆ ఉన్నాడుమరచితి ఆతిరువెంగళమే పోలీసువారితరఫున సాక్ష్యమిచ్చినది.

జడ్జి--నీవుచెల్లించుశిస్తు స్వామితాలూకు నౌకరీ యీనామా? లేకనీస్వంతభూములా?

తిరువెం--మహాప్రభో స్వామితాలూకుకొంత నాభూమిలోకలిసి అంతా చెల్లిస్తూవున్నాను.

జయం--వెంకటేశ్వరశాస్త్రిని పిలు.

ఆర్డర్లి--అరేవెంకటశాస్త్రి అరేవెంకటశాస్త్రి అరేవెంకటశాస్త్రి

బెంచి--తండ్రిపేరు-యింటిపేరు.

వెంకటే--త్రివిక్రమజోశ్యులు- జోశ్యులవారు.

బెంచి-- కులం- వెంకటే- బ్రాహ్మణతెలఘాణ్యం.

బెంచి- వయస్సు- వెంకటే-ముప్పది

బెంచి- నివాసం- వెంకటే- శంకరపురం హాల్ మకాం మహేంద్రనగరం

బెంచి-వృత్తి- వెంకటే--పౌరోహితం

బెంచి--ప్రమాణము చెయ్యి దేవునియెదుట అంతానిజముచెప్పుతాను అబద్ధంచెప్పను.

వెంకటే-- దేవునియెదుట అంతానిజముచెప్పుతాను. అబద్ధంచెప్పను

జయం--నీవు యీనిందితుని వారముదినములక్రిందట యెచ్చటయినను చూచినావా? యేస్తితిలోనుండగాజూచితివి?

వెంకటే--నేనువారముదినములక్రిందట చంద్రపుష్కరణికి వుదయము అయిదారుగడియల ప్రొద్దెక్కి స్నానమునకై వెళ్ళివచ్చుచుండగాయీనిందితుడు కనకమ్మను చెయిబట్టుకునిబలాత్కారముగాచెట్లచాటుకు లాక్కొని వెళ్ళుచుండగా చూచినాను. ఆమెఅరుస్తున్నది రాజకుమారుడని నేనుయేమీ అనలేకపోయినాను. ఇంతలోపోలీసుసాహేబు యింకాకొందరు వచ్చినారు. నాకువారమునకు ప్రొద్దానని నేనువెళ్ళినాను.

విజయ--నీవువిద్వాన్ రంజక శాస్త్రివారివద్ద శాస్త్రంచదువుకున్నావుగద?

వెంక-చదువుకున్నాను. ఇప్పుడు లేదు.

విజయ-నీవిప్పుడు వారియింట్లోనే వుంటున్నావుగద?

వెంక--లేదు. అన్నసత్రేములో పురాణంచెప్పుచున్నాను. వారములవల్ల జీవనంచేస్తున్నాను. కానివారియింటనుండుట లేదు.

విజయ--నేరముజరిగినస్థలమందు యీవాలసుసాహేబునుగాకయింకెవరినిచూచినావు?

వెంకటే--ఇంకాకొంతమంది వున్నారు. వారుయెవరో నేనుయెఱుగను. సాహేబువద్ద తిరువెంగళాచార్లు వేణుగోపాలస్వామి అర్చకుడు వున్నాడు. విస్సమ్మఅనేఆమెకూడా అక్కడవున్నది.

జయం--అవధానంవిస్సమ్మనుపిలు.

ఆర్డర్లి--విస్సమ్మ అగే విస్సమ్మ అగే విస్సమ్మ.

విస్స--ఆశెమ్మ పిలుస్తున్నారే మాయాయన పోయి మూడునెలలు అయినాకాలేదు యింతలోనే నాకీప్రారబ్ధమేమిటి యీకోర్టులేమి యీసాక్ష్యాలేమి వారిపేరు పెళ్ళినాడైనా చెప్పియెరుగను

బెంచి——మీయింటిపేరు.

విస్స—నాయనా మాయింటిపేరా? అత్తింటిపేరా? పుట్టింటిపేరా?

బెంచి——అత్తింటిపేరే.

విస్స——నాయనా నాబిడ్డంటివాడవుగనుక చెప్పుచున్నాను. పుట్టింటిపేరు పిడుగువారు అత్తింటిపేరు అవధానంవారు. పిడుగువారు ఆడబడుచును అవధానంవారికోడలిని. నాయనా! కాబట్టే యీయీడుకే యీరాతవ్రాసింది.

బెంచి--మీభర్తపేరు.

విస్స--ఆసెమ్మ నాశిగ్గుచితకా వారిపేరు నేనెట్లాచెప్పుదునే? చెంపకుచారెడుకండ్లు పసినిమ్మపండువంటిచాయ ఆపట్టుదోవతులు ఆపింజెకట్టు ఆరుద్రాక్షతావళాలు ఆవిభూతిరేఖలు దాల్చి వసెవసే అంచూ నేనెక్కడికిపోతే అక్కడికల్లా వసే విస్సీ విస్సీ అంచూ నిముషంయేమారి వుండేవారుకాదు ఏమిబ్రతుకు నాయనా మొండిబ్రతుకు. (దుఃఖముతో వూరకుండును)

బెంచి—మీభర్తగారిపేరు చెప్పండి

విస్సమ్మ--నాయనా నాబిడ్డంటివాడవు నాదువివాహకాలమందు అత్తఆడబిడ్డలు తోడికోడండ్లు ముచ్చటకు పోరి వారిపేరుచెప్పించారు ఆనాడు అవుపోసనకాలమందు యిరుగుఅమ్మ పొరుగుఅమ్మ విస్సీ విస్సీ మీఆయనపేరేమె అని విస్సినోట దానిఆయనపేరు చెప్పుతుంటే ముచ్చటగా వుంటుందని పదేశిసార్లు చెప్పించేవారు నాటికినేడు నాయనా తిరిగీ వారిపేరు ముచ్చటలన్నీ ముక్కలయి పోయెగదా నాయనా ఆయననాకు మరేమీ పరాయివారు కారు వేలిడిచిన మేనత్తకొడుకు బ్రతికియున్నన్నాళ్ళు ఫలాని వారుకావద్దా అనిపించుకున్నారు నాయనా. సింహాద్రిస్వామి పేరునాయనాపైన యజ్ఞంవకటిచేసిరిగా. ఆబ్రతికియున్న రెండురోజులు యేమిపేరు సోమీ సోమీ అనుకుంచూ (అనియేడ్చును).

బెంచి—సింహాద్రిస్వామి అప్పడు మీభర్తగాగిపేరు అప్పయ్యగారు యజ్ఞముజేసినందున అప్పయ్యసోమయాజులగారనియా?

విస్స—అదే నాయనా మనకు అచ్చిరాదంటెవినక చేసినతర్వాతనే నాకీగతి వ్రాసిందినాయనా.

బెంచి—వయస్సు.

విస్స—ఆయ్యో నాయనా చిన్నవయస్సుననే. కాపురంచిచ్చుపెట్టిపోయినారు వారునాయన. యెన్నోయేండ్ళుబ్రతికిందాకా యెక్కడిది నాయనా. దేవుడువూర్చలేక పోయినాడు నానోటమట్టికొట్టిపోయినారునాయనా.

బెంచి—మీభర్తగారి వయస్సుగాదు మీవయస్సెంత.

విస్స——నాకుమట్టుక్కెన్ని యేండ్లువున్నవిరా నాయనా. నేటికీరాత రా

యబట్టికాని నాకువడసారం బందరుగాలివానకు 10 యేండ్లపసి కూనను.

బెంచి—జీవనం యేమిమీకు?

విస్స—ఆయన వున్నన్నాళ్ళుము త్తైదకన్నా పిలుస్తుండేవారు ఆయన బ్రాహ్మడికి నేనుము త్తైదకు. పొట్టకూ బట్టకూసుఖంగా జరుగుతుండేది. యీరాత వ్రాసినతరువాత పొట్టకు జరక్క పూటకూళ్ళేగా నాయనా. అందుకులోబడ్డా తిని యెగవేసి పొయ్యేవాళ్లు. వాళ్లమూలముగా కొంపగుల్ల చేసుకుని యెపాట్లుపడ్డా పొట్టగడువక యీపోలీసువాడి బాధకుపడలేక నాఅవస్థఅడుగుతావునాయన.

బెంచి—నివాసము?

విస్స—యెక్కడపుట్టితేనేమి యెక్కడపెరిగితేనేమి నేటికి యీవూరేగతి ఆయెగా నాయనా. యెంతబాగాబ్రతికితేనేమి ఎంతబలగం వుంటేనేమి పుట్టింట నన్నుకట్టుకపోయినంత మందివున్నారే అక్కడపడిచావక యిక్కడ యీవూళ్ళోనాకు వ్రాసివున్నది నాయనా

బెంచి—ప్రమాణముచెయ్యండి. దేవునియెదుట అంతానిజము చెప్పుతాను అబద్ధముచెప్పను.

విస్స—దేవునియెదుట అంతానిజమే చెప్పుతానాయనా అంత అబద్ధం చెప్పిందాకా యేమిరాతవ్రాసిందిరానాయనా. నామంచికాలం నాడు ఆయజ్ఞశాలలో అధ్వర్యులు హోతలు చుట్టాలుపక్కాలుఅశేషజనంవుండగా అగ్నితరుస్తూ అగ్నిపడకపోదే అంతానా జీవానికిపడి సోమిదేవమ్మ నిజంచెప్పితేగాని అగ్నిబడదంటే నా కెందుకీ పాపమనిచేసిన పాపముచెప్పితే పోతుందని వున్నదివున్నట్టు చెప్పినతర్వాత ఆయింతఅగ్నిహోత్రుడు అనుగ్రహిం

చినాడు నాయనా. అప్పుడేఅబద్ధమాడలేదు. పుట్టినాలుగుచేరులు తెగి ముచ్చటలన్నీ ముక్కలైయున్న యిప్పుడు అబద్ధమాడిందాకా యేమివచ్చిందిరానాయన?

యం—గడచినమంగళవారము వుదయమున నీవున్ను నందికేశ్వర శాస్త్రులగా భార్యకనకవల్లి అనేఆమె మీరుభయులుకలిసి చంద్రపుష్కరణికి నీటికిపోయియుంటిరా?

స్స—మననందయ్యా అంటామలేమేము. వాడిభార్యా కనికా? అవును యిద్దరం తోడుగావెళ్ళుదాముఅనుకొని వెళ్లినట్టేజ్ఞాపకం.

యం—అక్కడ యేమిజరిగినది?

స్స—నేను ఆచిన్నదికలిసి తోడుగా ఆమాట యీమాట ఆడుకుంచూపోచున్నాము. యింతలోకేదానికింటికాడి దానిమొగుడి సొనఅంతావూరికే అసెమ్మ వొకముచ్చట యెరగడు వొకసరసం యెరగడు వొకమాట యెరుగడు మందలింపెరుగడు వొకనీటెరుగడు వకపాటెరుగడు వొకకట్టెరుగడు వకబొట్టెరుగడు వొకముద్దెరుగడు అద్దెరుగడు నాకెక్కడదాపరమా యెనోయీమొగుడు. నాచేసుకున్నపూజ అట్లాంటిదికాబట్టి నాకు అట్లాంటివాడు దాపరమయినాడు. లోకములో యెవరిమొగుళ్ళనుచూచినాముచ్చటవేస్తుంది నేనేమి యీమగనితో సుఖపడుచున్నానని యీకాపరంమంటపెట్టేది. ఆశెమ్మ యీమొండిబ్రతుకు బ్రతికేమి చచ్చేమి అనివూరికే వలపోస్తూవుంటే నాకేజాలివేసి కాస్తసేపు మా ఆయన బ్రతికియున్నప్పుడు వారుయిట్లాఅనేవారు, అట్లానేవారు అని ఆడదానిబ్రతుకు అసెమ్మ మొగుడుచక్కనివాడు మంచివాడుకాకపోతే అశెమ్మనీవన్నట్లు చచ్చిందేమేలు అనినేను కండ్లనీళ్ళుపెట్టితే అదిపసికట్టై అమొగణ్ని తలుచుకుని, చచ్చిన

మొగుణ్ని తలుచుకునినేను, బ్రతికియున్న దానిమొగుణ్ని త లుచుకొంటూ ఇంతసేపుయేడ్చి పుష్కరిణి కాడికివచ్చినాము. అక్కడయీచిన్నవాడు వొంటరిగాకూర్చుని యున్నాడు అశెమ్మ నాకాలిలో ముల్లుగుచ్చుకున్నది ముల్లుతీసుకుని వస్తానువుండుమంటె అమ్మానాకు యింటికాడ కచ్చేరికిపొయ్యేవాళ్ళు కోర్టుసాక్ష్యాలకు పొయ్యేవారువున్నారు నేను వెళ్ళవలెనని చెప్పి నేను నీళ్ళుముంచుకుని మళ్ళీవకగడియలో మళ్ళవస్తుండగాగుంపులుగూడియున్నారు కనకమ్మ అరుస్తున్నది. యీపోలీసు సాహెబు యింకాచాలమంది అక్కడవున్నారు పాపంపుణ్యం దైవానికే తెలియవలె. అంతటనేను యింటికివచ్చినాను.

జయం—నీవుమరలవచ్చునప్పుడు ఈనిందితుడును కనకవల్లియును అచ్చటనేవున్నారా?

విస్స—అక్కడనే వున్నారు నాయనా నేనుగుడ్డలు వుతుక్కుని స్నానంచేసి నీళ్ళుముంచుకుని సూర్యుడికి అర్ఘ్యంవిడిచి మాఆయనగారు చెప్పిపోయినమంత్రం చదువుకుంచూ వచ్చేటప్పటికి చాలాఆలస్యమైనది అంతవరకూ అక్కడనే వున్నారు నేనుచూచినాను.

జయం—మరలవచ్చునప్పుడు కనకవల్లిని మాట్లాడించినావా?

విస్స—నేనుమాట్లాడించలేదు మావారు పోయినతరువాత యింతగురూపదేశము అయినాను మడితో స్నానంచేసి నేను యెవరితో మాట్లాడను సైగలేగానిమాట్లాడను ఎల్లకాలం చిన్నతనపు చేష్టలుంచవి? నాయనా యిప్పుడు మడి ఆచారం నిష్ట యెక్కువ అయినది అందుకు ఆగుంపులోకిపోతె మైలపడుచానని వెళ్ళలేదు. మాట్లాడించలేదు. మాయింట్లోనైనా నిష్టగావుంచాగాని

అల్లరి చిల్లర వాళ్ళను నేటికి పూటకూళ్ళకు లోబడ్డాగదా అని యింటికి చేరనిస్తానా? నాయింటికిభోజనానికి వచ్చేవాళ్ళంతా గొప్పవాళ్ళుపెద్ద యుద్యోగస్తులు అంతాపెద్దజీతాలవాళ్ళె మంచినిష్టపరులుగాని వ్యర్థులుగారు.

బెంచి—(క్రిందిన్యాయసభలో ముద్దాయివగునీవు వ్రాయించిన వాఙ్మూలము) పిర్యాది భార్యాకనకవల్లిని నీవుబలవంతముగా చెరచప్రయత్నించినట్టు నీమీదకాబడ్డ పిర్యాదు విన్నావుగద నీవునేరము చేసితివా?

మద—నేనుయీనేరమునుచేసియుండలేదు.

బెంచి—నీవుయీనేరమునుజరిగించి యున్నట్లు నీమీద యి-పి॥ ప్రకారం నేరస్థాపనకాబడినది. నీకెవరైనాసాక్షులున్నారా.

మద—నాకాదైవమే సాక్షి వేరుసాక్షులు లేరు.

బెంచి—క్రిందిన్యాయసభలోనీవు వ్రాయించిన వాఙ్మూలమునుచదువగా వింటివిగదా నీవువ్రాయించినదేగదా?

మద—నేనువ్రాయించినదే.

బెంచి—యిప్పుడు యిక్కడ నీవేమైన చెప్పుకొనవలసియున్నదా.

మద—చెప్పుకొనునదేమియు లేదు.

బెంచి—సాక్షులున్నారా.

మద—లేరు

జయం—న్యాయాధిపతీ? న్యాయసహాయులారా! నేనుయీన్యాయసభకుముందు నిందితుడుగా నిలిచియున్నది మనకెల్లరకును ప్రభుస్థానమున మనలపాలించు యోగ్యతగల రాజేంద్రునిపుత్రుండుగానుండుట నెల్లవారికిని దెలిసినవిషయమే.

అట్టిరాజసుతుం డొకానొకదినంబున బాల్యము మొదలు సమస్తవిద్యల నభ్యసించిన దనగురుని పుత్రియగు బ్రాహ్మణస్త్రీని

బలవంతముగ గవయ నెత్నించిన నేరమునకై నిందితుడుగా మన యెదుటనిలిచియున్నాడు. రాజసుతుడగుట మన కెల్లర కాదరణ పాత్రుడైయైన నిట్టిదుష్కార్య మొనరింపబాల్పడిన వాడెట్టిరాజ సుతుండైననేమి మరియేసామాన్యమనుజుండైననేమి రానుతుండనని ప్రజల అసౌఖ్యమును ప్రాణమాన భంగములొనర్ప బాల్పడినచో నాతనిరాజనామంబేల? ఇట్టి నృపాలచూడామణి పుత్రుండని పేరెన్నికగన్న యీరాజన్యుండు పరస్త్రీలనెల్లతల్లులుగా భావించుకొనుచు వీరుపరులు వారుతమవారను భేదము లేక సర్వజనుల సమదృష్టిచే ప్రజాపాలనము జేయవలసిన యోగ్యతగలిగియుండెడు ఈరాజనందనుండు యవ్వనప్రారంభమున నె కన్ను మిన్ను గానక తన సోదరికన్న నేమిటందక్కువగాని తనగురుపుత్రిని గవయప్రయత్నించెనన నింకనీతండు తన పాలనకు లోనైయున్న సామాన్యమనుజుల ప్రాణమానముల కాపాడునెట్లు?

ఇంకలోకమున యిది నాభార్య యదినాతోబుట్టు అను వావివరసలులేక హద్దుమీరి లెక్కలేని దుష్కార్యములెల్లెడలనల్లుకొని ధర్మంబు దీర్చువారులేక "యథారాజాతథాప్రజా" యనునార్యోక్త్యానుసారముగ ప్రజారిష్ట హేతువగు యీదుష్కార్యమొనర్చిన మనరాజనందనునియెడ యెట్టిక్షమధర్మంబులు కానబడుచున్నవో తమకెల్లరకును విశదమే. ఇంకప్రస్తుతపు హంశమును విచారించుడు. ఈనిందితునిపైని నేరారోపణ రుజువుపర్చుటకు ఫిర్యాదితరపున అయిదుగురు సాక్షులు విచారించబడిరి. అందున మొదటిసాక్షి కనకవల్లి పెనిమిటియయిన నందికేశ్వరశాస్త్రి. కనకవల్లి రాజపురుహూతుని కూతురగుటచే ఆమెపెనిమిటిచే ఫిర్యాదు తేబడుట కంగీకరించబడినది ఈతండు కనకవల్లి తనతోచెప్పిన సంగతులుమాత్రమేయిచట వ్రాయించినాడు.

రెండవసాక్షి రాజకీయోద్యోగస్థుడగు నె265రు రాజభటుడు. ఈతండు తనకు నియమింపబడ్డ నియతకృత్యముల నెరవేర్చుకొనుచు చంద్ర పుష్కరణీతీరంబున యీనిందితుండీదుష్కార్య మొనరించుతరి ప్రత్యక్షముగా సమక్షమునకన్నులార చూచినవారిలోనొకడు. దుష్కార్యాంగీకారమునకు ప్రతిఫలముగా యీనిందితునిచే కనకవల్లియను నీఫిర్యాదిభార్యకు నొసంగబడిన నిందితుని పచ్చలపతకమును న్యాయసభయందీతడు దాఖలుచేసియున్నాడు. ఈసాక్ష్యమునకును నిందితునకును యేవిరోధముగాని కలిగియుండినట్లు రుజువుచేసియుండలేదు.

ఇంకమూడవసాక్షి మహేంద్రపుర దేవాలయార్చకుడు. తనునిత్యవిధిగా చంద్రపుష్కరణికి బిందెతీర్థమునకై వెళ్ళుచు నిందితుండొనరించిన దుష్కార్యమును కన్నులార చూచియున్నాడు. ఈస్వల్పవిషయమున నిందితునిపై నీసాక్షి అసత్యమాడవలసిన ప్రసక్తియుగానుపించదు. ఇంతియగాకయీసాక్షి సాలుకు నూరురూపాయలకు తక్కువగాని భూమిపన్నును చెల్లించుచుండే ఘరానాగల నంబివంశీకుడు మరిన్ని రాజకుమారుండగుట నాతనిమీదయిట్టిది సత్యముగానిది యెవ్వరైన అబద్ధములాడ సాహసింతురా?

ఇంకనాల్గు అయిదుసాక్షులు నిందితుడీదుష్కార్యమును చేయప్రయత్నించినప్పుడు కన్నులారచూచినట్లు వక్కాణించుచున్నారు. ఈసాక్షులకును కనకవల్లికిని యేవిధమైనబంధుత్వముగలిగియున్నట్టుగాని నిందితునికి ప్రత్యక్షవిరోధమును గాని

యున్నట్లునిందితుని పక్షమున రుజువై యుండలేదు. కావున యీ నిందితు డీదుష్కార్య మొనరించెననుటకే సందియము లేదు.

ఇంక నిందితుడు తనమీద తేబడిన నేరమునకు ప్రత్యుత్తరముగా తా నేమియు నెరుగనని చెప్పుటతప్ప మరేమియు చెప్పుటలేదు. ఈ దుష్కార్య మొనరించియుంటపట్టియే యీనిందితుడేవిధమైన నాదమును చేసియుండలేదు. భూచక్రంబెల్ల నేకఛత్రంబుగ నేలు నృపాల చూడామణి నందనుండీరీతి వెంట నెవ్వరు లేక నేకతం బిట్లొంటరిగ గుంటగట్టునకు రమ్యహర్మ్యంబులొదలి రా కారణం బేమో యొక్కింత యాలోచించవలసియున్నది. అనుదినంబును పలువురు స్నేహితులతోడను పరిచారకులతోడను నుండునీరాజ నుతుడాదినంబున నందరిని వారిగృహంబుల కనిపి తానిచ్చోట నొంటరిగ నుండినంగాని యీదుష్కార్య మొనర్పవలను కాదని యెంచియాదినంబున నందరినిండ్లకనిపి తానచ్చోట సమయముకై వేచియుండె. బాల్యమునుండియు గురుపుత్రి రూపలావణ్యంబు లీరాజనందనుని మనంబున నాటియుండె. సమయముకై నిరీక్షించుచుండె. గురుపుత్రిని గనినవెంటనే అట్టిబహిరంగస్థలమున "కామాతురాణాం న భయం న లజ్జ." యనునట్లు లజ్జాభిమానంబులు వదలి గురుపుత్రిపై గవయ నెంచియుండనోపు. అందున రాజనందనుండిట్టిరీతి కామాంధకారంబున అసహాయురాలై యున్నయెడ యిట్టిఘోరకృత్యము నిర్భయంబుగ జేయనున్నతరి నాతనిబలవంతమునకు లోనుగాక తప్పించుకొనుటకు ప్రయత్నించుచున్న సమయమున నామెపాలిటిదైవమువలె యీపైని విచారించబడిన సాక్షులచ్చటికి మార్గవశాత్తు వచ్చియున్న హేతువున నామె నిందితునివలన విడువబడియెనని యీపైపిర్యాదితరపు సాక్ష్యమువలన స్పష్టమగుచున్నది. ఇంతయారడియా? ఇంతయకృత్యమా? ఇంతనిర్భయమా? దండించువారలుందురనిమైన యీనిందితుండూహించియున్న యిట్టియకృత్యము జేయసాహసించునా? రాజనందనుండై బలవంతుడనని తానెంచినను తనశౌర్యమును బలమును శత్రులపై జూపజెల్లుగాక యిట్లీరీతి పరకాంతలపై గవయుప్రయత్నించుచుండ నింకనీతని దుండగమెంతని వచియింపతరము? కావున న్యాయాధిపతులారా యీనిందితుడీ యకృత్యము చేయ ప్రయత్నించెనని మున్ముందటికి రూఢియయ్యె. రాజసుతుండని పక్షీకరముమాని యీనిందితుడొనరించిన నేరమునకు యీరుచితమనితోచిన రీతి శిక్షింప బ్రార్థించుచున్నాడ.

విజయరావు—న్యాయాధిపతీ! న్యాయసహాయులారా! మీకెల్లరకు నొకవిజ్ఞాపనము జేయసమకట్టియున్న నామనవిసాంగముగానాలకించ వేడుచున్నాడ. నేటిదినము యీన్యాయాధికారులయెదుట నిందితుడుగానిలిచియున్న మననృపాల చూడామణి పుత్రుండు బాల్యంబునుండియు నెన్నరాని సత్కీర్తిచే ప్రసిద్ధిజెందెపరస్త్రీలకన్నెత్తియైన జూడవెరచుచు కన్నతల్లులకన్న నెక్కుడుగ భావించుచుండెడి యీరాకొమరుపై పట్టి నిందెలబెట్టి రట్టుసేయ నెంచి తనయాప్తితంబీడేరని నెపంబున యీకట్టడి గురుపుత్రి పన్నినవ్యూహంబున జిక్కి వెలివడజాలక తపించుచు గత్యంతరముగానక మితిలేనిదుఃఖసాగరంబున మునిగి పలుకజాలకున్న యీ నిందితుడిట్టి దుష్కార్య మొనరించియుండునా? లేక మున్ను రాజనరేంద్రునియిల్లాలగు చిత్రాంగితన కొమరునిపై మోహంబున గవయుగోరినంమున కాతండంగీకరించని హేతువునతనభర్తకుని వేదించి లేనినిందలచే కన్నసుతుని కానల కాల్సేతులు

నరికించిన పిదప నిజమెరింగియు నిష్ప్రయోజనమైన విషయము మీ రెరుంగనిది కాదు.

ఇందుచే రాజసుతుండని పక్షీకరించుడని మిమ్ముల వేడుటకాదు. ఇట్టిదుష్కార్యమొనరించిన వానినెట్టివానినైన ధర్మార్థంబులరసి శిక్షించవలయునేగాని పక్షీకరముచే క్షమింపవేడుటకాదు.

ఎవ్వరుగాని యొకనేరమునొకనిపై మోపనుద్దేశించినచో నేదియేని నొకయుద్దేశ ముండియుండవలయుగదా? అట్టియుద్దేశ్య మీయిరువురకును నంగీకారమే యయియున్నయెడ నిట్టిప్రమాదమే గల్గియుండదట్లుగాక వ్యతిరేకమగుట యిట్టి తొందరుపాటిల్లెనని నూహించదగియున్నది. ఇంతియేగాక యేన్యాయసభయందుగాని నిందితునిపైని నేరము యేసందియమున కాస్పదములేక రుజువైనపక్షముననే నిందితుడు శిక్షార్హుడుగాని హేతుభూతమైన నేసందియమున్నను యాసందియమువలని లాభము నిందితున కుపకరించవలయుననుట మీ రెరుంగనిది కాదు.

న్యాయాధిపతులారా? న్యాయాన్యాయ విమరశనాధికారులై సర్వ సమదృష్టిచే ధర్మమునందే బుద్ధినిలిపి రాబడినసాక్షి సంబంధములలో నేలోపమును లేక రుజువైనవిషయముననే నిందితునితగువిధంబున శిక్షింపవలయును.

ఇంక ప్రస్తుతపు హంశమును విచారింపుడు. గడచినమంగళవారము ఉదయమున చంద్రపుష్కరణీ తీరంబున తనతోడిబాలురతో నాడుకొనుచుండు సమయమున గురుపుత్రియగు కనకవల్లియగు పిర్యాదిభార్యను బలిమిని గవయప్రయత్నించెనని గదా యీనిందితునిపైని నేరము. ప్రథమసాక్షి కనకవల్లి పెనిమిటి

నందికేశ్వరశాస్త్రి. ఆయనయీనేరమును నిందితుడు చేయుచుండగా జూచినట్టు చెప్పడు. తనతో తనభార్య చెప్పినట్లు యుదంతమునంతయు నిచట విన్నవించుచున్నాడు. అందుచే నామె చెప్పినవిషయములన్నియు నెంతవరకు సత్యమో నామెనుస్వయముగ విచారించినగదా నిర్ణయింపవలయు.

ఇంకద్వితీయసాక్షి ప్రస్తుతరాజకీయోద్యోగస్థులచే నియమింపబడ్డ రాజభటుడుగదా యీనేరమునింతదూరము తేసమర్ధించినది. ఈతండు తానామంగళవారమువుదయమున తననియతకృత్యమును నెరవేర్చుకొనుచు వచ్చుచుండ పుష్కరణీతీరంబున యీనిందితుడు కనకవల్లిని బలాత్కరించుచుండ ప్రత్యక్షమున చూచియుండెననిగదా ప్రమాణమున వచించుచున్నవాడు. ఈతండు రాజకీయోద్యోగమునందు స్వల్పవేతనమునకు కుదిరిన భటుడు. అనుదినంబును అసత్యమాడుటకు లేశమైనశంకించని సామాన్యమనుజుం డిట్లసత్యములాడియు చూడనివిషయమైనను కన్నులార జూచియున్నటుల వచించుచు లెక్కలేని కల్లలాడి పొట్టపోసికొనుచు జనులభయపెట్టి తనకార్యసాధకమును జేసికొనప్రయత్నించు యీరాజభటుని సాక్ష్యము నేవిధముగా విచారించినను సత్యమనినిర్ధారణజేయుటకు యేయవకాశమును గానరాదు. ఇంకయీరక్షకభటుడీరాజకుమారునిపై సాక్ష్యమిచ్చుటకు యేవిరోధమును నిందితునిపక్షమున రుజువు కాబడియుండలేదనిగదా? రాజకుమారునిపై నేరమును బలపరచిన తనకు వృత్తివేతనములలో అతిశయమగునని యిట్టినేరమును కల్పనజేసియుండును. అదియునుగాక యిట్టియసత్యమాడినవుభయ కక్షిదార్లవలనను ధనలాభమును పొందనుద్దేశించియు పొందియు యిట్టిన్యాయసభలలో కల్లలాడుచు నిరపరాధులపై

నివున్నవి లేనివికల్పనజేసి అపరాధులజేయ ప్రయత్నించుచుండెడి వారలెందరెందరు మీదృష్టిపథముననుండరు? ఇట్టిసాక్ష్యములకెట్టి మర్యాదకలదో యొక్కింత విచారణీయము.

ఇంకమూడవసాక్షి మహేంద్రపురదేవాలయార్చకుడు. తాను నిత్యవిధిగా పుష్కరిణికి బిందెతీర్థమునకై పోవుచుండ నిందితుడీదుష్కార్యమొనరించుచుండ తానుకన్నులారా చూచినట్లు ప్రమాణమునవ్రాయించినాడు. ఈతండనుదినమును స్వామిదేవాలయమునందు పౌరజనులు దేవాలయమునువిడిచిన వెంటనే దీపములనార్పి తైలమును తస్కరించునట్టి "తైలతస్కరుడు". ఇట్టితైలతస్కరుడసత్యమాడనివాడనియు ఘరానా వంశీకుడనియు ప్రతికక్షిదార్ల వాగ్వాదము కేవలమసంభవము.

ఇంకనాల్గవసాక్షి వెంకటేశ్వరశాస్త్రి. ఈసాక్షికొంతకాలము కనకవల్లితండ్రివద్ద విద్యాభ్యాసమొనరించియున్న హేతువునరాబడినది.

అయిదవసాక్షి. అవధానం విస్సమ్మ. ఈసాక్షియు కనకవల్లియనునామెయు కలసి పుష్కరిణికి నీటికితోడుగా వెళ్ళితిమనియు మార్గమునందంత తనభర్తయెడ తనకుగల యసూయను వెల్లడించుచు విలపించెననియు కొంతదూరముపోయినపిమ్మట కనకవల్లి కాలినముల్లుగ్రుచ్చుకొనియెనన తనకాలస్యమగునని తానామెను విడిచి పుష్కరిణికి వెళ్ళిమరలవచ్చుచుండ గుంపులు కూడి యుండిరని వ్రాయించినది. దీనింబట్టిజూడ నీమెకు భర్తయెడ నసంప్రీతియు వెల్లడించుచున్నది గాన నీమెయె రాకొమరునిపై మోహంబున నాతనిసమీపించి మాట్లాడనెంచుటకై తోడనున్న యీసాక్షి తన్నువిడిచిపోగలందుల కీపన్నాగమును బన్ని యుండనోపునని యూహించతగియున్నది.

ఇంక నొక్కవిషయమునను నిందితునిపై నీనేరస్థాపన జేయుటకనువుగాకున్నయది. పరిభవింపబడ్డ కనకవల్లియను నామె ప్రత్యక్షముగా న్యాయసభకువచ్చి సాక్ష్యమివ్వవలసినదానికి మీరునామె భర్తనంగీకరించుట కేవలన్యాయవిరుద్ధము.

ఇంకనిందితుడే దుష్కార్యమొనరించియుండునని యూహించుటకు యిట్టిబహిరంగస్థలమున పలువురువచ్చుచు బోవుచుండెడిచోట యిట్టియకృత్యమొనరించుటకెట్టి మానవుండైనసాహసించునా? మరియొకయంశమునుగూడ మీరు జక్కగానాలోచించవలసియున్నది. ఈరాజనందనుండీయకృత్యమొనరించ బాల్పడెననుకొనినను అతిరహస్యముగ అంతఃపురములయందు వలయుదూతికలనంపి తగుసాధనముల తనయీప్సితముదీర్చుకొనయత్నించునుగాని యిట్లుబహిరంగస్థలమున నెన్నటికి యిట్టిదుష్కార్యమాచరింప బ్రయత్నించియుండడు. బాల్యావస్థచేనాడుకొనుకుతూహలమున ప్రతిదినమును వచ్చుచుండురీతిగానాడుచుండు యీరాకుమారుని రూపులేఖలగాంచి యీకనకవల్లియే తనయీప్సితమునెరవేర్చుకొనగోరి తనహృదయోద్దేశమును వెల్లడించి నిందితుడంగీకరించనిహేతువున నిట్టినేరమాతనిపై నారోపింపనున్న కోతిపుండును మరింతరేపినట్లు యీభటుడు తనస్వప్రయోజకత్వమున కూటసాక్ష్యమువిచారించి కల్పించి యీనిందితుని యీగతికితెచ్చె. కూటసాక్ష్యమేనిజములనినమ్మి నిరపరాధులశిక్షించ నెంచిన నింక న్యాయమెట్లువిశదమగును?

న్యాయాధిపతులారా! కనకవల్లియను పిర్యాది భార్యప్రప్రదమున రాజకుమారునిపై మోహితగాలేదనియు రాకుమారుండేనిట్టియకృత్యమాచరించెనని వీరుభయులు సమావేశమైన కా

లమున నీపైన రాబడినసాక్ష్యములో నొక్కరైనను యీపైవిషయమున నిర్ధారణపరుపరైరి. ఈపైనరాబడిన సాక్ష్యమంతయు నొకరితరువాతనొకరు నచ్చటికొచ్చినట్లు వచించుచున్నవారుగాని ప్రథమమునుండియు కనకవల్లి వెంటదుష్కార్యాంతమువరకును వెంటనుండిన వారొక్కరును గాన్పింపరుగాన ధర్మదృష్టిచే నాలోచించి యీనిందితునిపైరాబడిన యీనేరము కల్పితమని యెంచదగిన కారణమునను రుజువుకాబడినవని యెంచుహాంశముల సంపూర్తిగా నుండుటచేతను రాబడిన సాక్ష్యము లసత్యమాడుటకు సందేహించనివారుగా నుండుటచేతను యీనేరమీనిందితునిపై కల్పింపపడినదని యెంచదగిన హేతువున యీనిందితుడు నిరపరాధిగానెంచి నేరమునుండి తొలగించ ప్రార్థించుచునింతట విరమించుచున్నాడ.

జడ్జి—(అస్సెసర్లతో) న్యాయసహాయులారా! ఈయుభయవాదులపక్షమున రాబడినసాక్ష్యమును ప్రత్యక్షముగా వినుచుంటిరిగదా! ఇందునకీ నింగితుడపరాధియగునా కాడాయను హాంశమును నిర్ధారణచేయవలసియుంటమీరు చక్కగ నాలోచించి లేశమైననుమానమున కాస్పదముగాకుండిన విషయములనెల్ల శోధించి మీయభిప్రాయంబుల వెల్లడించకోరుచున్నాను.

ప్రథముడు అస్సెసరు—(లేచి) ఉభయవాదులవాదనలను రాబడినసాక్ష్యమును న్యాయసభను విమర్శించిన విషయముల నిందితునిపక్షమున నేసాక్ష్యమును లేకుండుటంజేసియు యీనిందితుడే నేరమునుసలిపియుండలేదని విశ్వసించుటకుగాను నిందితుడు రుజువుపర్చనివిషయమున నిందితుని తరఫున వేరుసాక్ష్యము లేకుండుటంజేసిప్రస్తుతమున నీతం డపరాధియేయని నాయభిప్రాయము.

ద్వితీయుడు అస్సెసరు—(లేచి) ఈతండపరాధియేయని నాయభిప్రాయము. ఈనిందితుడీయపరాధమును జేసియుండకుండిన తానీనేరమును జేయనట్లేసాక్ష్యమును యేలగోరకుండును? నీతనిపై యీబ్రాహ్మణస్త్రీ యిట్లేలనేరము మోపును? ఆమెపక్షమున విచారించిన సాక్ష్యమంతయు యదార్థముపల్కువారేగాకున్న నీతనిపై అబద్ధములాడుటకేమియు గాన్పింపదు. ఏవిధమునజూచినను యీనిందితుడు శిక్షార్హుడని యేనానిర్ధారణము.

జడ్జి—సమా నాభిప్రాయము.

బెంచి—(జడ్జిగారికి శిక్షాగ్రంధములనందించును)

జడ్జి—(అందుకొని చట్టములపరిశీలించి నిందితునకై దృష్టిసారించిచూచుచు నాలోచించుచుండును)

మద—(తలవాల్చికన్నీరునించిదుఃఖించుచుండును)

జయం—(తలయూచి ఆనందించుచుండును).

విజయ—(తనలో) ఇంతటియన్యాయమా? (తలవంచిమదనునికైజూచుచుండును)

విమర్శనాఫలము.

జడ్జి—ఈవిమర్శనాఫలమును నిందితునకు వినిపింపుము (బెంచిక్లర్కు చేతికిచ్చును)

పిర్యాది		ముద్దాయి
ద్వైజయంతులనందికేశ్వర	జడ్జి	మదనవిజయుడు
శాస్త్రి సా॥మహేంద్రపురం	విశ్వనాథసాస్త్రి	సా॥మహేంద్రపురం
జయంతిరావుప్లీడరు	ఎమ్-ఏ-బియల్ వారియెదుట	విజయరావు, ప్లీడరు.

నేరము 376 అండు 511 ఇ. పి. సి.

నిర్ధారణ- అపరాధియనినిర్ధారణకాబడినహేతువున

శిక్ష-రెండుసంవత్సరములు విడిఖయిదు విధించడమైనది.

ఈనేరము నిందితునిమీద పూర్తిగారుజువుకాబడినది. పిర్యాదితరఫున విచారించబడిన రెండవసాక్షి నిందితుడీదుష్కార్యము నొనరింప ప్రయత్నించుచున్నతరి నకస్మాత్తుగా నచ్చటకరుదెంచి యున్నట్లు విచారించబడిన ప్రతిసాక్ష్యమువల్లను రుజువయినహేతువున నాతని సాక్ష్యము విశ్వసనీయముకాదనుట కేలోపమునుగానరాదు. ఇంకమూడునాల్గు సాక్షులును నేరముజరిగినస్థలమున నిందితుని జూచినట్లుచెప్పుచున్నారు. ఇంతియేకాక నిందితుడు తనదని యొప్పుకొనుచున్న నీపచ్చలపతకము పిర్యాదిభార్యయొద్ద కెట్లువచ్చెను? ఈహాంశము ననే యీనిందితుడామెకొసగి యుండవలయుగాని గానిచో బలవంతముగ పిర్యాదిభార్యా అయినకనకవల్లిచేత చిక్కియుండదు. పిర్యాదితరఫున రాబడి విచారించబడినసాక్ష్యమునకంటె నెక్కుడుహాంశములు అనగా ప్రత్యక్షముగాజూచియున్నవారుకారని నిందితుని తరపున్యాయవాది యొనర్చినవాదన సరియయినదికాదు. ఈనేరమునకు నింతకన్న నెక్కుడు సాక్ష్యముండుననుటకు నవకాశముగల్గదు. పరులెవ్వరైన తనదృష్టిపథమునకు గోచరముగానున్నయెడ నాతడీదుష్కార్య మొనరించునా? ఈనిందితుడొక్కడే యచ్చటనుండెననియు తనస్నేహితులందరు గృహంబులకేగిరని వచించుటచే యీనిందితుడే వారిని చారియిండ్లకంపి తానేకాంతముగ నిట్టినేరమును జేయప్రయత్నించి యుండవచ్చును. ఇట్టినేరముల నలుపయత్నించుతరి నెట్టియాప్తులనైన వద్దనుంచని హేతువున నీతనికిట్టి దురూహప్రథమముననే గల్గియుండెనని యెంచదగియున్నది తనకిట్టి దురూహగల్గియుండనట్లు యేవిధమైనసాక్ష్యముగాని సందర్భములగానిరుజువుచేసి యుండనిహేతువున యీనిందితుని నేరస్తునిగానెంచి ప్రథమతప్పితమని యించుకకరుణించి రెండుసంవత్సరములు విడిఖయిదు విధించడమైనది.

జడ్జి—(సింహాసనమునుండి లేవబోవుచు) న్యాయమనితోచినవిధమున తీర్మానించనాయెను పైన్యాయసభనమీకు న్యాయముగల్గుటకవకాశమున్నదని మీకుతోచినవిమర్శనకు బంపుడు.

విజయ—చిత్తము.

జడ్జి—(లేచిపోవును) (అందరునిష్క్రమింతురు).

ద్వితీయరంగము.

మదనవిజయుడు యిరుప్రక్కల భటులతో పోవుచుండ

హేమావతి—[illegible]

కీర్తన - పీలు - మిశ్రగతి తాళము.

ప॥ సససాస -గాగారీ - గగగారి - సరిసాని - నిససాని

సదమలల -చరిఇగ - మదనాన-మోహన -వదనాఅ -

దనిదామ - దదసీని - గరినా

మెన్నదుజూతు - ముదమూతో - నింకా

సుందరాంగనీదు - యందముజూచియా -నందమొందుభాగ్య

మెందుగల్గునాకు

సన్నుతనినుజూచి - యెన్నెన్నోవిధముల - గన్ననాశ్రమలెల్ల-

మన్నాయెనౌర - స॥

అయ్యో! నాకన్నతండ్రీ.

హేమా-ఉ. నీముఖకాంతిహాసరుచి ♦ నీదగుచారువిలాసవైఖరుల్
నీమహనీయసుందరత ♦ నీదుమృదూక్తులునీనువర్తనల్
నేమనుగాంచియెల్లపుడు ♦ వేడ్కనుజెందగ ప్రాసియింతలో
నేమదిగుందజేయవిధి ♦ నేమనిదూరుదు రాకుమారకా॥

మద—తల్లీ! రాణివాసమువిడచి నీవీపగిది రాజెల్లునే? ఏల యీలీల పెల్లుగ దుఃఖించెదవు దైవవిధి కెప్పుడును విరుద్ధము గల్గునా? యట్టికలుషాత్ముని గనినకారణమునఁగదా నీకిట్టిదుఃఖమువాటిల్లె? మీ కేలనేను జనింపవలయు?

ఉ॥ తల్లిరొ చింతనొందకుము ♦ దైవకృతంబిది తప్పజెల్లునే?
కల్లయొనిక్క మోహరియె ♦ గన్గొనివారలగావకుండునే
యుల్లమునందువందురుట ♦ నొప్పనెమాటికినాముఖంబునన్
దల్లడమందవ్రాసెవిధి ♦ దప్పదు సంచితకర్మమేరికిన్

తల్లీ! తాజేసినదాని ననుభవింపక బో నెవరితరము? తల్లీ! దుఃఖ మాపుకొనుము.

హేమా-తండ్రీ! పరస్త్రీల కన్నెత్తియైన జూడవెరచు నీకా గురుపుత్రి యెడనేలనిట్టి దుర్బుద్ధిగలిగె? యింతటిపాటు నీకేలగల్గె? నాకు ముద్దుజూపువారెవ్వరింక? కులభూషణుండవగు నినుబోలు సుతు నివిడనాడి యింకెట్లు జీవింపగలను? సుతా నీవియోగంబు నేనె ట్లుసైతు?

మద—తల్లీ! నేనట్టి దుష్కులుఁడనౌదునని నమ్మితివా? తల్లీ! నిన్ను వేరు ఆగురుపుత్రిని వేరుగా దలచితినని యెన్నటికి దలంపకుము? నన్ను సందేహింపకుము. నీపాదములంటి వచించెద నేనేపాప మెరుఁగను.

తే॥ గీ॥ తప్పునాయందుగలదని ♦ తలపకమ్మ
చీరిజగడంబుగురుపుత్రి ♦ జేసెనమ్మ
జేసినిందెనునాతల ♦ జేర్చెనమ్మ
జేర్చినన్నింతగాసిల ♦ జేసెనమ్మ.

హేమ-ఉ॥ దబ్బరవాక్యముల్ వినియ ♦ దార్ఢ్యము నెంచకనీదుతండ్రినిన్
బెబ్బులికోనకంపెనికబిడ్డడ ♦ నేనెటుసైతునిందనిం

బ్రబ్బిదురంతవేదనల ♦ పాలొనరించెనునుంగుపుత్రకా?
యబ్బురమెల్లనగ్నిబడె ♦ నక్కటదీర్పరులెవ్వరిచ్చటన్

తండ్రీ! నీవాకలుషహృదయ యాకులనాశంకగ నేలడాయబో యితివి? యేటికిట్టి ముప్పుదెచ్చికొంటివి? నీపాలిటి మృత్యుదేవతయై యీగురుపుత్రి యెట్లు దాపరించె? యెట్టి క్రూరకర్మ మొనరించె? హా కుమారా! మోహనాకారా! రూపజితమారా! కులవిస్తారా! నాకునిం కనిన్నెవ్వరిచ్చువారు? అతికోమలంబులగు నీమృదుబాహువులకా యీ కఠినరజ్జుబంధనములు.

మద—

కీర్తన - వసంత రూపకము.

ప॥ ససానిదమగా - గగమమదా - మాగారిసా
తల్లీవినుఉమా - ననుతొలగీ - చలనూనుతి

అ॥ మమదాని - రీస - సానిదమ - గాను - దదని॥
తల్లడిల్ల - నేల - పాఅల్లవ - పాణి - మదిని ॥త॥
మమమదాద - రీరి - ససస - ససస - గారిసనిద -నిసాస
తొలుతనుండి - నీకు - సుతుడు - కలుగ - లేదటంచు - నెంచి
ససస - గారిసనిద - దామదద.నిస - ససస -నిదమ-గమదదని
కలవ - రంబుఉఉఉ - మానిఇఇమదిని-కలత -జెంద-కింకజనని॥

తల్లీ! దుఃఖమార్చుకుని నీవంతఃపురమునకు బొమ్ము నావిధి యిట్లుండ నెవరైని దూరిన నేమిఫలము.

హేమ-తే॥ గీ॥ మారసుకుమార ♦ కౌగలియీరనీకు
మారిగురుపుత్రియయ్యోరా ♦ మదనవిజయ
చెరనునొంటరిజరియించు ♦ తెరినినన్ను
దలచిగుందుదుగాబోలు ♦ తండ్రినీవు॥

తండ్రీ! నినుబాసి యెట్లు ప్రాణములు నిలుపగలను? అయ్యో కుమారా! అనుదినంబును పొలుపారు నీముద్దుమోముజూచి నాయంతరంగంబున నెంతయు సంతసించుచుందు నేనింక నేనెవ్వరిమోము జూడవలయు?

హేమ—

కీర్తన - హిందుస్తానిభైరవి - ఏకతాళము

ప॥ పాపప - పదదప - మపధపపమగా - గారిస - నీసరి .
ఏగతి - బఅయుదు - నినుతనయఅఅ - నాకిం - కేగతి -
గమగరి - సరిగరిసా
గలదిల - ఘనవినయా

అ॥ దదదద - దాదమ - నీనినిపాసస - నినినిస - గారిస
అగణిత - సుగుణా - గణవిపదాంబుధి- ఏగతిఇ - నీదుదు
నిసనిధపా ॥
నికిసదయా ॥ప॥

సాసాస - రీరిరి - రిరిసనిదా - దాదమనీనిని - గగరిరిసా
నేనేటు - లోర్చెద - నికపుడాత్రా - జ్ఞానయుతాస- జ్జనమిత్రా
మమపపదాదప - మపధపమగరిస - గారిస - నీసరి -
మనజాలుదునెవ - ఘనశోకమునగ - ననయము - గుందుచు -
గమగరిసా ॥
నీధాత్రిగ ॥ప॥

దదదాము - నీనిరిరిసా - సరిసరి - నిసనిసనిధపా
కుడయ్యాల - లించెడువా - రఆలుడ - లెపపపపపరే
గారిస - నీసరి - గమగరిసా ॥
నాకయ్యో - దీనను - బ్రోవనురారే ॥ప॥

అక్కటా కుమారా! మహానయవిచారా! నీవిధికేమందును నిరపరాధి నయ్యో నిట్లు చెరసాలగుటకా నిన్నాళ్ళు పెంచినది? అయ్యో పుత్రా!

మద—తల్లీ! యింక నెంతచింతించిన నేమిసార్ధకము? నావిధి యిట్లుండ అనుభవింపక తీరునా?

హేమా—

సీ. గాడాంధకారసం ♦ కలితమౌ చెఱసాల
యనుపమసౌధమే ♦ తనయనీకు
కంటకసమములౌ ♦ కఱకురాల్ గలనేల
యతులితంబగుపాన్పె ♦ సుతడనీకు
కఠినాకృతినిజూప ♦ గలయుక్కుసంకెలల్
బంగారుసొమ్ములే ♦ బాలనీకు
సాధులనై నను ♦ బాధించుతలవరుల్
మిత్రవర్గంబులే ♦ పుత్రనీకు
తే॥ గీ॥ పుట్టుభోగివైన ♦ పట్టినీకీయెడ
పట్టికష్టమొదవె ♦ నెట్టుగాంతు
రాకుమారసుంద ♦ రాకారనాముద్దు
లాడనాదుతండ్రి ♦ యక్కటకట॥

సుమతి— (ప్రవేశము)

బేహాగ్ - ఏకతాళము.

ప॥ గగగాగ - పాపప - దదదాద - సాసనినిధపా -
ప్రియమిత్రా - మాయో - నయగుడణ - శాలిఇఇఇఈ -
అ॥ మమమామ - దాధపా - పమగారి - గమగమగరిసా -
న్యాయకో - వీదుడా - యమేయ - గుడణఆఘఅనా -

గాపాదసారిసా - నీసనీస - దానిదాని - సాస్సనినిధపా -
పరీతినీస్ని కా - నెపపప - గంంంందు - మీాఇఇత్రఅమా
మామామ్మ - దాధపా - పమగ్గారి - గమగమగరిసా ॥
యీాగాతి - దేచ్చెనా - యిలపాస - ఖఅఅఅర్మఅమూ ॥ప్రి

నామిత్రరత్నమా? నిన్నెడబాసినేనెరీతిమనగలను. నీధర్మవర్తనంబు నినుకాపాడదయ్యోగా? నీకెట్టియాపదగలిగె అనిశంబును పలువురు చెలికాండ్రగూడి యాడుచుండునీవెట్లు నొంటరిగనుండ గల్గుదువు. యొకనాడైన నొకరి కపకారమొనర్చియుండని నీకాయిట్టిపాటు హానిర్భరము.

సుమ–సీ. అనుపమసౌధంబు ♦ లనువసించెడునీవు
చెఱసాలనెట్టుల ♦ జెరెదయ్య
వీణాస్వరమువిన ♦ వేడ్క జెందెడునీవు
భీకరధ్వనులెట్లు ♦ వినెదవయ్య
నవరత్నమియభూష ♦ ణంబులదాల్చునీ
వుక్కుసంకెలలకె ♦ ట్లోర్చెదయ్య
సన్మిత్రులనుగూడి ♦ సంచరించెడునీవు
క్రూరులతోనెట్లు ♦ గూడెదయ్య.
తే.గీ. మేలిదివ్వెల వెలిగెడు ♦ మేడలందు
ధర్మశాస్త్రాదిచింతనల్ ♦ దలచునీవు
కటికచీకటిగదులలో ♦ గరకునేల
యందునొంటరిగానెట్టు ♦ లుందువయ్య.

కీర్తన - నాదనామక్రియ - రూపకతాళము.

ప॥ ససనమామ్మ - పపమాగ - రిమ్మాగారిసా
తొలగిపోదు - మిమ్మునేడు - తల్లిరోయిక

అ॥ మమదాపా - నినిదదాప - దదదపామ - గామాగారిస
తల్లడిల్ల - వలదునాకై - యుల్లమందు - పెల్లుగాను
బరగచెరను జేరనాయె - దుష్కరములాటనాదుకర్మ
పరమమిత్ర-భరముదీరె - మరణమైనమేలుగాదె
మరలమనము - జూడనౌనో - మరణమెనాకౌనొచెరను
మీాదురుణము - దీరెనాకు - మీారలేగుడయ్యాయింక ॥తొ॥

మన—తల్లీ భటులుకాలహరణమునకైగినియుదురు నీవింకయెంతదూరము నను వెంబడించెదవు ప్రియసచివా నీవును నీగృహంబునకేగుము.

మద— సీ. సుమతినీదు సునీతి ♦ సూటిపాటింపమి
వెతగుందెనాయె హా ♦ విధికృతంబు
సుమ— ప్రియసచివాయింత ♦ ప్రేముడిగల మన
మేరీతి మనగల ♦ మేదిదారి
హేమ—నోములనెన్నియో ♦ నోచినిన్గనుచెల్ల
మన్నాయెనా యేర ♦ మదనవిజయ
మద— కల్లలాడుట కోడ ♦ కను గురుపుత్రియే
గల్పించిజేసెనే ♦ కన్నతల్లీ
తే.గీ. సుమ } చిన్నతనముననుండియు ♦ జేసినట్టి
స్నేహమింతటవిడనయ్యో ♦ మోహనాంగ
హేమ అయ్యోనానోముపంటనిన్ ♦ గనకనేను
ఎట్లుజీవింపగల్గుదిం ♦ కేదిదారి.

పోలీ—ఆహా పూరామాటలు అయితావుండదే అమ్మగారు ఎల్లండి యిపుడుయెంమాటలువుండది పరోజనంవుంటే అనుకోవచ్చు అమ్మగారికి చూసివారుఅనియింతసేపు ఖయిదీకినిలపెట్టాం నీవుయెవరు అయామెల్లు ఖయిదీకి తీస్కోని ఎల్లాలయెల్లండి.

హేమ—నిష్క్రమించును.

పోలీ—మదనవిజయునితో ముందుకు సాగుదురు.

సుమతి—ఆహా (తనలో) ఎట్టినిరపరాధి నిట్టిబాముల బెట్టుచుండ చూడవలసె న్యాయసభలయందు కూటసాక్ష్యమున గురుపుత్రి నామిత్రునిపై మోహంబునతనప్రయత్నంబు కొనసాగని నేరమునకు గల్పించినకల్లమాటలే బలపరచి యీరాజభటుడునా ప్రాణమిత్రునీగతికి దెచ్చె నిజానిజంబులరయు న్యాయసభలయందే యిట్టియధర్మములుగలుగుచుండ యింకధర్మంబునరయువారెవ్వరు. యెద్దుయీనెనన గాటంగట్టుమను వారలేగానియదార్థము నరయరైరి జౌరా ధర్మమేజయమను నార్యోక్తియే మంటగలసె యీరాజభటుని వాక్కులే న్యాయాదిపతులకు విశ్వసనీయములా కాలమహిమ.

సీ. గోటజీరెడుదాని ♦ గొడ్డలితో జిమ్ము
పోలీసువారికే ♦ బోలియుండు.
ఘనులనీచుల జేయ ♦ గనుగొనుచుందురు
జనులతలల్ మార్ప ♦ జాలియుంద్రు
నిజముట్టిపడబల్క ♦ నెమ్మిలోలోననె
తడగుడ్డకుత్తకల్ ♦ దరుగుచుంద్రు
సత్యంబుకడద్రొక్కి ♦ చాలకల్లలుబల్కి
రొక్కంబుగొందురుమిక్కుటముగ
తే.గీ. బ్రతికియుండినవారి ♦ జీవములదీయు
ఘనులువీరలకెప్పుడు ♦ గడనయిదియె
కల్లకూడయ్యె ♦ సత్యంబుజెల్లదయ్యె
భువినికింకరులకు ♦ వీరిబోల్పవచ్చు.

ఆహాఅసత్యవాదుల వాక్యములే న్యాయసభల గౌరవంబగుట యింకవారేమిజేసిన కొనసాగకుండును న్యాయాధిపతులన వారునుమనుష్యమాత్రులే వారలకైన దివ్యచక్షువులుగలవా?

సీ. న్యాయాధిపతులంచు ♦ నామమాత్రమెకాని
నిజమించుకంతైన ♦ నెరుగలేరు
లేనిదికలదని ♦ లెస్సగాదెల్పిన
నదిసతతమనిచాల ♦ నమ్మియుంద్రు
విన్నదికన్నట్లు ♦ వివరింపవీఁదురు
కన్నదిలేనిగ ♦ గనుటలేదు
సత్యాపసత్యముల్ ♦ సమముగాదెలియను
సమవర్తికేతగు ♦ జనునెయొరుల
తే గీ. కకటసత్యంబునున్నయ్యె ♦ నడగెదయయు
ధర్మమడుగంటె న్యాయంబు ♦ ధగ్ధమయ్యె
కల్లరీలకె కాలంబు ♦ కలియుగమున
ననెడినార్యోక్తి దప్పానె ♦ నరయనెందు.

నెమలికంట నీరిడిన వేటకానికి ముద్దాయనునట్లు అనుభవించువారు వేరుగానున్నప్పుడు పరులకెన్నియైన ధర్మంబులు దీర్పవచ్చును గదా? యింకరాజ్యపరిపాలకులచే నియమింపబడిన భటులన్ననో? పరులబాధించుటలే వారికిపరమానందంబుగ నెంచుచుండు వీరలకు కరుణగల్గిన వృత్తిభంగముగల్గుగదా? గోమాంసభక్షకునకు గోహింసఘోరపాపంబనియెంచిన గోమాంసభక్షణలభించుటెట్లు యిందేదిమీరదగినది. వీరికరుణారహిత వృత్తియేగదా నాప్రాణమిత్రుని కిట్టిపాటుగలిగించె యింకసత్యప్రవర్తనం బించుకయైన ప్రకృతకాలమున కనుపడదని యీభటులవర్తనలే దెల్పుచున్నవి. యింకేమిసేతును నామిత్రుని కా

లభటులమాడ్కి వెరపించుచుండు యీభటులబారినుండి యెటులనైన దప్పింపగల్గినచో ఆపైనికర్తవ్యాంశము నాలోచింపనగు నామిత్రరత్నము తలిదండ్రుల సుకృతరత్నము నాజీవరత్నము నాప్రాణమిత్రము నిట్టిరీతి బాధించుచుండ నేనెట్లోర్వగలను అపత్సమయమున మిత్రునకు తోడ్పడిననే మిత్రుండౌగాక దక్కితరులు మిత్రులౌదురే? శత్రులుగాక? బాల్యప్రాయమునుండి దేహమే వేరుగనుండెగాక ప్రాణమొక్కటియనిజనులువాడుకొనుచుండునట్టి మిత్రునిబాసి నేనీపురి నేలీలమెలంగజాలుదు నాతండు కారాగృహంబుల కటికచీకటి గదులలో కరకురానేలబరుండియుండ నేనంతఃపురంబుల పట్టుపాన్పులపై పరుందునా? నాతండు కరపాదంబుల కఠినాకృతినిజూపు యుక్కుసంకెలలు దాల్చియుండ నేనీలీల దివ్యాభరణంబులదాల్చి దిరుగాడనేర్తునా? పరిచారకా శతంబులచే పరిచర్యలుగొను రాజచంద్రుండొరులకు పరిచర్యలుజేయ విధివ్రాసె నా! హానిర్భరము పరమసంతాపము తలచినమాత్రముననే నాహృదయము నీరగుచున్నది నాపరమమిత్రుండులేని యీపాడూర నేనెవరిగని కాలముపుచ్చువాడ నింకనేరీతి మనువాడ నాతనితోడిదే లోకముగానున్న నాకెంతటి యాశాభంగముగల్గె హాగురుపుత్రి హా భటులారా? హామిత్రమా నేనిట్లువిలపించుచుండిన నేమిఫలము సత్వరంబునజని నామిత్రు భటులబారినుండి తప్పించ బ్రయత్నించెద.

(అనినిష్క్రమించును)

మదనవిజయము.

చతుర్థాంకము.

ప్రథమరంగము.

కనకవల్లి గృహము.

కనక—(స్వగతము) ఇప్పుడుగదా సఫలమనోరథురాలనైతిని. నాకపటకృత్యమునకుతోడు యీరాజభటుడు అగ్నిహోత్రునకు వాయువలె నాయుద్యమంబు కొనసాగునట్లుజేసె నానోటివెంటవెలువడినమాత్రముననే నాపలుకులెల్ల వేదవాక్యములుగ మాజనకుండు విశ్వసించుటయేగాక రాజున కెఱింగించినమాత్రమున రాజేంద్రుండైన సంశయించెనా? న్యాయసభయందు సహితము నాకృత్యము విశ్వసనీయమని యెంచిరా? యిట్లుగదా బన్నవలయు? మదనా! నీవు నాపలుకాలించియున్న నిన్ను నేగాపాడియుందుగదా! అంతటిమూర్ఖమేలగల్గె? నీవేల నామాటవినవు? కుక్కకు స్వర్గమబ్బునా? యనునట్లు నీకేల నారతి యబ్బును? నీనీతివర్తనంబేమైన నిను గాపాడెనా? స్త్రీలసాహసంబిప్పుడైన మదికెక్కెనా? ఏరీ ధర్మదేవతలు? ఒక్కరైన పాపము నినుగాపాడరైరి? ఎరిగి యెరిగి యెట్టివారు నినుగాపాడుదురని నెంచియుంటివి. యాతారాసునోహరుండగు చంద్రుండే నీకుతగు సాక్ష్యమిచ్చునని నీవెంచినను నీసద్వర్తనంబు కన్నులారజూచుచుంట యాతని గురుసతీగమనంబు వెలిపుచ్చుదువని వెరచి నీకు సాక్ష్యమియ్యవెరచి పలుకాడడయ్యె. ఇంక బాస్క

రుండన్ననో కన్నెప్రాయముననే కుంతీగమనంబొనర్చిన తనలోపము వెల్లడింతువను శంకచే మారాడి నినుకాపాడ వెరచె ననవరతంబును పరస్త్రీ సంగమంబే వారిపుట్టుకకు సార్థకంబని లోకంబునకెల్ల తెల్లంబైయుండ వారలా నీకు సాక్షులు? నామాటలెల్ల పెడచెవింబెట్టి యెట్టిపాటు దెచ్చుకుంటివి? నామనోనాథుడవనియు నానిక్కంపుప్రాణమునకు ప్రాణమనియు నమ్మి నా కోర్కెలేలవమ్మగునని నేనెంతయో పరితాపమున మనసున పట్టజాలక నాహృదయరహస్యమును వెల్లడించిన నను మన్ననతో నేలుదువని పుట్టెడాసతోనున్న నాయాశలెల్ల నడియాశజేసిన పాపఫలము నీకెంతశీఘ్రములో ననుభవమునకు వచ్చె? ఎంతజేయనెంచితినో యంతయు జేసితిని నీకనుభవింపక దీరునా? తాగనేరని మార్జాలము క్షీరముల వలకబోసినట్లు అనుభవింపనేర కెట్టిపాటు తెచ్చుకుంటివి? (తడవుకాలమూరకుండి) ఆహా! ఎంతకఠినభావమూనివానిచింతమరతమన్ననునామనసున నేమో చెయిబెట్టి కలచినట్లు తరంగములమాడ్కి దుఃఖము పొరలి పొరలి నుద్భవించుచున్నది. నింక నామనోహరాకారు కన్నులనైన జూచు భాగ్యముదీరెగా యింకెట్లువాని జూతును? కట్టా! యెట్టిఘోరకృత్య మొనర్చితిని? ఎట్టిబెట్టిదంబగు క్రూరదండనకు బాల్పడజేసితిని? యెట్టిదుర్గతి దెచ్చుకొంటిని? యట్టివాని యంగజసంగరంబునదేలి యాడుభాగ్యమైన నాకబ్బెనా? నామనోహరుని రూపజితమారుని సుందరాకారుని నిట్టికఠినరండకు బాల్పడజేసి నింకనూ నీమేన ప్రాణములు నిలుపజాలితినే? దైవమా యింక నన్నేలజీవింపజేసెదవు? యెవని యాశ్లేషసుఖముగోరి యీప్రాణంబు లతిఘోరంబుగ మోసియుంటినో? యెవరి నిజూచుటవలన నేత్రములగ్గలుఫలము గాంచితినో? అట్టిసుగుణాల

వాలు కట్టడినై ముందువెనుక లరయక కామపీడితనై మందబుద్ధిచే క్రోధమూని ఎంతటిబాధల జెందజేసితిని? యాసుకుమారుం డెన్నిబాధల నాకృతమునబొందినను నాదుష్ప్రవర్తనంబించుకైన వెలిబుచ్చెనా? అట్టిధీరగుణోదారు పరస్త్రీగమనదురాచారపరిహారు ఘోరదురితసంహారు సదాచారు పరోపకారు మారసుందరాకారు జననీజనకులకును బంధుమిత్రులకును బాయజేసితినే అయ్యో! నామనస్సాక్షి కేమనినుత్తర్వనొసంగుదు? కామపీడితనై శివమెత్తినదానిచందంబున యొడలెరుంగక యెట్టితులువతనంబొనర్చితిని? యెంతటి పలుగాకినైతిని? సాటికాంతల కెంతచులకనైతిని? యింక కొన్నిదినములకైన నిజము వెలువడకుండునా? అప్పుడు లోకంబెల్ల నన్ను యింతంతనరాని దుర్భాలాడి నన్నెంతగా దూరరు?

సీ॥ ఫలమించుకయులేని ♦ పాపకార్యంబని
యించుకమదిలోన ♦ నెంచనైతి
నాతండ్రియశమెల్ల ♦ నాశనంబగునని
యణుమాత్రమైననే ♦ నరయనైతి
కడుశోకమునతల్లి ♦ కాళ్ళపైబడి వేడ
నెనరునయిసుమంత ♦ గనగనైతి
సోదరభావంబు ♦ నాదరించగనైతి
పిత్రువర్గంబునకునే ♦ శత్రువైతి

తే॥ గీ॥ అన్నదమ్ములయపకీర్తి ♦ నెన్ననైతి
బంధుమిత్రులలో ♦ దలవంపులయ్యె
సాటికాంతలవలెనుండ ♦ జాలనైతి
చేటుకాలము డాసినే ♦ చెనటినైతి॥

నిరపరాధిని శిక్షింపజేసితినే నాపాపమునకు మేరగలదా?

సీ॥ నిరపరాధినిబట్టి ♦ చెరలోనబెట్టింప
నాతడందులకెంత ♦ యడలెనో కో
తనముద్దుపుత్రుని ♦ తలవరుల్ గొనిచన
జననియెంతటిచింత ♦ గనలెనో కో
కనుగల్గిక్షీరోద ♦ కన్యాయమునవొప్పు
ప్రాణమిత్రుండెంత ♦ వరలునో కో
యితనిసద్వర్తన ♦ మెరిగినలోకంబు
ఎంతదుర్మతియంచు ♦ నెంచరో కో
తే॥ గీ॥ అకటకామంబునాకెంత ♦ యాపదయ్యె
దానివలనను ♦ సత్యంబుధర్మమరయ
శీలమును శాంతి ♦ యశమునుశిగ్గుబోగ
బ్రతికితినకట ♦ నేనెంత పాపమతినో.

ఇంకేమిసేతు? రాజుసన్నిధి కేగి నిజముదెల్పి వురిబెట్టుకుని మరణమొందుదునా? ఔరా మదనా! నీధీరగుణము ముల్లోకముల వెలయజేసితివి. యింద్రాదిదేవతలకుసయితము నలవిగాని యింద్రియనిగ్రహమున జితేంద్రియుండవని నీకీర్తిని నిలుపుకొంటివి. ముజ్జగంబులలో మేటివను కీర్తివహించితివి. యింక నేనో యిహపరములకును బంధుమిత్రాదులకును కొరగాని నధమనైతిని నింక నేయూరటచేమనుదాన? నాయతిబాల్య వివాహమేగదా నన్నీరీతి గాసిలజేసినది. నాతలిదండ్రులు నాకెంతటియిక్కట్టు తెచ్చిబెట్టిరి యింకేమిసేతును?

(ప్రవేశము విద్వజ్జరంజక శాస్త్రి)

అక్కటా! ఎంతఘోరకార్యమాయెను? నిరపరాధియగు నారాకొమరుని పాలిటికి మృత్యుదేవతమై నాగర్భము చెడబుట్టిన కిరాతకురాలగుచెరుంగక నాతనయయుని భావించుచు నెట్టియాపద కొనితెచ్చుకుంటిని? ఇరియంతయు యీపెను రాగకల్పించిన పన్నాగమని యెరుంగక నేనెంతటియపకీర్తిపాలైతిని? మీదు మిక్కిలి ఆత్మహత్యకుంగూడ గడంగుపాటి సాహసిరాయేయగు యీనిజనాత్ర ప్రభువుకు తెలియకపోవునా? నేనెట్లు మోమెత్తితిరుగగలను? కాలసర్పమునకు పాలుబోసి పెంచినట్లు. యింటిదీపమని ముద్దాడినట్లు. వృశ్చికమును మచ్చికజేసినట్లు. తనయయని చనువిచ్చిన నాయవజ్ఞతకు నేరిదూరదు? స్వయంకృతాపరాధమున బ్రతికియుండు నంతకాలము పరుల యాడికలకు నేరీతి భరించువాడ? (అని కూతురుని సమీపించి) తనయా! యిదియేటి ఘోరము? యింతకుమున్ను యేమోమోపలువరించుచుంటివే? ఆత్మహత్యకుగూడ ప్రయత్నించుచుంటివా? అట్టిదాని కెన్నటికిని గడంగకుము. యదార్థంబంతయు వీనులార విన్నాడను. పశ్చాత్తాపమున బాధలుచుంటివిగాన మరణమేయగు ఆత్మహత్యకేలబూనెదవుయింక నీమూర్ఖము మానుము. (స్వగతము) ఎంతక్రూరమతియైనను కూతురాగద చూచిచూచి ఎట్లోర్తును? ఆహా! నింతట నీమెనువారించ ప్రయత్నించెద. (ప్రకాశముగ) తనయా! మించినదానికి చింతిల్లిన సార్థకమేమి? వానిప్రారబ్ధమట్లుండనీకీబుద్ధిగలిగె. చింతనొందకుము. ఆత్మహత్యకుంబూనకుము. యింకలెమ్ము. (నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము.

(అరణ్యము - మదనవిజయుడు - పోలీసుజవానులు.)

పోలీసు నె 265--అరెఅల్లా! యిన్యాల అంతా ఖయిదీకి తీస్కోని నడ్వటంలో మాజార్ బెజార్ అయింది. రాతిరి అయితావుండది. ఖయిదీకి యిక్కడ జెత్తర్ చేస్కోని రాతిరికి యిక్కడపండ్కో

ని వుదయాన లేచి యెంతసేపుయెల్లాల? అయ్యాగారు మీకొల్వు మాకి పూరాఅయింది. యీమద్దెలో పడ్కోండి. అరేసయ్యద్ జమాల్ పహీలాపారా ఖయిదీకి నీవు సూస్కోంటావుండు దుస్రపహారా మీకి బద్లీయిస్తాం. (పరుండును)

పోలీసు నె 467--నీవుపండ్కొంటే మాదాదా లెగిసిరావాల నీకిలేపే తానికి నీవ్ పైహిలాపహారా చూస్కో దుస్రపహారా మేం బదయిస్తాం.

పోలీసు నె 265--(పరుండి బిగ్గరగా గురుపెట్టును)

పోలీసు 467--అరేజమాలమ్మద్. అరేజమాలమ్మద్. అరేఅల్లా! మాటాచెప్తావుండాడు. గుర్ పెట్తావుండాడు. హాఖిం ముండాకొడుకు యీడితో నాకి ఖయిదీకి తీస్కోనియెల్లాల అంటె నాజాక్ మీద వుండది. అరే అల్లా! యేమిచెయ్యాల? ఖయిదీకి బందోబస్తు చేసినా చేతికిభి ఖయిదిచేతికిభి రస్సీ ఘట్టిగా కట్కోని భల్ జత్తమింద వుష్యార్ గా వుండాల (అని ఖయిదీచేతికి తనచేతికి త్రాడుకట్టుకొని) యెరుకల యానాది ఖయిదీలుఅయితే ధవుడాయిస్తారు గాని రాజుగారు పారిపోరు. అయిన వుషార్ లో వుండాముగా రాజుగారు! మీరుభి మామద్ధెలో పండ్కోండి. (అని కూర్చుని తూగుచు క్రిందపడును.)

(ప్రవేశము సుమతి భీకరాకారమునుదాల్చి భటులు యిరుగడల మధ్యన పరుండియున్న మదనుని చేతి త్రాడును సడలించి తాను సుమతినని తెల్పి యిరువురు భయసంభ్రమములు పెనగొన నచ్చోటవిడిచి పోవుదురు.)

పోలీసు 265--(నిద్రలో కనులువిచ్చి వికృతాకారమునుజూచి భయమున మరల కనులుమూసి) అరేయా అల్లా! యాపర్వదిగార్ అరేజిన్నాత్ తుమ్మానసలాం జుమేరాత్ కు మహమ్మద్ నుతే

మాక్ కేనాంపర్ పాతెహాపడావుంరే. (అని బిగ్గరగా అరచుచు గడగడ వణకుచుండును)

పోలీసు 467--అరే హాఖిం ముండాకొడకా యేంకల్వారిస్తావురా లెయిలెయి. (అని కనులుతెరచి) అరే అల్లా! అరేఅరేఅల్లా (అని 265 రు పోలీసుజవానును ఘట్టిగా కౌగలించుకొనగా యుభయులును కనులుతెరువకనే పిచ్చికేకలు వేయుచు చివరకు కన్నులుతెరచి ఖయిదీనిగానక)

పోలీసు 265--అరే సయ్యద్ జమాల్ ఖయిదీ కాహువారే అరేనాయనా!

పోలీసు 467--పహీలాపారా నీవు చూస్కోరాలని మేం పండ్కొన్నాము. మాది ఏంవుండది?

265 పో--నాకి మజాఖాల్ చేసేతానికి వుండావు ఏం పహీలాపారా నీకి చూస్కోరాలని మేంచెప్పాం ఖయిదీనీపహారాలో పరారీ అయినాడు.

467 పో--అరెతోబా! అన్నాలంమాటలుచెప్పి నాక్ నాపిల్లలకి నోటమట్టియెయ్యాలఅని నాపహారాలో ఖయిదీ పరార్ అయినాడు అని చెప్తావుండావుగా నీవు కొంపల్ ముంచేవాడుగారానీవు ఆమాట చెప్పావుఅంటె చూడు నీకు మల్లి యిక్కడ నీకి పానం తీసి యేస్తాక్ సూడు.

265 పో--నీవురా నాకి బెదిరిచ్చటం మారుందేఖ్·

కీర్తన - బేహాగ్ - ఏకతాళము.

పోలీసు-సారిగామపాపా - పాదసనినిధపా -
మారుందేఖోలాత్ - మత్ బోలామెరిబాత్ -
పధపమగపమగ - రిమగరిసాసా
పరార్ కియాతుఖయిదీకి - బోలుంసర్దారోంకు॥

467—పుఖాడుం - తెరిదాత్ - మజాఖమెరిసాత్
పరార్ కియాత్తుఖయిదీకు - అబ్ బోలుం - సర్దారోంకు
265—అరె బేహయా - భేఖయాల్ - హై తెరీహవాల
ఖయిదీనె - జబ్ -బిగడ్ - గయా - పహిలపహారా తెరీహై
467—అరె బెఖూప్ - తూనె - సోగయా-ఖయిదీనెజబ్ బిగడ్ గయా
పహీలపహర - తెరీ - హాయిరే - బేహయా॥

265—ఎందుకు ఏడుస్తావురా మాటలు చెప్పుకో.

467—నీకి పరాచకంరానాతో కొంపకూలి యేడుస్తావుంటే

265—నీకొంప కూలితే నాకియేం. మెంసాప్ నీపహరాలో ఖయిదీ పరార్ అయినాడు అని న్డైరీలో రాశాం మాకేంభయం.

467—అరెతోబా. మాకిసద్వరాదుఅని నాకి యంత సతాయిస్తావుండాదు మేంయిప్పుడు యెవరిచాత డైరీ రాపిచ్చాల? మేం ఎంత అన్నాలంచేశాం అంతమాకితల్గింది. మానోట మాపిల్లలనోట మట్టియేసి యెల్లావుగారా యిప్పుడు యేంచెయ్యాల? యింక పోట్లాటలతో యేంపరోజనం? మల్లి యిద్దరు వొకమాటమింద వుండకపోతేహాల్ తమాంబిగడాయిస్తది, అరే సయ్యద్ వుస్మాల్ వొకకొల్వులోవుండేవాండ్లము. నాకినీవు బచాయించోకువాల నీకినేను బచాయించోకువాల.

265—అట్లా మొదట్ నే చెప్పరాదు. ఖయిదీకి జిన్నాతులు యెత్కో నియేల్లారు అని యిద్దరం వొకమాటమింద చెప్పి బచాయించుకు నివెల్దాం రారా.

(అని యిద్దరు నిష్క్రమింతురు)

తృతీయ-రంగము.

సుమతిప్రవేశము.

అక్కటా నాసంతాపమునకెంతయు మేరగానరాకున్నది. మృత్యువు వాతనుండితప్పించి గాపాడగల్గితినను సంతసంబుననుండ పులిమీది పుట్రవలె నారాకన్నియలరూపపటముల జూచినప్పటినుండి నా ప్రాణమిత్రుండు తనప్రాణంబులన్నైన సరకుగొనక యాకన్నియల పరిణయంబైనంగాని ప్రాణములునిలపజాలనను మూర్ఖముననుండ నాతనికా కన్నియల వృత్తాంతంబంతయు సవిస్తరముగా నెరింగివచ్చెదనని దెల్పివెడలివచ్చితిని. నానిజరూపమున కార్యసాధనమునకై గడంగుదమన్న కార్యభంగము వాటిల్లుటయేగాక మరలముప్పులపాల్బడవలసి వచ్చును. గాననేనిప్పుడ రజకవేషధారినై భీమనగరంబు ప్రవేశించి, ఆపురవాసుండను రజకుండనునగు భద్రునిభార్య లక్ష్మక్క వృత్తాంతంబంతయు ఆమూలాగ్రంబుగ వినియుంట నామెయింట సోదరుని మారుగ యిలు జొచ్చి రాజాంతఃపురమున బ్రవేశించి యారాకన్నియల గుర్తించిన పిదప కర్తవ్యాంశంబు విచారింతుగాక నింతట రజకవేషధారినై వేషభాషలనిసుమంతయైనకొరత రానీక కార్యసాధనమునకై గడంగుదు.

సుమతి—

కీర్తన-నాదనామక్రియ-ఏకతాళం.

అక్కమాలచ్చక్క రాయే సక్కనిసుక్కావుగదవే
మక్కువతోనినుజూడవస్తీ పెక్కుదినములకేనిటకొస్తీ.

యేమినాదౌర్భాగ్యము నేనెన్నివిధముల కలువరించినను యీవాడననా యక్కవృత్తాంతంబించుకైనను తెలియదయ్యె. అల్లదె చంకన చాకి మూటయును-గంజికుండయును- మాపునచిన్న బాలునిబిడుకొని న్నావైపునకేవచ్చుచున్నది నాపెయేం భద్రునిభార్యగాబోలునో.

ప్రవేశము-లచ్మక్క

కీర్తన-నాదనామక్రియ-ఏకతాళము.

ల — యేవూరుబోది సిన్నోడ- యేలలచ్మక్క యనిపిలిసేవివాడ

సుమ — యేమిదెల్పుదునమ్మనీకు- యేదిమాలచ్మక్క-అక్కగానాకు

లచ్మక్క — (తనలో) యేంది యీకమామీను ఓరోలచ్మక్కంట తనకు అక్కంట సిన్నోడు సూడబోతే మాకులపోళ్లల్లో కల్లానేటుగా డుగాకానోస్తుండడు మానాకలవుటకా లేవుండాడు నాపేరులచ్చుమక్కాయె మావాడకట్లో నాపేరు యెవరికుండది తాలసెయిదెందోగుట్టుతెల్చిందాకా నామనను పరిపరియిదాల పోతుండది (చాకిమూటచిన్నవాణ్ని కిందదించి ఎగాదిగ కన్నుమూయక విభ్రాంతిగాజూచుచుండ)

కీర్తన-కాంబోది-ఏకతాసము.

నాభాగ్యలచ్చుమమ్మొ-నాతల్లిరావమ్మ
నాయనాఅమ్మయితె-నాశనమైపోయిరి
చిన్నతనమునుండి-యెన్నడునినుజూడ
కున్నపేటికినాకు-కన్నతల్లికిమారు యున్నావునీవైన (అక్కనుకౌగలించిపడ్చును)

ల — (తమ్మునికౌగలించుకుని) నేలబడికాళ్ళుబారచాచి గుడ్లుతెల్లజేసి) ఓలఅయ్యో ఓలఅమ్మో మీకెంతరుణాలబందముతీరెనో ఒక్కనాడైననన్నొచ్చి సూడకతల్కె మీకెంతపాప్తిదీరెనో ఆ ఆ ఆ (అనిపడ్చును

సుమ — అప్పమూడునెల్లాయె అమ్మమాయమై నాయనబోయి నాల్గునెల్లాయె మాలచ్మక్కో-మాలచ్మక్కో అంటాపానంఅంతా నీమీద

నేవుండే సచ్చేదాకా కాలమైపోయిరి పెద్దదినంనాటికైననిన్ను రక్షిత్తామంటె ఓరినిపోయిరమ్మన్నా మాకుతెల్దంటే మాకుతెల్దన్నరు యెన్నోజాబులురాయించినా మాకరణం ఆయనచేత మాబావజబాబు అయ్నారాపిచ్చిండా

ల — అయ్యోతమ్ముడా ఆపాటిపోలెంవుంటే యింకేయి పొద్దునలేస్తే సాకిరేవు వూరివుద్దేగం కల్లునీల్లకాలంపచ్చిందాఅంటె మీబావకి యిల్లుపట్టుద్దా వాకిలిపట్టుద్దా నేగాంగా పూరివుద్దేగానికి పిల్లగాణ్ని సవురిచ్చుకుంటా ఆతాగుబోతోడితో కాపరంచేస్తుండా ఆమ్మానాయనా దాటిపోయిండరు వాల్లకేమి పున్యాత్ములే అయిను నీకల్లయెదుట దాటి పోయిను) నాకేసూడపాప్తిలేకపోయింది (ఏడ్చును)

సుమతి — అక్క ఏడిస్తేయేమన్నావచ్చేదుండదా? వూరుకో పిచ్చికల్లాల

ప్రవేశము చాకలిభద్రుడు

భద్రుడు — (తనలో) సుక్కపొద్దాలలేసి సాకిరేవుకాడికిబోయి యియ్యాలదాకా రాజుగారియింటికాడ సలవపంచలు వుస్పజెప్పి సాకిరేవు కాడికొచ్చి పానం జోగరబోయి సద్దిబువ్వయీయాలమించినా యింకారాకుండది. యియ్యాలదీనికి మూడింది మాడుమొఖంది యాడదాపరిచ్చిందో నాపానానికి (అనిసమీపించి) యీడ యేమివుద్దేగం చేస్తుండవే గంజిబియ్యంవండుకోని బేగి సాకిరేవు కాడికిరాక ఆడాడపెత్తనాలు చేస్తుండనంటే (అనికొట్టును)

ల — తమ్ముడా? సూశావంట్రా యీడిచేతులుబడ వూరికెవున్నానికే అమ్మనాయనసచ్చి నేనేడుస్తావుంటే సాటికులపోడవు రాకరాక యింటికొచ్చివుంటే నిన్నయినాచూడక చూశావునీబావపడేపాటు ఆకాసినినీలు నోట్లోపడితెసరి ముతరప్టపోడు.

భద్రు—యెదురుమాటాడుతుండవంటే నిన్నుచీలుస్తాచూడు

ల—నాజోలిగినరావ్రోకు బాగుండేదికాదు మాతమ్ముడొచ్చిండు వాడేమో యింటికాడి అమ్మానాయనాకాలంచేసిన ముచ్చట్లుచేస్తావుంటె నాపానంలేసొచ్చి

సుమ—ఓబావ్రోయి నిదానిచ్చు దానితోయేటంటే నీకు నాముంగల నీవుమాఅక్కను చెయిగినచేసుకున్నావంటే బాగుండేది కాదుసుమా

కీర్తన కాంబోది ఏకతాళము

ఓబావ్రుయిభద్రయ్యా-నీ బావమరిదినయ్యా
సాకలోరిచిన్నోణ్ణి-శదలోడమావ్రూరు
మాఅక్కలచ్చుమక్క-మాతల్లియల్లామ
నాతండ్రినారాయుడు-నా పేరుయల్లమంద.

భద్రు—పోదామిరావోయి-పొద్దాయెయింటికి
సుద్దులాడుకుంట-సద్దిబువ్వతాగుదామి

ల—రారనాతమ్ముడ-రాకరాకొస్తీవి
కల్లుసారాయినీకు-కొల్లలుగాబోపిత్తు

భద్రునియిల్లు

భద్రు—రాకరాకబావమరిదిగాడ యియ్యాల యింటికొచ్చావు పండగజెసుకుందామంటోయి యియ్యాల.

ల—యియ్యాలనాతమ్ముడికి కుశాల్‌గా పండగజేపిచ్చాల్శిందే నాడు నాడల్లా మనయిండ్లకొచ్చిండా? యేమన్నా నా.

భద్రు—అదనంగా యెంతనాచేతులోవుండపనికు శాల్‌గా ఆడ్తపాడ్త సలవపంచలుకట్టిచ్చి శికారుగా కొలువులకాడికి తీసికెల్లి కు

శాల్ జేపిస్తాలేయే కులపోడుయింటికొస్తే అందులోనాబావమరిదిగాడు అంతుకనుకోకుండా వదుల్తానంటే మనకులమంటెకాకికులంకాదంటే

సుమ—ఓబావ్రోయి మనకులంవంటికులం వుండదంటే బల్‌దొడ్డకులంగాదు.

కీర్తన-నాదనామక్రియ-ఏకతాళము.

యేకులమైననీ-సాకలకులముకు-సాటిరాదురో-రోబావ
లోకజనులకెల్ల-యేకార్యమునకైన-సాకలిలేకను-నాగదురోబావ.
సాగదు రా

భద్రు—బస్తీసాకళ్ళంత-యిస్త్రీలుచెయ్యంగ-రాజాధిరాజులు
దొరలు-దొరసానులు-కాపులు-కరణాలా-వస్త్రాలుగట్టంగ
వన్నెమీరుండారు-యెన్నినోణ్ణిరూపుల-సాక్కాలదొడిగిబల్
సోకేలా-లైనారు॥

సుమ—కోరినవస్త్రము-కోరినవణ్ణము-కొనకనెదొరుకును- కొదువలేదెందున.

భద్రు—కొలువుకూటాలల్లో-సలవపంచలగట్టి- కులకగల్గినారీ- కులముగల్గిండంగ.

సుమ—జాతర్ల-కొలువుల-పురుడు-వున్నాలకు- సాకలిలేకెట్లు- సాగునో బావ్రొ.

భద్రు—ఓయి మాబావమరిదిగాడు బల్ కుశాలుగాడే యేమోఅనుకుంటుండా? కులవుమూలంకనుక్కున్నాడేమనిసి సూడంగా కూస్తిచదవరాల్వుండాడు-సదువుకున్నావంటోయిగుంజిగా.?

సుమ—సాకలోళ్ళకి సదువాడనుంచొస్తది మనకులపెద్దలనుకుంటండరిన్నానే.

ల—నాతమ్ముడంటె యెంకా స్తకూ స్తి వుండడనుకుంటుండవాయెట్ల అస
లాడు పుట్టిందాడ శదలోడారియింటకాదు·

సుమ—ఓబాప్రోయి వూరిఋచ్చిత్రాలన్ని జూపిచ్చినవుగాని రాజుగారి
కూతుల్లంట బల్ సక్కనోల్లంట సూపిచ్చవంటే నాకు.

ల—తమ్ముడా? సూడబుద్దిఅయిందటా) అసెడిదిలే నీకుఆడయేసం యే
సినాయెంబడి దొడ్కల్లి సూపిస్తా చూస్తువులే యింతేగండ.

సుమ—పోదామి రాయేఅప్ప.

(నిష్క్రమింతురు)

మదనవిజయము.

పంచమాంకము.

మహేంద్రనగరము-రాజభవనము రాజుమహేంద్రుడుభార్యహేమావతి

మంత్రివసంతుడు-భీమనగర-బ్రాహ్మణులు.

మహేం—మంత్రీ వసంతా! భీమనగరమునకు బంపిన చారులింకను రా
కతడయుచుండిరి మదనసుమతుల వృత్తాంతంబేమైన తెలసెనా?

వసంత—రాజేంద్రా భీమనగరమునుండి వృత్తాంతంబింకను చారులవల
న విన్నాడను నేటికింకనూ సమాచారములు తెలియగలవు త
మ పుత్రుండునిర్దోషి అయినసంతోషవార్తను దెలిపి వారిగొని
తెచ్చుటకై భటులబంపితిని.

సేవ—రాజేంద్రా మదనవిజయభూపాలచంద్రులును వసంతసుతులగు
సుమతి ప్రభువులును విచ్చేయుచున్నవారలు.

(మదనసుమతుల ప్రవేశము)

మద—(తండ్రికినమస్కరించును)

మహే—(తనయునికౌగలించుకొనును) తనయా! దీర్ఘాయుష్మంతుడవు
గమ్ము.

సుమ—(తండ్రికి నమస్కరించును)

వసంతు—(కుమారుని కౌగలించుకుని) కుమారా! కీర్తివంతుడవుగమ్ము.

మద—(తల్లికి నమస్కరించును)

హేమ—(తనయుని కౌఁగలించుకొని)

సీ॥ నాకామితార్థంబ ♦ నాకూర్మితనయుఁడ
నానోములఫలంబ ♦ నాదుపంట
ఎట కేఁగియుంటివో ♦ ఎట్టికష్టంబుల
నొందితివో నాదు ♦ చందమామ
నినుబాసి మేమింట ♦ నిముసమొకేఁడుగ
నిలువంగనాయె ♦ నేనేమనందు
కనకంపుమేడలననయంబు ♦ విహరించు
నీవెట్లువనసీమ ♦ కేఁగితయ్య

తే.గీ. కష్టమింకదీరెఁ ♦ గననాయె సౌఖ్యంబు
నెట్టెనిడుమలపాలైతొ ♦ పట్టినీవు
నాదుచిన్నిరేఁడ ♦ నాముదంబుగూర్చువాఁడ
నాదుకూరిమిసూనుఁడ ♦ నన్నుఁగన్నవాఁడ చిన్నివాఁడ.

తండ్రీ నేధన్యుండనైతిని నాపరితాపంబెల్లదీరె.

మద—జననీజనకులారా! మిమ్ముఁవిడచినదాది యీ నాపరమమిత్రుండు నాకొనర్చిన యుపకారంబులే నెంతని విన్నవించువాఁడ? విపదాంబుధిని దాట నావయైనను గాపాడుచు మీసన్నిధిఁ జేర్చె.

మత్తకోకిలావృత్తము.

కానికాలములోననను దా ♦ కరుణతో గాపాడుచున్
బూనివనికిఁ గొంచుజనెనీ ♦ పుణ్యపూరుషుఁడత్తరిన్

మహే- మేలు మేలుశబాసు సుమతీ ♦ మేటివౌదనవచ్చునిన్
బోలుసాహసు నెందుగానను ♦ భూరిగుణచింతామణీ

హేమ—భూరిసాహసుఁడౌ వసంతుని ♦ పుత్రుఁడీతండౌటయా
తీరుగను నాపుత్రు మరలన్ దెచ్చి జూపె ప్రియంబుగన్

సుమ—మీదుయాజ్ఞ చెరంజొరంగను ♦ మేటిమిత్రుండేఁగుటన్
యీదురుద్యోగము నొనర్చితి ♦ యింకసైపఁగ వేఁడెదన్

మద—యెన్నఁదరమె టులీగుణాఢ్యుం ♦ డెన్నివిధముల నన్నుఁదా
కన్నవారలకన్న మిన్నగ ♦ గాచిబ్రోచుటలెంతయున్

హేమ—కన్నకొమరుం గోలుపోవుట ♦ వన్నెబాసి టులుండఁగా
చిన్నిసూనుని మాకొసంగిన ♦ జేజెవీ వెదయామయా

మహే—వంశమును నిల్పంగఁ జేసిన ♦ వానినెన్నఁగ శక్యమే
హాంశవంతుఁడవౌదువీవిక ♦ నార్యగుణముమ్మాటికిన్

సుమ—తలిదండ్రులారా! దైవకృపకు విరుద్ధంబుగలదా?

తే॥ గీ॥ దైవకృపకువిరుద్ధంబు ♦ దలపఁగలమె
మనుజులక్కటనద్దాని ♦ మహిమదెలియ
జాలకనుడంబమును బూని ♦ సమయుచుంద్రు
సాంద్రగుణ యో మహేంద్ర ♦ రాజేంద్రచంద్రా

మహేంద్రుఁడు—సుమతీ నీసచ్చారిత్రంబు బొగడనేరితరము.

హేమ—సుమతీ? నాకుపుత్రదానంబొసంగి పుణ్యంబుగట్టుకొంటివి.

సుమ—తల్లీ నన్నిటుగొనియాడఁదగునా! యాతనిసత్యవర్తనంబే మము నెల్లెడల గాపాడుచువచ్చె.

మహే—మంత్రివరా! వసంత ఇంకతఁడవేల పట్టాభిషేకంబునకు సుముహూర్తమేర్పరచి పురమెల్ల శృంగారించునట్లాజ్ఞాపింపుము రాజ్యభారంబెల్ల సుతునకొసంగి కృతార్థుండనయ్యెద.

వసంత—చిత్తము.

మద — (సుమతిని కౌఁగిలించుకుని)

ఉ. నిందను బాపి యేయెడరు ♦ నెమ్మది నంటఁగనీక ద్రోచిన
న్నందర బెద్ద జేసికడు ♦ నర్మిలిఁ జూపియ నేకకష్టముల్
బొందిమదీయసంకెలల ♦ బోనిడి జేసి సుబోధచింత చే
వందురియున్న పానముల ♦ వాసిదిగంతయశంబుఁ గాంచి తెం
డెందును స్నేహవత్సలత నెంతయు ♦ వెల్లడి సేయ కీర్తినిం
జెందెదయావిశాలధృతశీల ♦ సుహృజ్జనలోలనా మదిన్
గుందును వాపి నీవిపుడు ♦ గూర్చితి వీ సకలార్థసౌఖ్యముల్
వందన మాచరింతు గొను ♦ వారక నో సచివాగ్రరత్నమా?

సుమ —

తే.గీ. వేవిధంబుల బాగడెద ♦ వేల నన్ను
స్వామికార్యంబు నెరనేర్ప ♦ సచివవరుని
కవసరముగాదె పురినున్న ♦ యడవినున్న
సత్యమే జయంబని యెడి ♦ సరణి జనెడు
వారిరక్షింపనోరుగా ♦ వలెనె హరియె
తోడునీడయి వారికే ♦ కీడు రాక
యుండునట్టుల రక్షించు ♦ నుర్వియందు
గాన నీసద్గుణంబులే ♦ గాచె నిన్ను
ప్రకటసద్గుణనతిగొను ♦ ప్రభువతంస.

మదనసుమతుల-పట్టాభిషేకము.

భరతవాక్యము.

చ. ప్రవిమలవృష్టి సస్యములు ♦ వర్ధిలుగావుత సర్వకాలమీ
యవనిసమస్తధర్మముల ♦ కాలయమై వెలుగొందుగాతమా

నవులును నీతిమార్గమున ♦ న్యాయముగా జరియించి భోగవై
భవములనొందునట్లుగను ♦ వాసవవంద్యుడనుగ్రహించుతన్.

మంగళహారతి-శంకరాభరణము-తిశ్రగతి.

శ్రీకరా-శుభాకరా-శ్రీరమా-వరా
క్షీరా-సాగరా-శయనా!
సాఁగ-రీగగపా-రీ.గపమ-గమరి-నీసా-సారిగారి-నీగరీ
సగరి-నిరిని-దానిసా-మగమ-పధపసా-నిరీ-గారి-సనిధపమ
గమా-రీపమాగ-రిమగారి-గరిస-రిసనిధపమ ॥శ్రీ॥
రంజితముగ-విబుధ-రంజన-సంగీత-నాటక సంఘంబు
నాచంద్రా-తారా-కామూగా-ధర వెలయగ-కరుణింపుము. ॥శ్రీ॥

ఉత్తరనాటకము (Epilogue).

నటుడు ప్రవేశించి.

ద్విపద. మహిని జెన్నొందు నీమదనవిజయమున
మహిమంబు వినరయో మహనీయులార
యీకథయందున నెంతయు నీతి
ప్రాకటంబైనయీఫలితార్థమెల్ల
నరయుడీ సజ్జనులందరీయార్తి
కరుణారసస్ఫూర్తి కళ్యాణమూర్తి
సకలసజ్జనమిత్రు సౌందర్యగాత్రు
యకలంకచారిత్రు యరిబలశత్రు
డమలసద్గుణమూర్తియా శాంతకీర్తి
సుమశరసమమూర్తి శుభగుణస్ఫూర్తి.

శీలంబుశమమునఁజెలగినవాఁడు
బాలభానునియట్లబరగినవాఁడు
యురుశాంతిగుణధామునుజ్వలభీము
ధరణినెరతనకానిధైర్యగుణధాము
నరుదారగురుపుత్రియాశించివేడ
బరువడినీతులుబల్కెఁసతితోడ
కులటయానుడులకుకోపించియతని
బలిమిబట్టగరాగబరువిడిహితుని
దలచిచింతించుచుదలవాల్చిపలికె
దలతురేయిటుకీడుధరసోదరులకె
యనగోపమునబల్కెఁనాచెనటివాని
వినరనామనవినివీక్షింపవేని
జంపింతునిన్ననిసరగునదెల్ప
రంపుసేయుచుదండ్రిరాజుతోఁదెల్ప
గురునిమన్నించితనకొమరునదల్చి
పరుషముల్ దెగనాడిభటులనుబిల్చి
శిక్షింపసెలవిడశీఘ్రమేవారు
నిక్షేపమునుబోలునిరుపమోదారు
గొనిపోయిశిక్షింపగురిగలసుమతి
తనస్వామిపనిదీర్పదగుననిసుమతి
మదనునిక్షేమమేనునముసగోరి
సదయతనాతనిసదనంబుఁజేర్చె
నంతటగురుపుత్రియంతయుగాంచి
చింతనొందెనుచాలచిత్తమునఁనెంచి

అకటనాజనకుండుఅన్యాయమనక
వికటప్రలాపునివేదెచ్చినాకు
చిన్నతనంబుననెజేసెనుపెండ్లి
యన్నమాటయెరుంగనియాడుపాండ్ర
పాలిటిమృత్యువైబరగుదలిదండ్రు
లేలనాకీజన్మమెందుకులెండు
మదనుడునామాటమన్నింపడాయె
మదిగలకోరికల్ మంటపాలాయె
ననిచింతచేగుందినాయింతియపుడు
వినుడిట్టివెతలెల్లవివరించిగనుడు
తలిదండ్రులారసిదగువానిగూర్ప
వలెగానియన్యథావచియింపనేర్ప
గాదదిగాకనోకంజాక్షులార
మోదమునపతితోడముచ్చటదీర
వర్తించినట్టియావనితలకీర్తి
నర్తనమొనరించునమ్మనల్ దెసల
పరమసాధ్వీమణుల్ పతినీశుగాను
పెరవారితమ్ములపగిదిగఁగొనుచు
యెన్నవలెనేగానియేవేళనైన
నన్యథాదలపగనానెఘనుడైన
మదనునిగంటిరేమహిసర్వనీతి
విదితంబుగాజేసివిభవమునొందె

నీతికోవిదులార నిర్మలులార
భ్రాతృవత్సలులార బాలకులార
యీరీతివర్తింపరయ్య యెల్లపుడు
జేరువౌ మోక్షంబు జేకురు సుఖము

సమాప్తము.

ప్రకటన.

ఆంధ్ర దేవీభాగవతము

ఇది పండితదాసు శ్రీరామవిరచితము.

౧. మృదుమధురశైలిలో వ్రాయబడి 1,200 పుటలును 10,000 పద్యములును గలది. నిండుకాలికో బైండు చేసినది. ౨. సమస్త పురాణములయందుండుకథలును సంగ్రహముగాగాని సవిస్తరముగాగాని దీనియందుగలవు. 3 శైవ, వైష్ణవ, గాణపత్య, సౌర, కాపాలికాది సర్వమతములవారికి ననుకూలము ౪. ధర్మములు, మంత్రశాస్త్రములోని ముఖ్యాంశములు, గాయత్రియొక్క మహిమయునుసమస్త దేవతా స్తోత్రారాధనాదులు గలవు ౫. తులసీ, సావిత్రీ, మనసాది శక్తుల కథలనేకములు గలవు. ౬ పాఠశాలలలో నుపయోగించుకొనదగిన యుపాఖ్యానములు చాలాగలవు ౭. నాటకములుగాఁ జేసుకొని రసోద్బోధకముగా నుపయోగించుకొనఁదగిన కథలు గలవు. ౮. సంస్కారపద్ధతుల నవలంభించువారికిని అద్వైతాది మహాసిద్ధాంతములను తెలుసుకొన నిచ్ఛయించువారికిని బాగుగా నుపకరించును. ౯. అక్కడనక్కడ శృంగార రసోద్బోధకములగు చరిత్రములును గలవు ౧౦ యేవిషయమునైన సందేహము కల్గినప్పుడు ధర్మశాస్త్ర, మంత్రశాస్త్ర, కర్మశాస్త్ర, వేదాంత శాస్త్రముల, విషయములో చాలాసంగతులు దీనివలన పరిష్కరించుకొనవచ్చును. ౧౧. ఈ గ్రంథము ఇహపరసాధకమని పెద్దలు పరిగణించియున్నారు. ఇది మిక్కిలి గొప్పపుస్తకమయినను దీనివెల మిక్కిలి సులభముగా నున్నదని గ్రంథము చూచినవారు తెలుసుకొనవచ్చును.

☞ వెల ప్రతి 1-కి రు. 4—0—0. పోస్టు ఖర్చులు కొనువారే భరించవలెను.

ఈగ్రంథము బెజవాడ వాణీ ముద్రాక్షరశాలలో దొరుకును

For Copies, Apply to:—

N. Rama Row,

Agraharam, GUNT

8049

8049

END OF
TITLE